www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 15 సంచిక : 94 సోమవారం, డిసెంబర్ 29, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# దుమ్ముదుమారమే

# అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్

**హైదరాబాద్, డిసెంబరు 28:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు సోమవారం (డిసెంబర్ 29 2025) నుంచి ప్రారంభం కాబోతున్నాయి.. అయితే.. ప్రారం భానికి ముందే తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు హాట్‌టాపిక్‌గా మారుతున్నాయి. ఇందుకు ప్రధాన కారణం.. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారనే ప్రచారం.. అయితే.. అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరవుతారా?.. లేదా?.. అనేది తెలంగాణ రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ రేపుతోంది. ఇటీవల బీఆర్ఎస్ నేతలతో కీలక సమావేశం నిర్వహించిన కేసీఆర్.. ఆ తర్వాత.. ప్రెస్‌మీట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. నదీ జలాల పంపిణీ, పాలమూరు ప్రాజెక్టుల విషయంలో రేవంత్ సర్కార్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ వ్యాప్తంగా భారీ బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మరో అడుగు ముందుకేసి.. ఇక నుంచి లెక్క మరోలా ఉంటుందంటూ కేసీఆర్ హెచ్చరించడం రాజకీయంగా కాక రేపింది.కేసీఆర్ కామెంట్స్‌పై రియాక్ట్ అయిన సీఎం రేవంత్‌రెడ్డి.. అసెంబ్లీ సమావేశాల్లో చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. ఆధారాలతో చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.




రేపటి నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో నదీ జలాలు, సాగునీటి ప్రాజెక్టులపై ప్రధానంగా చర్చించనున్నట్లు ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. ఈ క్రమంలోనే.. తొలిరోజు అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరవుతారనే టాక్ నడుస్తోంది. దీంతో.. తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు.. డే వన్ నుంచే హీట్ పుట్టించడం ఖాయంగా కనిపిస్తోంది. అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరుపై మంత్రి శ్రీధర్‌బాబు రియాక్ట్ అయ్యారు. ఆయన సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరిస్తామని.. అసెంబ్లీలో రాజకీయాలు చేస్తామంటే మాత్రం ధీటుగా సమాధానం ఇస్తామన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని కోరుకుంటున్నామని పేర్కొన్నారు. మొత్తంగా కేసీఆర్ హాజరైతే తొలిరోజే అసెంబ్లీ సమావేశాలు హీటెక్కనున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ టీమ్ రెడీ..మరోవైపు అసెంబ్లీ వేదికగా విపక్షాల విమర్శలన్నింటికీ కౌంటర్ ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ టీమ్ రెడీ అయింది. ఇప్పటికే మంత్రులంతా ఆయా శాఖల నుంచి నివేదికలు తెప్పించుకున్నారు. ఈసారి అసెంబ్లీ సమావేశాలలో ప్రధానంగా కృష్ణా, గోదావరి జలాలు.. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై వాడీవేడి చర్చ జరిగే అవకాశం ఉంది. నీటిపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చేందుకు సర్కార్ ప్లాన్ చేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు నీళ్ల విషయంలో జరిగిన అన్యాయాన్ని వివరిస్తామంటోంది అధికార పార్టీ. కేసీఆర్ ఆరోపణలన్నింటికీ కౌంటర్ ఇస్తామంటోంది. ఏపీ ప్రభుత్వం అనుమతి లేకుండా చేపడుతున్న ప్రాజెక్టులను అడ్డుకోవడానికి చేస్తున్న కృషిని వివరించనుంది.

## కాంగ్రెస్ కేవలం ఒక రాజకీయ పార్టీ కాదు


## భారతదేశ ఆత్మకు గొంతుక



**ఢిల్లీ:** కాంగ్రెస్ కేవలం ఓ రాజకీయ పార్టీ కాదని, దేశ ఆత్మ తాలుక గొంతుకని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ద్వేషం, అన్యాయం, నియంతృత్వానికి వ్యతిరేకంగా సత్యం, ధైర్యం, రాజ్యాంగ రక్షణ కోసం తాము మరింత బలంగా పోరాడాలని నిశ్చయించుకున్నామని అన్నారు. ఢిల్లీలోని ఇందిరా భవన్?లోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్ 140వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు."ఈ రోజు భారత జాతీయ కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ప్రతి కాంగ్రెస్ సభ్యునికి హృదయపూర్వక శుభాకాంక్షలు. ప్రతి బలహీనుడు, ప్రతి అణగారిన వ్యక్తి, ప్రతి శ్రమజీవికి కాంగ్రెస్ అండగా నిలుస్తుంది. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన, రాజ్యాంగానికి పునాది వేసిన, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం, సమానత్వపు విలువలను బలోపేతం చేసిన చారిత్రాత్మక వారసత్వానికి, గొప్ప త్యాగాలకు మేము నివాళులర్పిస్తున్నాం" అని రాహుల్ ఎక్స్?లో ఓ పోస్ట్ పెట్టారు.

## కాంగ్రెస్ పోరాడకపోతే దేశాన్ని, రాజ్యాంగాన్ని


# కాపాడేదెవరు



**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ అనేది ఒక సిద్ధాంతమని, అది ఎప్పటికీ నశించదని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. కాంగ్రెస్ పోరాడకపోతే రాజ్యాంగాన్ని, దేశాన్ని ఎవరు పరిరక్షిస్తారని అన్నారు. కాంగ్రెస్ నిర్మించిన సంస్థలను మోదీ ప్రభుత్వం 11 ఏళ్ల పాలనలో బలహీనపరిచిందని ఆరోపించారు. కాంగ్రెస్ పోరాటం అధికారం కోసం కాదని దేశం కోసమని స్పష్టం చేశారు. రాజ్యాంగం, లౌకికవాదం, హక్కుల రక్షణలో రాజీ పడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఆదివారం కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో ఖర్గే మాట్లాడారు. యూపీఏ హయాంలో ఆర్‌టీఐ, ఎంజీ నరేగా, ఆహార భద్రత, అటవీ హక్కులు, భూసేకరణ చట్టాలు తెచ్చామని గుర్తు చేశారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజల హక్కులను అణచివేస్తోందని ఖర్గే ఆరోపించారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ నేతలు జాతీయ జెండా, రాజ్యాంగాన్ని అగౌరవపరిచారని ఖర్గే ఆరోపణలు చేశారు."సోనియా గాంధీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఉన్న సమయంలో యూపీఏ ప్రభుత్వం ప్రజల హక్కుల పరిరక్షణను విస్తరించింది. మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు సమాచార హక్కు, విద్యా హక్కు, ఆహార భద్రత, ఉపాధి హామీ, అటవీ హక్కులు, భూ సేకరణ చట్టాలు అమలులోకి వచ్చాయి. గత 11 ఏళ్లుగా మోదీ ప్రభుత్వం కాంగ్రెస్ నిర్మించిన వ్యవస్థలను బలహీనపరిచింది. ఆర్ఎస్ఎస్%-%బీజేపీ నాయకులు జాతీయ జెండా, రాజ్యాంగం, అశోక చక్రం, వందేమాతరంను అవమానించారు. వారు ప్రజల హక్కులను అణిచివేస్తున్నారు. స్వాతంత్ర్య ఉద్యమంతో వారికి ఎలాంటి సంబంధం లేదు. ప్రజల హక్కులను లాక్కుంటున్నారు."- కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేభార తదేశ ఆత్మకు స్వరం కాంగ్రెస్: రాహుల్ గాంధీలోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా ఉన్న పార్టీ కార్యకర్తలకు ఫౌండేషన్ డే శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగం కోసం పోరాడతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. 'ఈ రోజు భారత జాతీయ కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ప్రతి కాంగ్రెస్ వాదికి శుభాకాంక్షలు" అని ఆయన పేర్కొన్నారు. 'కాంగ్రెస్ అనేది కేవలం ఒక రాజకీయ పార్టీ కాదు. ఇది భారతదేశ ఆత్మకు స్వరం లాంటింది. ప్రతి బలహీనుడికి, ప్రతి అణగారిన వర్గానికి, కష్టపడి పనిచేసే ప్రతి వ్యక్తికి ఇది అండగా నిలిచింది. ద్వేషం, అన్యాయం, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా మా పోరాటం కొనసాగుతుంది. సత్యం, రాజ్యాంగ పరిరక్షణ కోసం మరింత బలంగా పోరాడాలన్నదే మా సంకల్పం' అని రాహుల్ గాంధీ హిందీలో ట్వీట్ చేశారు.అలాగే, భారతదేశానికి స్వేచ్ఛను సాధించి పెట్టిన మహనీయులు, త్యాగధనులకు నివాళులు అర్పిస్తున్నట్లు రాహుల్ పేర్కొన్నారు. ఆ మహనీయులు రాజ్యాంగానికి పునాది వేశారని గుర్తు చేశారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం, సమానత్వ విలువలను బలోపేతం చేశారని స్పష్టం చేసారు.

## దేశ భద్రత విషయంలో రాజీ పడేది లేదు

# యువశక్తే మన బలం



**న్యూ ఢిల్లీ :** ఈ ఏడాది భారత్ ఎన్నో ఘన విజయాలు సాధించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ముఖ్యంగా 'ఆపరేషన్ సిందూర్' ప్రతి భారతీయుడికి గర్వకారణంగా నిలిచిందని, నేటి భారత్ తన భద్రత విషయంలో రాజీ పడబోదని ప్రపంచానికి స్పష్టం చేసిందని ఆయన పేర్కొన్నారు. ఆదివారం ప్రసారమైన 'మన్ కీ బాత్' 129వ కార్యక్రమంలో భాగంగా దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని మోదీ ఉద్వేగభరితంగా మాట్లాడారు.దేశ ప్రజలు స్వదేశీ ఉత్పత్తుల పట్ల కూడా గొప్ప ఉత్సాహాన్ని చూపించారని చెప్పారు. అంతరిక్షయానంతో శుభాంశు శుక్లా దేశకీర్తిని మరింత పెంచారని కొనియాడారు. యువశక్తే భారత ప్రధాన బలమని స్టార్టప్, అగ్రికల్చర్, ఫిట్‌నెస్ అంశాల్లో యువత ఆవిష్కరణలు బాగున్నాయని ప్రధాని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న సరికొత్త టెక్నాలజీ, ఆవిష్కరణలను అందిపుచ్చుకోవాలని మోదీ సూచించారు. క్రీడల్లో భారత్ ఈ ఏడాది మంచి విజయాలు సాధించినట్టు తెలిపారు. నూతన సంకల్పం, లక్ష్యాలతో 2026లోకి వెళ్తున్నట్లు ప్రధాని మోదీ చెప్పారు.

## తెలుగు రాష్ట్రాల్లో

# గజగజ

**హైదరాబాద్, డిసెంబరు 28:ఽ**

తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత రోజురోజుకు ముదురుతోంది. తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లో ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోవడంతో ప్రజలు గజగజ వణికిపోతున్నారు. అనేక జిల్లాల్లో రాత్రి వేళ ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు చేరుతుండటంతో, జనం బయట కు రావాలంటేనే భయపడుతున్నారు. అయి తే, ఈ విపరీతమైన చలి ప్రభావం ఈ నెల 31 వరకు మాత్రమే ఉంటుందని, ఆ తర్వా త వాతావరణంలో స్వల్ప మార్పులు రావచ్చని వాతావరణశాఖ అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్ వాతావరణ కేంద్రం నివేదిక ప్రకారం, ప్రస్తుతం గాలి దిశ తూర్పు మరియు ఆగ్నేయ వైపు నుండి వీస్తోంది.దీని ప్రభావంతో వచ్చే మూడు రోజుల పాటు తెలంగాణ అంతటా పొడి వాతావరణం నెలకొంటుంది.

## మోదీ, అమిత్ షా రాజ్యాంగానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారు



**హైదరాబాద్, డిసెంబరు 28 :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా రాజ్యాంగానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వారిద్దరూ పదవి కాపాడుకోవడానికి ఎంతవరకైనా పోతారని షాకింగ్ కామెంట్స్ చేశారు. (ఆదివారం) గాంధీభవన్‌లో డీసీసీ అధ్యక్షుడు మోత రోహిత్ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేష్ గౌడ్ పాల్గొని మాట్లాడారు. ఉపాధి హామీలో రాష్ట్ర వాటా, కేంద్ర వాటా తీసివేయాలని బీజేపీ ప్రభుత్వం చూస్తోందని ఆరోపించారు. బీజేపీ పెత్తందారు పార్టీ అని ఆక్షేపించారు. పేదలను దోచి ఆదానీ, అంబానీలకు కట్టబెడుతున్నారని ఎద్దేవా చేశారు మహేశ్ కుమార్ గౌడ్.బీద వాడి గోడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి పట్టడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ అంటేనే పేద వాడి పార్టీ అని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్‌లో మనం ఉండటం మన అదృష్టమని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి విజన్ ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి తపన పడుతున్నారని చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీ ఆకాంక్ష మేరకు రేవంత్‌రెడ్డి కులగణన సర్వే చేశారని గుర్తుచేశారు. ప్రధాని మోదీ జనగణన చేస్తామన్నారంటే ఆ ఘనత రేవంత్‌రెడ్డిదేనని చెప్పుకొచ్చారు. రానున్న రోజుల్లో బీజేపీ విధానాలను ఎండగడుతూ రాహుల్ గాంధీని ప్రధానిని చేయడానికి అందరం కష్టపడి పని చేద్దామని మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు.

## నేను ఆంధ్రాలో చదివితే

## రేవంత్‌రెడ్డికి వచ్చిన నొప్పేంటీ



**నాగర్ కర్నూల్ జిల్లా, డిసెంబరు 28 :** కాంగ్రెస్ సర్కార్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఆంధ్రాలో చదివితే రేవంత్‌రెడ్డికి వచ్చిన నొప్పేంటని ప్రశ్నించారు. మరి అప్పట్లో కాంగ్రెస్ పాలనలో మన తెలంగాణలో మంచి విద్య లేకుండా చేశారని విమర్శించారు. తమ ప్రభుత్వంలో రైతు రాజ్యం ఉందని... కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాబందుల రాజ్యం వచ్చిందని ఎద్దేవా చేశారు. యూరియా దుకాణాల ఎదుట చెప్పుల లైన్లు కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాటి రాజ్యం తెస్తామని చెబితే ఏమో అనుకున్నామని.. కానీ ఇలా చూస్తామని అనుకోలేదని విమర్శించారు కేటీఆర్.అడ్డమైన హామీలు ఇచ్చి మీ పాలమూరు బిడ్డ అని రేవంత్‌రెడ్డి మోసం చేసి గెలిచారని ఆక్షేపించారు. ఎన్నో హామీలు ఇచ్చారని.. కానీ ఇప్పుడు ఆయన అసభ్యంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. (ఆదివారం) నాగర్ కర్నూల్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి అధ్యక్షతన సర్పంచుల సన్మాన సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా కేటీఆర్ హాజరయ్యారు. మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. పార్టీ శ్రేణుల ఉత్సాహం చూస్తుంటే తన కడుపు నిండి పోయిందని.. కేసీఆర్ మళ్లా సీఎం అయినట్లుగా ఉందని చెప్పుకొచ్చారు.పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా కేసీఆర్ 70 టీఎంసీల రిజర్వాయర్‌లను ఐదు కట్టారని గుర్తుచేశారు. 90 శాతం పనులు పూర్తి చేసి.. ఒక పంపుకు కూడా బటన్ ఆన్ చేశారని ప్రస్తావించారు. సీఎం రేవంత్‌రెడ్డి మరి రెండేళ్లలో ఒక్క తట్టెడు మట్టి కూడా ఎందుకు తీయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తన పాత బాస్‌కు కోపం వస్తుందనే కారణంతో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రేవంత్‌రెడ్డి పక్కన పెట్టారని ఆరోపణలు చేశారు. 1952లో బూర్గుల రామకృష్ణారావు 150 టీఎంసీలతో అప్పర్ కృష్ణా ప్రాజెక్టుకు ప్రణాళిక సిద్ధం చేశారని అన్నారు. కానీ 1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత అప్పర్ కృష్ణా ప్రాజెక్టును కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. కేసీఆర్‌కు పేరు వస్తోందనే కారణంతో పాలమూరు ప్రాజెక్టును సీఎం రేవంత్‌రెడ్డి పట్టించుకోవడం లేదని ఆరోపించారు కేటీఆర్.

## అసెంబ్లీకి కేసీఆర్ హాజరుపై క్లారిటీ ఇచ్చిన హరీశ్‌రావు



**హైదరాబాద్, డిసెంబరు 28:**
నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. అయితే, అసెంబ్లీకి కేసీఆర్ హాజరవుతారా లేదా అనే అంశం హాట్‌టాపిక్‌గా మారింది. ఈ విషయంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు క్లారిటీ ఇచ్చారు. శాసనసభకు కేసీఆర్ వస్తున్నారని స్పష్టం చేశారు. శాసనసభను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని ధ్వజమెత్తారు. బీఆర్ఆర్ హాయాంలో ఏడాదికి యావరేజ్‌గా 32రోజులు శాసనసభను నడిపామని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 2024లో 24రోజులు సభను నడిపారని గుర్తుచేశారు. ఈ ఏడాది 16రోజులు మాత్రమే సభను నడిపారని ప్రస్తావించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక యావరేజ్‌గా 20రోజులు మాత్రమే సభను నడిపారని తెలిపారు. (ఆదివారం) అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడారు హరీశ్‌రావు.శాసనసభను నడపానికి రేవంత్‌రెడ్డి సర్కార్ జంకుతుందని విమర్శించారు. ప్రజా సమస్యలపై ప్రతిపక్షం అడుగుతున్న అజెండాను ఎందుకు తీసుకోవటం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు.

# బాగిర్తిపేట నూతన సర్పంచ్ పెరమాండ్ల శ్రీలత తిరుపతి గౌడ్ కు ఘనసన్మానం

**సర్పంచి దంపతులకు వేరువేరుగా అయ్యప్ప స్వాముల,మిత్రబృందం అభినందనలు**

**రేగొండ,డిసెంబర్ 28(పీపుల్స్ న్యూస్)** రేగొండ మండలంలోని బాగిర్తిపేట గ్రామంలో భారతీయ జనతా పార్టీ నుంచి సర్పంచ్ గా ఎన్నికైన పెరుమాండ్ల శ్రీలత తిరుపతి గౌడ్ లకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.తోటి పదవ తరగతి విద్యార్థి బృందం, రంగశాయిపేట అయ్యప్ప స్వాముల మిత్రబృందం ఆధ్వర్యంలో ఆదివారం నూతన సర్పంచి దంపతులను వేరువేరుగా పూలమాలలతో గౌరవించి, శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం అయ్యప్ప నామస్మరణతో ఆశీర్వదిస్తూ, గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని, పట్టుదలతో తీసుకెళ్తారని నూతన సర్పంచ్ శ్రీలత తిరుపతి గౌడ్ స్వాములు ఆకాంక్షించారు.అలాగే పదవ తరగతి విద్యార్థులు సర్పంచి శ్రీలత తిరుపతి గౌడ్ ను కలిసి అభినందిస్తూ,వారి చిన్ననాటి విద్యాభ్యాస కాలం నుంచి స్నేహబంధం కొనసాగిస్తున్న ఎస్ఎస్సి క్లాస్మేట్ మిత్రబృందం నూతన సర్పంచ్ ను గుర్తించుకొని ప్రత్యేకంగా అభినందించి సన్మానం చేయడం పట్ల సర్పంచి శ్రీలత తిరుపతి గౌడ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. కలిసి చదువుకున్న తన మిత్రుడు రాజకీయాల్లో ప్రజాప్రతినిధిగా రాణించడం పట్ల పవిత్ర



బృందం వర్షం వ్యక్తం చేశారు. సర్పంచి దంపతుల సన్మానం సందర్భంగా భాగిర్తిపేటలో స్వాములు మిత్ర బృందంతో పాటు గ్రామ ప్రజలు సన్మాన కార్యక్రమంలో పాల్గొనడంతో పండుగ వాతావరణం సంతరించుకుంది. గ్రామంలో బీజేపీకి ప్రజల మద్దతు లభించడంపై హర్షం వ్యక్తం చేస్తూ శ్రీలత తిరుపతి గౌడ్ ల నాయకత్వంలో గ్రామం మరింత అభివృద్ధి పథంలో సాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కత్తి ఎల్లా గౌడ్, సిద్ధ మధు కుమార్, పరికిపండ్ల రాజేశ్వరరావు, బాల రంజిత్ కుమార్, దామెర కొండ కరుణాకర్, బోయిన ప్రతీబ్,



కార్తీక్ రాజు, ఉపేందర్, నిరంజన్, శ్రీనివాస్, ఎస్ఎస్సి క్లాస్మేట్స్ మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల మండలం జడల్‌పేట శివారు భీష్మ నగర్ ప్రాంతంలో పెద్దపులి సంచారం

**చిట్యాల ప్రతినిధి డిసెంబర్ 28( పీపుల్స్ న్యూస్)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలో పెద్దపులి సంచారం జరిగినట్లు సమాచారం అందిందని జిల్లా ఎస్పీ శ్రీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ తెలిపారు. చిట్యాల మండలం జడల్‌పేట శివారు భీష్మ నగర్ ప్రాంతంలో పెద్దపులి ఎద్దుపై దాడి చేసి చంపిన ఘటన చోటుచేసుకుంది.ఈ ఘటన నేపథ్యంలో స్థానిక ప్రజలు భయాందోళనకు గురైనప్పటికీ, ఆందోళన చెందవద్దని జిల్లా ఎస్పీ ప్రజలకు భరోసా ఇచ్చారు. గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు రాత్రి సమయాల్లో బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఒంటరిగా అడవుల వైపు లేదా పొలాల వైపు



వెళ్లవద్దని,పెద్దపులి కదలికలపై అటవీ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పోలీసు శాఖ నిరంతర నిఘా కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి అనుమానాస్పద కదలికలు గమనించినా వెంటనే పోలీస్ స్టేషన్‌కు లేదా అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజల భద్రతకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని, పరిస్థితి పూర్తిగా నియంత్రణలోకి వచ్చే వరకు అవసరమైన పోలీస్ బందోబస్తు కొనసాగిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.

# లంబాడా సమాజానికి నూతన దిశ చూపనున్న కమిటీ

**-లంబాడా కమిటీ అధ్యక్షులుగా సునీల్, రాజు**

**-ప్రధాన కార్యదర్శి యోగి, కార్యదర్శి రమేష్ లు ఎన్నిక**

**ములుగు (వెంకటాపూర్) ప్రతినిధి డిసెంబర్ 28 (పీపుల్స్ న్యూస్)** మండల కేంద్రంలోని బోజ్జనాయక్ తండాలో ఆదివారం లంబాడా కుల సంఘం కమిటీ ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించారు. గౌరవ అధ్యక్షులు బానోత్ పర్తి నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఎన్నికల్లో కమిటీ అధ్యక్షులుగా బానోత్ సునీల్, జరుప్ల రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా బానోత్ యోగి, కార్యదర్శిగా అజ్మీర రమేష్, కమిటీ సలహాదారులుగా బానోత్ రవి, జరుప్ల రమేష్ లు ఎన్నికై బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ.. లంబాడా కుల సంఘాన్ని మరింత బలోపేతం చేసి, సమాజ అభివృద్ధి, ఐక్యత, విద్యా–ఉద్యోగ అవకాశాల సాధనకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. తండా అభివృద్ధితో పాటు యువత సంక్షేమం, సామాజిక న్యాయం కోసం కలిసి పనిచేస్తామని హామీ ఇచ్చారు. కమిటీ ఎన్నిక విజయవంతంగా జరగడంపై కుల పెద్దలు, మహిళలు,



సంఘ సభ్యులు నూతన నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జగన్ నాయక్, కపిల్, రాజేందర్, లలెందర్, రవి, గోపాల కృష్ణ, జవహర్ నాయక్, రాహుల్, రఘు, జీవన్, కరణ్ సింగ్, భజ్జా నాయక్, నరాణ్ సింగ్, నాగరాజు, కళ్యాణ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సేవకుడిగా ప్రజల హృదయాలను గెలుచుకుంటున్న పోతుగల్లు గ్రామ సర్పంచ్ ఎలిగేటి తిరుపతి

**-స్వయంగా పైప్ లైన్ లీకేజీలను పూడ్చుతున్న వైనం**

**మొగుళ్ళ పల్లి ప్రతినిధి డిసెంబర్ 28 (పీపుల్స్ న్యూస్)**
గెలిపించిన ప్రజల కోసం నిరంతరం పరితపించే మనస్తత్వం ఆయన సొంతం. పోతుగల్లు గ్రామ సర్పంచ్ గా గెలిపించిన ప్రజల రుణం తీర్చుకోవడానికి ఎలిగేటి తిరుపతి నిరంతరం కృషి చేస్తున్నాడు. తనను నమ్మిన ప్రజలకు మంచినీటికి ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలనే సదుద్దేశంతో గ్రామ సర్పంచ్ గా కాకుండా..ఒక సేవకుడిగా రంగంలోకి దిగి..గ్రామ ప్రజలంతా మంచినీటికి ఇబ్బందులు పడొద్దనే ఉద్దేశంతో..తానే స్వయంగా రంగంలోకి దిగి..పైప్ లైన్ లీకేజీలను పూడ్చిన ఎలిగేటి తిరుపతిని మండలంలోని సర్పంచులంతా ఆదర్శంగా తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. తాను కాషాయ సైనికుడే అయినప్పటికీ..హిందువుల మనోభావాలతో పాటు..గ్రామంలో ఉన్నటువంటి అన్ని మతాల ప్రజల ఆదరాభిమానాలను పొందడం గమనార్హం.



# కల్లు గీత కార్మికులు ఐక్యంగా ఉండాలి

**- కేజీకేస్ జిల్లా అధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్**

**- మండల అధ్యక్షులు ముత్యాల వెంకన్న గౌడ్**

**- ప్రధాన కార్యదర్శి కక్కెర్ల సాంబయ్య గౌడ్**

**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 28 (పీపుల్స్ న్యూస్)**
ములుగు (మల్లంపల్లి)కల్లు గీత కార్మికులు ఐక్యంగా ఉండి హక్కుల కోసం ఉద్యమించాలి కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గుండె బోయిన రవి గౌడ్ మల్లంపల్లి మండలకమిటీ అత్యవసర సమావేశం కత్తి హరీష్ గౌడ్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గుండెబోయిన రవి గౌడ్ హాజరు అయి మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు రాజకీయాలకతీతంగా ఐక్యంగా ఉండాలని అన్నారు.సమావేశం అనంతరంనూతన మండల కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు గా ముత్యాల వెంకన్న గౌడ్ ప్రధాన కార్యదర్శి గా కక్కెర్ల సాంబయ్య గౌడ్ కార్యదర్శిగా మచ్చిక రవి గౌడ్ ఉపాధ్యక్షులుగా కత్తి హరీష్ గౌడ్ కోశాధికారిగా మార్క విజేందర్ గౌడ్ మండల సలహాదారులుగా తోటకూరి మనోహర్ స్వామిగౌడ్ మూల వెంకటేశ్వర్లు గౌడ్ జనగం సాంబయ్య జనగాం మల్లయ్య గౌడ్ కమిటీ సభ్యులుగా ఓడపల్లి పెద్దరాజు గౌడ్ దొనికేలశ్రీనివాస్ గౌడ్ గోపాల్ గౌడ్ లను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పొన్నం రవిగౌడ్ పెరుమాండ్ల విద్యాసాగర్ గౌడ్ రాపర్తి ప్రవీణ్ గౌడ్ మండల శ్రీధర్ గౌడ్ గడ్డమీద





భాస్కర్ గౌడ్ కోటగిరి సుధాకర్ గౌడ్, ముత్యాల భాస్కర్ గౌడ్ వడ్లకొండ కుమార్ స్వామి గౌడ్ తడుక ఐలయ్య గండు రవీందర్ గౌడ్ తో పాటు 25 మంది గీత కార్మికులు పాల్గొన్నారు.

# సాయిబాబా మృతితో మంచి మిత్రుడిని కోల్పోయా

**- సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్**





**సనత్ నగర్, డిసెంబర్ 28, (పీపుల్స్ న్యూస్ ) :** సాయిబాబా మృతితో మంచి మిత్రుడిని కోల్పోయానని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విచారం వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి అధ్యక్షుడు సాయిబాబా శనివారం రాత్రి ఆకస్మిక మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదివారం బేగంపేట లోని భగవంతాపూర్ లో గల వారి నివాసానికి వెళ్లి సాయిబాబా పార్థీవ దేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సాయిబాబా కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఎమ్మెల్యే వెంట బేగంపేట డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు శ్రీహరి, శేఖర్, ఆరీఫ్, జావీద్, నాగరాజు తదితరులు ఉన్నారు.

# జైన్ సేవా సంఘం చేస్తున్న సేవా కార్యక్రమాలు అందరికీ ఆదర్శం

**మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్**

**సనత్ నగర్, డిసెంబర్ 28, (పీపుల్స్ న్యూస్ ) :** జైన్ సేవా సంఘం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన శ్రీ జైన్ సేవా సంఘ్ కమిటీ సభ్యులు ఆదివారం వెస్ట్ మారేడ్ పల్లి లోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. పేద ప్రజలకు వైద్య సేవలు, పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం వంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. పేదలకు అతి తక్కువ ఫీజులతో వైద్యం అందిస్తున్న మహావీర్ హాస్పిటల్ సేవలను గుర్తించి కేసీఆర్ ప్రభుత్వం ప్రభుత్వానికి చెందిన కోట్లాది రూపాయల విలువైన స్థలాన్ని మహావీర్ హాస్పిటల్ కు ఉచితంగా కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. జైన్ సంఘ్ కు తన సంపూర? సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో నూతన కమిటీ అధ్యక్షుడు ఉమేష్ బగ్రేచ, కార్యదర్శి విమల్ ముతా, ఉపాధ్యక్షులు ఖైలాష్ బండారి, వినోద్ మాఖానా, కోశాధికారి సురేష్ సురానా, జాయింట్ సెక్రెటరీ లు యోగేష్ సోని, సునీల్ కవాడియా, సభ్యులు సునీల్ బొప్రా, హుకేమి చంద్, మాజీ అధ్యక్షులు యోగేష్ జైన్, మాజీ మైనార్టీ కమిషన్ సభ్యులు హిమాన్షు బాప్నా తదితరులు ఉన్నారు





## వైభవంగా శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం








**పటాన్ చెరు, డిసెంబర్ 28, (పీపుల్స్ న్యూస్ ) :** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం తెల్లాపూర్ డివిజన్ పరిధిలో గల శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం, జాతర అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ జాతరలో పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవాలయాలు ఆధ్యాత్మిక నిలయాలని.. మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరు దైవభక్తిని పెంపొందించుకోవాలని కోరారు. స్వామి వారి క ృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. అనంతరం కురుమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ లలితా సోమిరెడ్డి, రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ అంజయ్య, రాగం దేవేందర్ యాదవ్, మల్లారెడ్డి, బుచ్చిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు, సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, కురుమ సంఘం నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీనవర్గాలకు పిజెఆర్ చేసిన సేవలు మరువలేనివి

**- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు, డిసెంబర్ 28, (పీపుల్స్ న్యూస్ ) :** కార్మిక రంగానికి, బడుగు బలహీనవర్గాలకు మాజీ మంత్రి, కార్మిక నాయకులు పి. జనార్దన్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పిజెఆర్ 18 వ వర్ధంతి పురస్కరించుకుని.. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని.. పీజెఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని కార్మిక రంగ సంక్షేమం కోసం వారి హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి పీజెఆర్ అని కొనియాడారు. ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడగా పేరుందిన పటాన్ చెరు నియోజకవర్గంలోని కార్మికుల హక్కుల పరిరక్షణలో పిజెఆర్ పాత్ర మరువలేనిదని అన్నారు. నిరంతరం బడుగు బలహీనవర్గాల సంక్షేమం కోసం తపించిన పి జె ఆర్ ఆశయాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. అనంతరం బిఆర్టియు కిర్బీ యూనియన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, కిర్బీ కార్మిక సంఘం నాయకులు మాధవరావు, యాదగిరి, వెంకటేష్, కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫొటోగ్రాఫర్లకు రూ.3.5

**కోదాడ, :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కుటుంబ భరోసా పథకంతో రూ. 3.5 కోట్లతో ఆపదలో ఉన్న ఫొటోగ్రాఫర్ల కుటుంబాలకు అండగా నిలిచామని తెలంగాణ రాష్ట్ర ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ అధ్యక్షులు షేక్ హుస్సేన్) తెలిపారు. ఆదివారం కోదాడ పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో థి కోదాడ ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన తెలంగాణ రాష్ట్రంలో ఫొటోగ్రాఫర్ల సంక్షేమానికి నిరంతరం క ృషి చేస్తున్నామని షేక్ హుస్సేన్ వెల్లడించారు.అందరం ఐక్యంగా ఉంటేనే ఏదైనా సాధించుకోగలం. వేగంగా మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ఫొటోగ్రాఫర్లు క్రియేటివిటీ స్కిల్స్‌ను పెంచుకొని వ ృత్తిలో రాణించాలి అని షేక్ హుస్సేన్ సూచించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావులు మాట్లాడుతూ.. కోదాడలో ఫొటోగ్రాఫర్ల భవన నిర్మాణానికి మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ద ృష్టికి తీసుకువెళ్లి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ప్రభుత్వపరంగా ఫొటోగ్రాఫర్లకు సంక్షేమ పథకాలు అందించేందుకు క ృషి చేస్తామని చెప్పారు.

# మూడేళ్ల తర్వాత రాష్ట్రంలో అధికారంలో కి వచ్చేది బి ఆర్ ఎస్ పార్టీ

**- మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్**















**సనత్ నగర్, డిసెంబర్ 28, (పీపుల్స్ న్యూస్ ) :** మూడు సంవత్సరాల తర్వాత రాష్ట్రంలో అధికారంలో కి వచ్చేది కేసీఆర్ నాయకత్వంలోని బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వమేనని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. ఆదివారం సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని రాంగోపాల్ పేట డివిజన్ నల్లగుట్టలో మనోహర్ యాదవ్, అతని అనుచరులు సుమారు 100 మంది ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. వారికి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కండువాలు కప్పి బి ఆర్ ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ముందుగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు డప్పు చప్పుళ్ళు, బాణసంచాతో ఘన స్వాగతం పలికారు. స్థానికంగా బి ఆర్ ఎస్ పార్టీ పతాకాన్ని ఆయన ఆవిష్కరించి పావురాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాల కేసీఆర్ ప్రభుత్వం లో అనేక అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి తెలంగాణ ను దేశానికే ఆదర్శంగా నిలిపారని పేర్కొన్నారు. కానీ మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రెండేళ్లు అవుతున్నా హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ధ్వజమెత్తారు. హామీల అమలు గురించి ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బూతులు మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అనే సోయి లేకుండా బజారు బాష మాట్లాడుతున్నారని అన్నారు. ప్రజలు ఆ బాష ను అసహించుకుంటున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి స్థానంలో కూర్చొని బూతులతో సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం రంజాన్ తోఫా, క్రిస్మస్ గిఫ్ట్ ల క్రింద నూతన దుస్తులు, ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇఫ్తార్, క్రిస్మస్ విందులు ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవేమి చేయడం లేదని విమర్శించారు. మహిళలకు 2500 రూపాయలు, వికలాంగులకు 6 వేల రూపాయల పెన్షన్, కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ లబ్ధిదారులకు తులం బంగారం ఇస్తామని నేటి వరకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలో 50 సంవత్సరాలలో జరగని అభివ ృద్ధి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, తాను ఎమ్మెల్యే గా ఎన్నికైన తర్వాత ఎంతో అభివ ృద్ధి జరిగిందని చెప్పారు. ఇక్కడి నుండి ఎమ్మెల్యే గా గెలిచి ముఖ్యమంత్రి గా పని చేసిన మర్రి చెన్నారెడ్డి హయాంలో కూడా అభివ ృద్ధి జరగలేదని చెప్పారు. కోట్లాది రూపాయల వ్యయంతో రోడ్ల అభివ ృద్ధి, డ్రైనేజీ, స్ట్రామ్ వాటర్ లైన్ ల ఏర్పాటు, త్రాగునీటి సమస్య పరిష్కారం వంటివి అనేకం చేయడం, జరిగిందని, కండ్ల ముందు కనిపిస్తున్నాయని వివరించారు. ఎవరికి ఏ కష్టమొచ్చినా, అవసరమొచ్చినా శ్రీనన్న ఉన్నాడనే నమ్మకం, భరోసా ను నియోజకవర్గ ప్రజలకు కల్పించాన నని అన్నారు. ఎప్పటికి నియోజకవర్గ ప్రజలకు, పార్టీ సభ్యులకు అండగా ఉంటానని ప్రకటించారు. ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో బి ఆర్ ఎస్ పార్టీ లో చేరిన మనోహర్ యాదవ్, అతని అనుచరులకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అభినందనలు తెలిపారు. మనోహర్ యాదవ్ తో పాటు అరుణ్, శ్రవణ్, రత్నాకర్, రాజేష్ తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు అత్తిలి అరుణ గౌడ్, అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, కిరణ్మయి, డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, ఆకుల హరిక ృష?, నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, కిషోర్, కోటేశ్వర్ గౌడ్, సతీష్, ఆంజనేయులు, గణేష్, నాగులు, శ్రీహరి, మల్లేష్, మిట్టు, అరుణ్ భట్ తదితరులు ఉన్నారు.

# పార్టీలకు అతీతంగా సేవలందించిన మహానాయకుడు మాజీ సిఎల్పీ నేత పీజేఆర్

**పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**






**కూకట్ పల్లి, డిసెంబర్ 28, (పీపుల్స్ న్యూస్ ) :** బడుగు బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు సమానంగా, పార్టీలకు అతీతంగా సేవలందించిన మహానాయకుడు మాజీ సిఎల్పీ నేత పీజేఆర్ అని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిరావ దినోత్సవం , మాజీ సీఎల్పీ నేత, స్వర్గీయ పీజేఆర్ వర్ధంతి పురస్కరించుకొని డివిజన్ అధ్యక్షులు క ృష? రాజ్ పుత్, తమ్మినేని ప్రవీణ్ కుమార్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం లు హాజరయ్యారు. కేపీహెచ్ బీ కాలనీ రోడ్ నెం 1 గాంధీ విగ్రహనికి పూలమాలలు వేసి జెండా ఎగురవేసి అనంతరం పీజేఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి దిశ చూపిన పార్టీ.. ప్రజలకు భరోసా ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ, త్యాగం,సేవ, సెక్యులరిజం, సామాజిక న్యాయం అనే విలువలే కాంగ్రెస్ పార్టీ ఆత్మ అని అన్నారు. కార్మిక లోకానికి దేవుడు, పేదల పక్షపాతి, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సమానంగా సేవలందించిన మహానాయకుడు మాజీ సిఎల్పీ నేత పీజేఆర్ అని అన్నారు. దేశంలో ప్రజలందరినీ ఐక్యం చేసి బ్రిటిష్ వారి నుంచి స్వాతంత్ర్యం తేవడంలో కాంగ్రెస్ కీలక పాత్ర పోషించింది. భవిష్యత్తు భారతం కాంగ్రెస్ పార్టీదే అని, పార్టీకి పునర్ వైభవం తీసుకువద్దామని ప్రతిజ్ఞ చేద్దాం అని అన్నారు. దేశాన్ని పాలించిన కాంగ్రెస్ ప్రపంచంలో ఒక బలమైన ఆర్థికపరిపుష్టి గల దేశంగా భారత్ ను తీర్చిదిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు చెప్పిందే చేస్తుందని అన్ని వర్గాల ప్రజలకు సమానమైన పాలనా కేవలం కాంగ్రెసుతోనే సాధ్యమని అన్నారు.. సుధీరెకాలంగా పార్టీలకతీతంగా ప్రజలే తన బలం బలగం అంటూ నగరంలో అతిపెద్ద నియోజకవర్గానికీ సుమారు ఐదు సార్లు ప్రాతినిధ్యం వహించి అనేక బస్తీలు కాలనీలు ఏర్పాటు చేసిన మహా నాయకుడు పీజేఆర్ అన్నారు. మౌలిక సదుపాయాల కల్పనలో తనకెవరూ సాటి లేరని, ఏ పార్టీ అధికారంలో ఉన్న ప్రజలే తన బలంగా భావిస్తూ వారందరికీ కావాల్సిన నిధులు సరైన సమయంలో తీసుకువచ్చి అభివ ృద్ధికి అండగా ఉన్నారని, కార్మిక నాయకుడిగా మంచి గుర్తింపు పొందారని, దానికి తోడు తన రాజకీయ జీవితం ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మంత్రిగా సిఎల్పీ లీడర్ గా ప్రజలకోసం, తెలంగాణ అభివ ృద్ధి కోసం అసెంబ్లీ లో మాట్లాడి తెలంగాణ ప్రజల్లో బాగా ఆదరణ పొందిన వ్యక్తిగా నిలిచిపోయారని పీజేఆర్ సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరు పీజేఆర్ ను సూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంటెస్టెడ్ కార్పొరేటర్ గోపిశెట్టి రాఘవేందర్, శేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కల దేశల్, సంజీవ్ రావు, గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, గంధం రాజు, సతీష్ గౌడ్, ప్రకాష్ ముదిరాజ్, కలికోట బాలరాజ్, కరుణాకర్ నాయుడు, పొన్నం రజిత, స్వరూప గౌడ్, రేష్మా, జ్యోతి, లక్ష్మి అరవింద, పీజేఆర్ అభిమానులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు .

# ఘనంగా శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణం






**పటాన్ చెరు, డిసెంబర్ 28, (పీపుల్స్ న్యూస్ )** : ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణం, జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందరరేగా ఆలయ కమిటీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే జిఎంఆర్ కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్న రాములు యాదవ్, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, విషు?వర్ధన్ రెడ్డి, నాగభూషణం, శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు, గ్రామస్థాయి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిగాచి సీఈఓ అమిత్ రాజ్ అరెస్ట్



**హైదరాబాద్, డిసెంబర్ 28:** రియాక్టర్ పేలి 54 మంది మృతి చెందిన సిగాచి పరిశ్రమ సీఈవో అమిత్ రాజ్ సిన్హాను పటాన్ చెరు పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. అనంతరం ఆయనను కోర్టులో హాజరుపరిచారు. ఆయనకు కోర్టు రిమాండ్ విధించింది. 2025 జూన్ 30వ తేదీన పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచీ పరిశ్రమలో రియాక్టర్ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో 54 మంది కార్మికులు మరణించారు. అంతా సజీవ దహనమయ్యారు. వారిలో కొంత మంది ఆచూకీ నేటికి లభ్యం కాలేదు. ఇక ఈ ప్రమాదంలో గాయపడిన వారు.. వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందారు. ఈ ప్రమాద సమయంలో సిగాచి పరిశ్రమలో 143 మంది కార్మికులు ఉన్నారు. వారిలో 61 మంది ప్రాణాలతో బయటపడ్డారు. ఈ ప్రమాదంలో మృతదేహాలు గుర్తిపట్టలేనంతగా కాలిపోయాయి. ఈ నేపథ్యంలో ఆయా మృతదేహాలకు డీఎన్ఏ పరీక్షలు నిర్వహించారు. ఆ తర్వాత మృతదేహాలను వారి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అయితే ఈ ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటన జరిగి దాదాపుగా కొన్ని నెలలు కావస్తున్నా.. నేటికి సిగాచి పరిశ్రమ సీఈవో అమిత్ రాజ్ సిన్హాను అరెస్ట్ చేయకపోవడంతో ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# కాంగ్రెస్‌లో గ్రూప్ రాజకీయాలు



**తాండూర్ :** కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తాండూర్ మండలంలో రెండు చోట్ల వేరువేరుగా నిర్వహించడం చర్చనీయాంశంగా మారింది. ఇక్కడి నేతల తీరు ఎవరికీ వారే యమునా తీరే అన్న చందంగా ఉంది.ఇటీవల బెల్లంపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఓ కార్యక్రమంలో పొడచూపిన గ్రూపు విభేదాల నేపథ్యంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి గ్రూపు రాజకీయాలకు అవకాశం ఇవ్వొద్దని అందరు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారుమండలంలోని మాదారం టౌన్ షిప్ ఐఎన్టీయూసీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరగగా, తాండూరు మండల కేంద్రం ఐబీలో పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఈసా ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. దీంతో తటస్థంగా ఉన్న కార్యకర్తలు ఏ కార్యక్రమానికి హాజరు కావాలో తెలియక అయోమయానికి గురయ్యారు.

# అమన్ ప్రీత్ సింగ్ కోసం గాలింపు

**హైదరాబాద్, డిసెంబర్ 28:** డ్రగ్స్ కేసులో అమన్ ప్రీత్ సింగ్ కోసం గాలింపు చర్యలను ఈగల్ టీం ముమ్మరం చేసింది. దేశ రాజధాని న్యూఢిల్లీలో అతడి కోసం గాలిస్తోంది. నెలలో ఆరు సార్లు అతడు డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు ఈగల్ టీం తాజాగా గుర్తించింది. డ్రగ్ పెడ్లర్ నితిన్ సింఘానియాతో డ్రగ్స్ కోసం కోడ్ లాంగ్వేజ్‌లో అమన్ సింగ్ చాట్ చేసినట్లు ఈగల్ టీం అధికారులు నిర్ధారించారు. నార్సింగ్ డ్రగ్స్ కేసులో ఆమన్ సింగ్ నిందితుడిగా ఉన్నారు. అతడు రెండో సారి డ్రగ్స్‌తో పట్టుబడడంతో అతడిపై పెడ్లర్‌గా పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రముఖ టాలీవుడ్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడైన అమన్ ప్రీత్ సింగ్ కోసం నార్సింగ్, ఈగల్ టీంలోని సభ్యులు బృందాలుగా ఏర్పడి.. గాలింపు చర్యలు చేపట్టారు.డిసెంబర్ 19వ తేదీన మలక్‌పేట్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారి నితిన్ సింఘానియాతోపాటు మరో వ్యక్తి డ్రగ్స్ విక్రయిస్తుండగా వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సమయంలో వారి వద్ద నుంచి 49 గ్రాముల కొకైన్‌తోపాటు 11 గ్రాముల %వీణహీూ% డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. వారి వద్ద నుంచి సెల్ ఫోన్లు సైతం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆ సెల్ ఫోన్ల కాల్ డేటాను పరిశీలించారు. ఈ డేటాలో అమన్ ప్రీత్ సింగ్ పేరు సైతం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వారం రోజుల్లో అతడు పలుమార్లు వీరు వద్ద నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు కనుగొన్నారు.గతంలో డ్రగ్స్ కేసులో నార్సింగ్ పోలీస్ స్టేషన్‌లో రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్ ప్రీత్ సింగ్ పై కేసు నమోదు అయింది. ఈ కేసులో అతడికి బెయిల్ మంజూరైంది. అయినప్పటికీ అతడు పద్ధతి మార్చుకోకుండా.. డ్రగ్స్ కొనుగోలు చేయడంపై పోలీసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కేసులో అతడిని ఏ7 నిందితుడిగా పోలీసులు చేర్చారు. గత కొద్ది ఏళ్లుగా ఈ డ్రగ్స్ దందా కొనసాగుతున్నట్లు పోలీసుల గుర్తించారు.అంతేకాకుండా.. ఈ డ్రగ్స్ పెడ్లర్లకు అత్యధిక సార్లు అమన్ ప్రీత్ సింగ్ ఫోన్ చేసినట్లు

# జీహెచ్‌ఎంసీ మరో కీలక నిర్ణయం అధికారుల బదిలీలు



**హైదరాబాద్, డిసెంబరు 27 :** జీహెచ్‌ఎంసీ మరో కీలక నిర్ణయం తీసుకుంది. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ విభాగంలో పనిచేస్తున్న 60 మంది డిప్యూటీ ఇంజినీర్లను బదిలీలు చేసింది. ఈ మేరకు జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఉత్తర్వులు జారీ చేశారు. నగర విస్తరణ నేపథ్యంలో చెత్త సేకరణ, పారిశుధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని భావించారు. ఈ క్రమంలోనే బదిలీలకు జీహెచ్‌ఎంసీ కమిషనర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం.ఇటీవల అవుటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) పరిధిలోని 27 మున్సిపాలిటీలను జీహెచ్‌ఎంసీలో విలీనం చేయడంతో గ్రేటర్ హైదరాబాద్ పరిధి గణనీయంగా పెరిగింది. ఈ క్రమంలో నగర జనాభా, నివాస ప్రాంతాలు, చెత్త ఉత్పత్తి పరిమాణం కూడా పెరిగాయి. ఈ మార్పులను దృష్టిలో పెట్టుకుని జీహెచ్‌ఎంసీ పరిపాలనా నిర్మాణంలో పునర్వ్యవస్థీకరణ చేపట్టింది. విస్తరించిన గ్రేటర్ హైదరాబాద్‌ను 12 జోన్లు, 60 సర్కిల్స్‌గా పునర్వ్యవస్థీకరణ చేశారు. ప్రతి సర్కిల్‌లో చెత్త సేకరణ, శానిటేషన్ పనులు సక్రమంగా జరిగేలా ప్రత్యేక బాధ్యతలు కలిగిన డిప్యూటీ ఇంజినీర్లను నియమించారు. ఈ నేపథ్యంలోనే 60 మంది డీఈలకు వివిధ సర్కిల్స్‌కు బదిలీలు జరిగాయి.జీహెచ్‌ఎంసీ పరిధిలోని మల్కాజ్‌గిరి నుంచి కుత్బుల్లాపూర్ వరకు అన్ని జోన్లలో ఇంజినీర్లను నియమించడం ద్వారా చెత్త నిర్వహణపై మరింత పర్యవేక్షణ సాధ్యమవుతుందని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ భావిస్తున్నారు. ముఖ్యంగా కొత్తగా విలీనమైన మున్సిపాలిటీల్లో చెత్త సేకరణలో ఉన్న లోపాలను సరిదిద్దడమే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది.బదిలీ అయిన ఇంజినీర్లు వెంటనే తమ కొత్త పోస్టింగ్‌లలో బాధ్యతలు స్వీకరించాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆదేశించారు. అలాగే, ఈ ప్రక్రియ సాఫీగా జరిగేలా సూపరింటెండింగ్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు పూర్తి సహకారం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. పనుల్లో ఎలాంటి అంతరాయం లేకుండా చెత్త సేకరణ కొనసాగించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ బదిలీలతో నగరంలో చెత్త సేకరణ వ్యవస్థ మరింత క్రమబద్ధంగా మారుతుందని, శివారు ప్రాంతాల్లో ఉన్న పరిశుభ్రత సమస్యలు తగ్గుతాయని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా ఆరోగ్యం, నగర స్వచ్ఛత దృష్ట్యా ఈ నిర్ణయం కీలకంగా మారనుందని భావిస్తున్నారు.

# అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే



**'సనత్ నగర్** యోజకవర్గ పరిధిలోని నల్లగుట్టలో మనోహర్ యాదవ్ ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ.. 10 సంవత్సరాలలో కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుతో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు 420 మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీల అమలును మరిచిందన్నారు. హామీల అమలు గురించి మాట్లాడితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బూతులు మాట్లాడుతున్నారు. తాను రాష్ట్ర ముఖ్యమంత్రిని అనే సోయి కూడా లేకుండా వ్యవహరిస్తున్నారు. ముఖ్యమంత్రి భాషను చూసి ప్రజలు అసహించుకుం

# మియా డ్రింక్ చేశావా స్టీరింగ్‌కు సలాం కొట్టు




**హైదరాబాద్ :** న్యూ ఇయర్ వేడుకల జోష్‌లో ఉన్న నగరవాసులకు, ముఖ్యంగా మందుబాబులకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తనదైన శైలిలో 'స్వీట్ వార్నింగ్' ఇచ్చారు. సోషల్ మీడియా వేదికగా ఆయన చేసిన వరుస ట్వీట్లు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. కేవలం చట్టాలు చెబితే వినరని భావించారో ఏమో కానీ, పక్కా హైదరాబాదీ యాసలో ఆయన ఇచ్చిన పంచ్‌లు చూసి మందుబాబుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.లాయర్ కంటే క్యాబ్ మిన్న!డ్రంక్ అండ్ డ్రైవ్ విషయంలో సీపీ చేసిన ట్వీట్ అత్యంత ఆసక్తికరంగా ఉంది. గూగుల్‌లో లాయర్ కోసం వెతకడం కంటే, క్యాబ్ కోసం వెతకడం చాలా మిన్న! తాగిన తర్వాత డ్రైవింగ్ చేసి పోలీసులకు దొరికితే.. కేసుల కోసం వేలకు వేలు లాయర్లకు తగలేయడం కంటే, ఓ వంద రూపాయలు పెట్టి క్యాబ్ బుక్ చేసుకోవడం మంచిదని ఆయన హితవు పలికారు. చలాన్లు, కోర్టుల చుట్టూ తిరిగే శ్రమ, జైలు శిక్షల ఖర్చుతో పోలిస్తే క్యాబ్ ఖర్చు చాలా సాధారణంగా తనిఖీల్లో పట్టుబడినప్పుడు చాలామంది "మా నాన్న ఎవరో తెలుసా?", "మా అంకుల్ ఎవరో తెలుసా?" అంటూ పొలిటికల్ పవర్ చూపిస్తుంటారు. దీనికి సజ్జనార్ తన మార్కు కౌంటర్ ఇచ్చారు.డ్రబాబు.. 'రాముడి ఆదర్శాలే మనకు మార్గదర్శకం'!మీ పరపతి గురించి మా ఆఫీసర్లను అడగొద్దు.. మీ ప్రైవసీని మేము గౌరవిస్తాం. వాహనం పక్కన పెట్టండి.. డేట్ వచ్చాక కోర్టులోనే పరిచయం చేసుకుందాం" అంటూ ఘాటుగా స్పందించారు.నియమాలు ఉల్లంఘిస్తే 'యాక్షన్ గ్యారెంటీ'!"మియా... పలు పబ్బుల్లో తనిఖీలు నిర్వహిం చింది. కొండాపూర్‌లోని క్వేక్ ఎరేనా పబ్‌లో తనిఖీలు చేశారు. కస్టమర్లకు ర్యాపిడ్ కిట్‌లతో టెస్టులు నిర్వహించారు. 8 మందికి డ్రగ్ పాజిటివ్ వచ్చింది. డ్రింక్ చేశావా? అయితే స్టీరింగ్‌కు సలాం కొట్టి క్యాబ్ ఎక్కు" అంటూ స్నేహపూర్వకంగా చెబుతూనే, రూల్స్ బ్రేక్ చేస్తే మాత్రం ఫలితం తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు.అంతేకాకుండా.. ఈ డ్రగ్స్ పెడ్లర్లకు అత్యధిక సార్లు అమన్ ప్రీత్ సింగ్ ఫోన్ చేసినట్లు పోలీసులు కనుగొన్నారు. వేడుకలను ఎంజాయ్ చేయండి కానీ, బాధ్యత మరిచి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నదే పోలీసుల సందేశం.

# ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి




**కొల్లాపూర్ :** ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు , ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శంకర్ కోరారు. జనగామ జిల్లా కేంద్రంలో ఆదివారం నుంచి రెండురోజుల పాటు నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర విద్యా సదస్సు, రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాలకు బయలు దేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజుల పాటు గత కార్యక్రమాలను సమీక్షించుకొని, భవిష్యత్ కర్తవ్యాలను కొంటామని వివరించారు. సమావేశాల్లో ప్రభుత్వ విద్యారంగం పరిరక్షణ కోసం,ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ప్రధానంగా చర్చ ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మొహమ్మద్,రుక్మద్దీన్, శ్రీరామ్,సూర్యశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి కురుమయ్య,కోశాధికారి క్రాంతికుమార్, పట్టణ అధ్యక్షులు హకింకారి శంకర్, ప్రధాన కార్యదర్శి రాజేష్,మండల నాయకులు సతీష్,అంజనేయులు,బంగారయ్య, అభిలాష్, వెంకటేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# పబ్బులపై ఈగల్ మెరుపు దాడులు 8 మందికి పాజిటివ్



న్యూఇయర్ వేడుకల సందర్భంగా ఈగల్ టీం హైదరాబాద్ నగర వ్యాప్తంగా దృష్టి సారించింది. డ్రగ్స్ నివారణకు ఎక్కడికక్కడ తనిఖీలు చేపట్టింది. నగరంలోని పలు పబ్‌లపై ఈగల్ టీం మెరుపు దాడులు చేసింది. పలు పబ్బుల్లో తనిఖీలు నిర్వహిం చింది. కొండాపూర్‌లోని క్వేక్ ఎరేనా పబ్‌లో తనిఖీలు చేశారు. కస్టమర్లకు ర్యాపిడ్ కిట్‌లతో టెస్టులు నిర్వహించారు. 8 మందికి డ్రగ్ పాజిటివ్ వచ్చింది.రకుల్ సోదరుడి కోసం గాలింపు డిసెంబర్ 19న మాసబ్ ట్యాంక్ వద్ద ట్రూప్‌బజార్‌కు చెందిన ఇద్దరు వ్యాపారులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు తరచుగా డ్రగ్స్ కొనుగోలు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో అతని కోసం పోలీసులు వెతుకుతున్నారు. డ్రగ్స్ వ్యవహారంలో అమన్‌ప్రీత్ పాత్రను గుర్తించడం ఇది రెండోసారి కావడం గమనార్హం. గత ఏడాది నార్సింగి పరిధిలో పోలీసులకు పట్టుబడ్డ డ్రగ్స్ ముఠాలోనూ అమన్‌ప్రీత్ కీలకమని గుర్తించారు. ఆయనకు పరీక్షలు చేసి డ్రగ్స్ వినియోగించినట్టు తేల్చారు.

## ఈ ఏడాది ప్రత్యేకంగా ముక్కోటి ఏకాదశి



**ఏలూరు జిల్లా, డిసెంబరు 27 :** ద్వారకా తిరుమలకు ఈనెల 30వ తేదీన ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు భారీగా తరలి రానున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచకుని ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. సామాన్య భక్తులతో పాటు వీఐపీలు కూడా వచ్చే అవకాశం ఉందని ఆలయ అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో పోలీసులు కూడా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయనున్నారు.గిరి ప్రదక్షణ.స్వామివారి గిరి ప్రదక్షణను ఈనెల 29వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభం కానుంది. ఆలయ మొదటి మెట్టు వద్ద నుంచి ఈ ప్రదక్షణ మొదలుకానుంది. గిరి ప్రదక్షణ ఆలయం నుంచి సుమారు 5 కిలోమీటర్ల దూరం వరకు కొనసాగుతుంది. గిరి ప్రదక్షణ నేపథ్యంలో భక్తులు స్వామి వారి ఆలయం చుట్టూ పాదయాత్ర చేస్తారు.నిజరూప దర్శనంఆలయంలో స్వామి వారి నిజరూప దర్శనం ఈనెల 29వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఉండనుంది. ఈ క్రమంలో భక్తులు స్వామి వారి పూజా అర్చనలో పాల్గొని నిజరూపాన్ని ప్రత్యక్షంగా దర్శించుకునే అవకాశాన్ని ఆలయ అధికారులు కల్పిస్తారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.ముక్కోటి ఏకాదశి.ఈనెల 30న ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉదయం 5 గంటల నుంచి ఉత్తర ద్వార దర్శనం ప్రారంభం అవుతుంది. భక్తులు ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారి దర్శనాన్ని చేసుకుంటారు.ప్రత్యేక క్యూ లైన్ల ఏర్పాట్లుఉత్తర ద్వార దర్శనం కోసం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. వీటిలో రూ. 100, 200, 500ల టికెట్లపై ప్రత్యేక దర్శనపు క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు ఆలయ అధికారులు ప్రకటించారు. భక్తులు ఈ టికెట్లను కొనుగోలు చేసి, త్వరగా దర్శనం తీసుకోవడానికి వీలైన మార్గాలను ఉపయోగించుకోవచ్చని సూచించారు.భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లుభక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ అధికారులు విస్తృతమైన ఏర్పాట్లు చేపట్టారు. ఆలయ పరిసరాల్లో పార్కింగ్, భోజన వసతులు, భక్తుల అవసరాలకు అనుగుణంగా ఇతర సేవలు అందిస్తామని ఆలయ అధికారులు పేర్కొన్నారు.

## అరకు ఉడెన్ బ్రిడ్జ్ సందర్శన వేళల్లో మార్పు

**అల్లూరి సీతారామరాజు జిల్లా డిసెంబర్ 28:** అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అరకు వ్యాలీలో ఇటీవల ప్రాధాన్యత సంతరించుకున్న పర్యాటక ఆకర్షణలలో ఉడెన్ బ్రిడ్జ్ (వుడెన్ బ్రిడ్జ్) ఒకటి. సుంకరమెట్ట సమీపంలో నిర్మించిన ఈ అందమైన ఉడెన్ బ్రిడ్జ్, పర్యాటకులకు ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించే అద్భుతమైన అవకాశాన్ని కల్పిస్తోంది. అయితే, పర్యాటకుల రద్దీ పెరగడం, ఘాట్ రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తడంతో అధికారులు సందర్శన వేళల్లో



మార్పులు చేశారు. ఇవాళ (డిసెంబర్ 28, 2025) నుంచి కొత్త నియమాలు అమల్లోకి వస్తున్నాయి.కొత్త సందర్శన వేళలు:ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకుమధ్యాహ్నం 11 నుంచి 3 గంటల వరకు బ్రిడ్జ్ సందర్శనకు అనుమతి ఉండదు. ఈ మార్పులు పర్యాటకుల సౌకర్యం, ట్రాఫిక్ నియంత్రణ కోసమేనని అధికారులు తెలిపారు. అరకు పర్యాటకులు ఈ కొత్త షెడ్యూల్‌ను గమనించి ప్లాన్ చేసుకోవాలని అధికారులు తెలియజేశారు

## వైసీపీ అధికారంలోకి రాగానే ఏపీ మెడికల్ కళాశాలలపై సిట్


**అమరావతి :** ఏపీలో వైసీపీ అధికారంలోకి రాగానే మెడికల్ కళాశాలలపీపీపీ విధానంపై సిట్ విచారణ వేయిస్తామని వైసీపీ నాయకుడు , మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మెడికల్ కళాశాలలను ప్రైవేట్‌పరం చేసి పేదలకు వైద్యం అందకుండా కూటమి ప్రభుత్వం కుట్రలు పన్నిందని ఆరోపించారు. పీపీపీ విధానంతో ఎవరూ కూడా బాగుపడలేదని స్పష్టం చేశారు. ప్రజల నుంచి , ప్రతి



పక్షాల నుంచి అభ్యంతరాలు తీసుకోకుండానే ఏకపక్షంగా నిర్లయాలు తీసుకోవడం విచారకరమన్నారు.పేదల పట్ల చంద్రబాబు విధానం మారడం లేదని దుయ్యబట్టారు. ఆసుపత్రులను ప్రైవేట్ పరం చేయదలుచుకుంటే వైఎస్ జగన్ హయాంలో మంజూరైన కళాశాలలను వదిలేసి కొత్తగా ప్రైవేట్‌లో కళాశాలలను మంజూరు చేయించుకోవాలని సూచించారు. అన్ని రంగాలను ప్రైవేట్‌పరం చేస్తే ఇక సీఎం పదవి ఎందుకని ప్రశ్నించారు. మెడికల్ కళాశాలలను ప్రైవేట్ వ్యక్తులు తీసుకోవడానికి ఎవరూ కూడా ముందుకు రావడం లేదని పేర్కొన్నారు.ఆదోని మెడికల్ కళాశాలను కిమ్స్ తీసుకుంటుందని చంద్రబాబు చేసిన ప్రకటనను కిమ్స్ యాజమాన్యం ఖండించిందని అన్నారు. అమరావతిలో వచ్చిన ప్రతి టెండర్‌లో చంద్రబాబుకు నాలుగుశాతం కమీషన్ ఇస్తున్నారని ఆరోపించారు. అమరావతిలో మాస్ దోపిడీకి పాల్పడుతున్నారని మండిపడ్డారు. మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అమరావతి రైతుల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు.

## తిరుమల వేంకటేశ్వర సన్నిధిలో పెరిగిన భక్తుల రద్దీ

**తిరుమల :** శ్రీనివాస గోవిందా..శ్రీ వేంకటేశ గోవిందా అంటూ తిరుమల దివ్యక్షేత్రంలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. నిన్న వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో 16 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు 10 గంటల్లో సర్వదర్శనం అవుతుం దని టీటీడీ అధికారులు వివరించారు.నిన్న కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వరస్వామిని 91,147 మంది భక్తులు దర్శించుకోగా29,400 మంది



తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల శ్రీవారి హుండీకి రూ.4.31 కోట్లు ఆదాయం వచ్చిందని తెలిపారు.

# వైసీపీకి బిగ్ షాక్ టీడీపీలోకి కీలక నేతలు

**ప్రకాశం, డిసెంబరు 27:** వైసీపీకి బిగ్ షాక్ తగిలింది. ప్రకాశం జిల్లాలోని వెలిగండ్ల మండల స్థాయిలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ పరిణామం జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. వైసీపీ నేతలు పార్టీ మారడం స్థానిక రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయంఎడుతున్నారు.టీడీపీలో చేరిన వైసీపీ నేతలు వీరే..వెలిగండ్ల మండలం నుంచి వైసీపీకి చెందిన పలువురు కీలక నేతలు టీడీపీ గూటికి చేరారు.వెలిగండ్ల మండల ఎంపీపీ రామన మహాలక్ష్మివైస్ ఎంపీపీ ఎర్రబోయిన భారతిసీపీ సీనియర్ నాయకుడు నాగూర్ యాదవ్ మాజీ జడ్పీటీసీ రామన తిరుపతిరెడ్డికోటాలపల్లి సర్పంచ్ భాస్కర్ రెడ్డివీరితో పాటు సుమారు 160 కుటుంబాలు టీడీపీలో చేరాయి.రాజకీయంగా ప్రాధాన్యత..ఈ నేతలంతా వైసీపీని వీడి టీడీపీలో చేరడం



రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ నేతలంతా మండల స్థాయిలో ప్రజల్లో మంచి గుర్తింపు కలిగిన వారిగా ఉన్నారు. ఈ చేరికల ప్రక్రియలో టీడీపీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా పసుపు కండువా కప్పి వీరిని టీడీపీలోకి సాదరంగా ఆహ్వానించారు.చేరికల వెనుక కారణాలువైసీపీ నుంచి టీడీపీలోకి నేతలు మారడానికి గల కారణాలపై పలు చర్చలు జరుగుతున్నాయి. కొద్దిరోజులుగా పార్టీలో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఫ్యాన్ పార్టీలో ఈ నేతలకు ప్రాధాన్యం ఇవ్వకపోవడంతోనే టీడీపీలోకి వెళ్లినట్లు తెలుస్తోంది.వైసీపీకి సవాల్ఎంపీపీ, వైస్ ఎంపీపీ వంటి పదవులు కలిగిన నేతలు వైసీపీ నుంచి టీడీపీలోకి వెళ్లడంతో రాబోయే ఎన్నికల నేపథ్యంలో ఈ మార్పులు మరింత ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఈ పరిణామం వైసీపీకి ఒక రాజకీయ సవాలుగా మారింది. వైసీపీకి చెందిన కీలక ప్రజాప్రతినిధులు, నాయకులు బయటకు రావడం పార్టీ అంతర్గత వ్యవస్థపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

## రేషన్ షాపుల్లో ఇకపై రూ.20కే కిలో గోధుమ పిండి

**గుంటూరు, డిసెంబరు 28:** కొత్త సంవత్సరం ప్రారంభ నెల, సంక్రాంతి పర్వదినం సందర్భంగా జనవరి నుంచి రేషన్ కార్డుదారులకు బియ్యం, పంచదార, జొన్నలతో పాటు గోధుమ పిండి(హోల్ వీట్ ఆటా) పంపిణీ చేసేందుకు ఏపీ పౌరసరఫరాల శాఖ ఏర్పాట్లు చేస్తోంది. బహిరంగ మార్కెట్లో హోల్ వీట్ ఆటా కిలో ధర రూ.40కి పైగా ఉంది. దీనిని సగం ధర రూ.20కే కిలో చొప్పున ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలకు సంబంధించి స్టాక్ కేటాయింపులు జరిగాయి. గుంటూరు జిల్లాలో గోధుమపిండి వినియోగం ఎక్కువగా ఉంటుంది. దీనిని పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం.. 2,68,709 కేజీల ప్యాకెట్లను సివిల్ సప్లైస్ గోదాములలో నిల్వ ఉంచుతోంది. అలాగే.. బాపట్ల జిల్లాకు 58,718 కేజీ ప్యాకెట్లు, పల్నాడు జిల్లాకు 1,19,677 ప్యాకెట్లను కేటాయించింది. గోధుమ పిండికి డీలర్ల నుంచి ముందుగానే నగదు చెల్లించుకుని సరఫరా చేసేందుకు సిద్ధమైంది. ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి గోధుమపిండి ప్యాకెట్లను నెలాఖరులోగా రేషన్ దుకాణాలకు సరఫరా చేస్తున్నారు. వచ్చే నెల ఒకటో తేదీ నుంచి డీలర్లు రేషన్ సరుకుల్లో




గోధుమ పిండి పంపిణీకి శ్రీకారం చుట్టనున్నారు. డీలర్లకు ఇచ్చే రూ.1 కమీషన్‌నూ రూ.20 ధరలోనే చేర్చారు. దీని వల్ల అదనంగా ఎలాంటి ఛార్జీలు వసూలు చేయరాదని రేషన్ డీలర్లకు పౌరసరఫరాల శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో కార్డుదారులు జనవరి నెల రేషన్ సరకుల కోసం డిపోలకు వెళ్లినప్పుడు డీలర్లను అడిగి బియ్యం, చక్కెర, జొన్నలు, గోధుమపిండి ప్యాకెట్ తీసుకోవచ్చని అధికార వర్గాలు తెలిపాయి.కార్డుదారులు వినియోగించుకోవాలి.ప్రభుత్వం సబ్సిడీలను భరించి కార్డుదారుల కోసం ప్రత్యేకంగా జొన్నలు, గోధుమ పిండి కొనుగోలు చేసింది. వీటిని కార్డుదారులు సొంతానికి వినియోగించుకోవాలి. ఆయా సరకులను ఇతరులకు అమ్మడం నేరం. కార్డు దారులు ఎవరైనా అమ్మినా, కొనుగోలు చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గుంటూరు డీఎస్ఓ కోమలి పద్మ హెచ్చరించారు.గత నెలలో జొన్నలు.గత నెలలో రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు ప్రభుత్వం బియ్యంతో పాటు జొన్నల పంపిణీని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇందుకోసం గుంటూరు జిల్లాకు 17,70,982 కిలోలు, పల్నాడుకు 18,99,399 కిలోలను కేటాయిస్తోంది. ఒక్కో కార్డుదారులు 3 కేజీల వరకు జొన్నల్ని తీసుకునే వెసులుబాటు కల్పించింది ప్రభుత్వం. అయితే.. అంతకు సమానంగా బియ్యం కోటాను తగ్గిస్తారు.

## విజయవాడ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

**విజయవాడ, డిసెంబరు 28 :** విజయవాడ నగర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పిలుపునిచ్చారు. (ఆదివారం) కేబీయన్ కళాశాల గోల్డెన్ జూబ్లీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్‌తో పాటు వేలాది మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడారు. కేబీయన్ కళాశాలకు ఒక చరిత్ర ఉందని తెలిపారు. ఎంతోమంది ఇక్కడ చదువుకుని దేశ విదేశాల్లో రాణిస్తున్నారని చెప్పుకొచ్చారు.అత్యున్నత స్థాయిలో అధికారులను, ప్రజాప్రతినిధులుగా మార్చిందని అన్నారు. ఎక్కడెక్కడో స్థిరపడిన



వారంతా వచ్చి నేడు సమావేశం కావడం ఆనందంగా ఉందని వివరించారు. వారంతా తమ విద్యార్థి జీవితంలో అనుభవాలను పంచుకోవడం వారికి సరికొత్త అనుభూతిని ఇస్తుందని తెలిపారు. మధ్యతరగతి వారికి ఉపయోగ కరంగా ఉండేలా వివిధ రకాల కోర్సులు అందుబాటులోకి తీసుకువచ్చారని అన్నారు. ఫీజులు కూడా పరిమితంగా వసూలు చేస్తూ మంచి విద్యను అందిస్తున్నారని వెల్లడించారు. విద్యా విధానంలో ఈ సంస్థ ఒక ఆణిముత్యమని ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

## టీడీపీ వైసీపీ ఏపీ రాజకీయాల్లో జంతుబలుల రచ్చ

**అమరావతి :** ఏపీ రాజకీయాల్లో జంతుబలుల రచ్చ మొదలైంది. వైసీపీ అధి, నేత జగన్ బర్త్‌డే నాడు వైసీపీ శ్రేణులు జంతుబలులు చేపట్టిన తీరుపై టీడీపీ తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యింది. ఇలాంటి వాటికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హోంమంత్రి హెచ్చరించారు. అయితే దీన్ని కూడా రాజకీయం చేయడం ఏంటని వైసీపీ కౌంటర్ ఎటాక్ మొదలుపెట్టింది. ఇదంతా డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగమే అని ఆరోపించింది.జగన్ పుట్టిన రోజు సందర్భంగా వైసీపీ నేతలు జంతుబలులు చేసి ఆ వీడి యోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంపై హోంమంత్రి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన నేర ఆలోచనలను పార్టీ శ్రేణులు కూడా అనుసరించేలా జగన్ ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఇలాంటి చర్యలు పాల్పడిన వారికి చట్టప్రకారం శిక్ష తప్పదన్నారు. హోంమంత్రి వ్యాఖ్యలపై వైసీపీ నేతలు మండిపడ్డారు. జగన్ పుట్టినరోజు వైసీపీ శ్రేణులు చేసిన జంతుబలులను టీడీపీ తప్పుబట్టడం సరికాదని అన్నారు. చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా టీడీపీ శ్రేణులు కూడా జంతుబలులు చేపట్టాయని.. గతంలో బాలకృష్ణ సినిమా రిలీజ్‌కు మేకతలలు వేలాడదీశారని కౌంటర్ ఇచ్చారు. వీటిపై హోంమంత్రి ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు.డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే వైసీపీపై నిందలు వేస్తున్నారని మాజీమంత్రి కన్నబాబు ఆరోపించారు. కూటమి చేసిన పాపాలకు రాజధాని రైతు



బలయ్యాడని అన్నారు. ఎదుటివారిపై బురద జల్లడం టీడీపీకి అలవాటే అని విమర్శించారు. మొత్తానికి జగన్ పుట్టినరోజున వైసీపీ శ్రేణులు చేసిన జంతుబలుల వ్యవహారం ఇప్పుడు అధికార, విపక్షాల మధ్య ఇది రాజకీయ రగడకు కారణమైంది. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరంగా కేసులు పెడతామని ప్రభుత్వం చెబుతుంటే.. ఇదే రకంగా వ్యవహరించిన మీ పార్టీ శ్రేణుల సంగతేంటని వైసీపీ ప్రశ్నిస్తోంది.

## సీఎం చంద్రబాబుకు సీపీఐ నేత రామకృష్ణ లేఖ

**అమరావతి, డిసెంబరు 28 :** మెడికల్ కాలేజీల పీపీపీ విధానాన్ని విరమించుకోవాలంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సీపీఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ (ఆదివారం) లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) పేరుతో ఏపీలో మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించే యోచనను విరమించుకోవాలని సూచించారు. మెడికల్ కళాశాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు ముఖ్యమంత్రి అత్యుత్సాహం చూపిస్తూ, మొండిగా వ్యవహరించడం సరికాదని పేర్కొన్నారు.ఏపీలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు, విద్యార్థి, యువజన సంఘాలు, ప్రజాసంఘాలు, మేధావులు అందరూ ముక్తకంఠంతో రాష్ట్ర ప్రభుత్వ పీపీపీ విధానాన్ని వ్యతిరేకిస్తున్నారని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ నిధులతో ఏర్పాటైన వైద్య కళాశాలలను పీపీపీ విధానంలో ప్రైవేటుకు అప్పగించడంతోపాటు, రెండేళ్ల పాటు సిబ్బందికి జీతాలు చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధమవటం తగదని అన్నారు. విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసుకునేందుకు మాత్రమే ప్రైవేటుకు అవకాశం కల్పించడం విచారకరమని తెలిపారు.కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న పీపీపీ విధానం ప్రభుత్వ, ప్రజల ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు దోచి పెట్టడమేనని విమర్శించారు. టెండర్లు వేసేందుకు కూడా ఎవరూ రాని పరిస్థితుల్లో... మంత్రి సత్యకుమార్ మాత్రం టెండర్లు వేసేందుకు ముందుకు





వస్తున్నారని అవాస్తవాలు ఎందుకు చెబుతున్నారని ప్రశ్నించారు. ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా వందలాది మందికి విద్యను అందించటం అభినందనీయమేనని అన్నారు. కానీ ప్రభుత్వ రంగంలోని వాటిని ప్రైవేటుకు అప్పగించి, ట్రస్టు ద్వారా మాత్రం కొందరికీ చదువులు చెప్పించి మిగిలిన వారిని గాలికి వదిలేయటం సబబేనా? అని నిలదీశారు. ఏపీలోని విద్య, వైద్య రంగాలను ప్రైవేటుకు అప్పగిస్తే పేద, సామాన్య, మధ్య తరగతి వర్గాలకు అవి అందుబాటులో ఎలా ఉంటాయి? అని రామకృష్ణ ప్రశ్నించారు.

సోమవారం,
డిసెంబర్ 29, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# గాడ్సే సపోర్టర్స్ నుంచి నేర్చుకోవాల్సిందేమీ లేదు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 28:**ఆర్ఎస్ఎస్, జన సంఘ్, బీజేపీలను కొనియాడుతూ శనివారం ఉదయం చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ యూటర్న్ తీసుకున్నారు. ప్రతీ సంస్థ క్రమశిక్షణా యుతంగా బలోపేతం కావాలనే కోణంలోనే తాను ఆ కామెంట్స్ చేశానని ఆయన ఆదివారం స్పష్టం చేశారు. నాథూరామ్ గాడ్సే మద్దతుదారుల నుంచి నేర్చుకోవాల్సింది ఏమీ లేదని దిగ్విజయ్ తేల్చిచెప్పారు. గత 50 ఏళ్లుగా కాంగ్రెస్‌లో ఉంటూ మతతత్వ శక్తులపై పోరాడుతున్న తాను, ఇకపైనా ఆర్ఎస్ఎస్ సైద్ధాంతిక భావజాలాన్ని వ్యతిరేకించి తీరుతానని వెల్లడించారు.ఆర్ఎస్ఎస్, జన సంఘ్‌ల బలమైన వ్యవస్థాగత నిర్మాణాన్ని మాత్రమే తాను ప్రశంసించానని ఆయన పేర్కొన్నారు. సైద్ధాంతికపరంగా సదా బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లకు వ్యతిరేకంగానే నిలబడతానన్నారు. ఆర్ఎస్ఎస్‌ను దిగ్విజయ్ సింగ్ కొనియాడటంపై కాంగ్రెస్ నేతల్లో భిన్న, విభిన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈనేపథ్యంలో తాజాగా ఆదివారం ఆయన తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారు. 'ఆర్ఎస్ఎస్‌లో క్రమశిక్షణకు ఉండే ప్రాముఖ్యత గురించి ఏమంటారు?' అని విలేకరులు ప్రశ్నించగా, 'నాథూరాం గాడ్సే లాంటి హంతకుల నుంచి నేర్చుకోవాల్సిన అవసరం లేదు' అని దిగ్విజయ్ బదులిచ్చారు.గాంధీజీ కాంగ్రెస్‌కు, గాడ్సే ఆర్ఎస్ఎస్ ఏం నేర్పగలదు ? : పవన్ ఖేడాదిగ్విజయ్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ మీడియా, ప్రచార విభాగం ఛైర్మన్ పవన్ ఖేడా ఆదివారం ఘాటుగా స్పందించారు. ఆయన కూడా ఆర్ఎస్ఎస్‌కు, నాథూరాం గాడ్సేతో లింకు పెడుతూ మాట్లాడారు. గాంధీజీ స్థాపించిన కాంగ్రెస్‌కు, గాడ్సే భావజాలంతో ఏర్పడిన ఆర్ఎస్ఎస్ ఏం నేర్పగలదు అని పవన్ ఖేడా ప్రశ్నించారు. ఆర్ఎస్ఎస్ నుంచి నేర్చుకోదగిన అంశమేదీ లేదన్నారు.దిగ్విజయ్ వ్యాఖ్యల్లో తప్పేమీ లేదు– కాంగ్రెస్ వ్యవస్థాగత బలోపేతం అత్యవసరం : థరూర్ దిగ్విజయ్ వ్యాఖ్యలకు కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాగత బలోపేతాన్ని ఆశిస్తూ దిగ్విజయ్ చేసిన వ్యాఖ్యల్లో తప్పేమీ లేదన్నారు. వాస్తవానికి కాంగ్రెస్‌ను వ్యవస్థాగతంగా బలోపేతం చేయాల్సిన అత్యవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ 140వ వ్యవస్థాపక దినోత్సవానికి థరూర్ హాజరయ్యారు. ఈసందర్భంగా విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన బదులిచ్చారు.'దిగ్విజయ్‌తో మాట్లాడారా ?'అని విలేకరులు ప్రశ్నించగా, 'దిగ్విజయ్, నేను మంచి స్నేహితులం. మేం మాట్లాడుకుంటూనే ఉంటాం. కాంగ్రెస్ వ్యవస్థాగతంగా బలోపేతం కావాల్సిన అవసరం ఉంది. అందులో సందేహమేం లేదు' అని థరూర్ చెప్పారు. 'ఈ వ్యవస్థాపక దినోత్సవం కాంగ్రెస్‌కు చాలా ముఖ్యమైంది. గత 140 ఏళ్ల కాంగ్రెస్ చరిత్ర నుంచి పార్టీ చాలా నేర్చుకోవచ్చు. పార్టీలో అంతర్గత క్రమశిక్షణకు అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాలి. సొంత అనుభవాల నుంచి నేర్చుకోవడంపై కాంగ్రెస్ ఫోకస్ పెట్టాలి' అని ఆయన పేర్కొన్నారు.నిజం అనే బాంబును దిగ్విజయ్ జారవిడిచారు : బీజేపీరాహుల్ గాంధీ నాయకత్వాన్ని బహిరంగంగా వ్యతిరేకిస్తూనే కాంగ్రెస్ నేత దిగ్విజయ్ సింగ్ అలాంటి వ్యాఖ్యలు చేసి ఉండొచ్చని బీజేపీ అధికార ప్రతినిధి సీఆర్ కేశవన్ అన్నారు. దిగ్విజయ్ జారవిడిచిన నిజం అనే షాకింగ్ బాంబుకు స్పందించే సత్తా రాహుల్‌గాంధీకి ఉందా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్‌ను ఒకే ఒక కుటుంబం నియంతృత్వంతో నడుపుతున్న తీరును దిగ్విజయ్ వ్యాఖ్యలు బట్టబయలు చేశాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం నిరంకుశంగా వ్యవహరిస్తున్న తీరు ఇప్పుడు అందరికీ తెలిసిపోయిందని విమర్శించారు. ఈమేరకు ఎక్స్ వేదికగా సీఆర్ కేశవన్ ట్వీట్ చేశారు.ఇంతకీ దిగ్విజయ్ చేసిన వ్యాఖ్యలేంటి ?శనివారం రోజు కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ ఎక్స్ వేదికగా సంచలన ట్వీట్ చేశారు. అందులో ఒక కీలకమైన ఫొటోను ఆయన బీజేపీ అగ్రనేత ఎల్‌కే అద్వాణీ వద్ద ప్రధాని మోదీ కూర్చొని ఉన్నారు. ఈ ఫొటోను తాను 'క్వోరా' అనే వెబ్‌సైట్ నుంచి సేకరించానని ట్వీట్‌లో దిగ్విజయ్ ప్రస్తావించారు. దీన్ని చూసి చాలా ప్రభావితం అయ్యానన్నారు. ఆర్ఎస్ఎస్ మూలాలు ఎంత బలంగా ఉంటాయో ఈ ఫొటోను బట్టి అర్థం చేసుకోవచ్చన్నారు. ముఖ్య నేతల పాదల చెంత కూర్చున్న ఒక ఆర్ఎస్ఎస్ స్వయం సేవకుడు, బీజేపీ సాధారణ కార్యకర్త రాష్ట్ర సీఎం, దేశ పీఎం అయ్యారని దిగ్విజయ్ కొనియాడారు. వ్యవస్థాగత బలం అంటే ఇదే అని ఆయన కితాబిచ్చారు.

# అత్యాచారం కేసులో బాధితురాలికి బెదిరింపులు

**మధ్యప్రదేశ్ :** మధ్యప్రదేశ్ కు చెందిన ఓ రాజకీయ నాయకుడిపై స్థానిక మహిళ అత్యాచార ఆరోపణలు చేయడం కలకలానికి దారి తీసింది. సత్నా జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానిక బీజేపీ కౌన్సిలర్ భర్త తనపై అఘాయిత్యానికి ఒడిగట్టి, వీడియోలో రికార్డు కూడా చేశాడని మహిళ ఆరోపించింది



రామ్‌పూర్ బాఘేలన్ నగర్ పరిషత్‌లో బీజేపీ కౌన్సిలర్‌గా ఉన్న మహిళ భర్త అశోక్ సింగ్ బాధిత మహిళను బెదిరిస్తున్నట్టు ఉన్న వీడియో ప్రస్తుతం తెగ వైరల్ అవుతోంది. అతడి బెదిరింపులను రికార్డు చేసిన నెట్టింట పెడతానని బాధితురాలు హెచ్చరించగా అశోక్ సింగ్ లక్ష్య పెట్టలేదు. 'నాకేమీ అవుతుంది? ఏమీ కాదు. ఎవరికైనా ఫిర్యాదు చేసుకో. నాకేమీ జరగదు' అంటూ బాధితురాలిపై బెదిరింపులకు దిగినట్టు వీడియోలో రికార్డయ్యింది. ఆ సమయంలో మహిళ రోదిస్తున్న వైనం కూడా వీడియోలో వినిపించింది.సోమవారం బాధితురాలు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసింది. ఆరు నెలల క్రితం అశోక్ సింగ్ తనపై అఘాయిత్యానికి పాల్పడ్డాడని ఫిర్యాదులో పేర్కొంది. తన భద్రత, కుటుంబ భద్రత కోసం ఇంతకాలం మౌనంగా ఉండిపోవాల్సి వచ్చిందని తెలిపింది. ఘటన రోజు అశోక్ సింగ్ తన ఇంట్లోకి వచ్చి కత్తితో బెదిరించి దారుణానికి ఒడిగట్టాడని చెప్పింది. వీడియోలో రికార్డు కూడా చేశాడని ఫిర్యాదు చేసింది. ఈ ఘటన గురించి ఎవరికైనా చెబితే తన కుటుంబాన్ని అంతమొందిస్తానని బెదిరించాడని కూడా పేర్కొంది. డిసెంబర్ 20న మరోసారి తనను వేధించాడని పేర్కొంది. చెప్పినట్టు చేయకపోతే తన వీడియోను బయట పెడతానని బెదిరించాడని ఆవేదన వ్యక్తం చేసింది. అశోక్ సింగ్‌కు నేర చరిత్ర ఉందని, గతంలో ఒకసారి జిల్లా నుంచి బహిష్కరణకు కూడా గురయ్యాడని తెలిపింది. నిత్యం తన షాపునకు వచ్చి బెదిరింపులకు దిగుతాడని చెప్పింది. భీతావహం సృష్టిస్తున్నాడని తెలిపింది. ఐదు రోజుల క్రితమే ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదని కూడా పేర్కొంది. కాగా, ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించామని పోలీసులు తెలిపారు.

# భారత్‌లోకి ఉస్మాన్ హాదీ హత్య కేసు అనుమానితులు

**బంగ్లాదేశ్ :** బంగ్లాదేశ్‌లో ఇటీవల హింసకు కారణమైన రాజకీయ కార్యకర్త ఉస్మాన్ హాదీ హత్య కేసులోని ఇద్దరు ప్రధాన అనుమానితులు భారత్‌కు పారిపోయారని ఢాకా పోలీసులు ఆరోపించారు. మేఘాలయా రాష్ట్ర సరిహద్దుల మీదుగా భారత్ లోకి పారిపోయినట్లు వెల్లడించారు. స్థానికుల సాయంతో నిందితులు ఫైసల్ కరీమ్ మసూద్, అలంఘీర్ షేక్‌లు హల్వాఘాట్ ద్వారా భారత్‌లోకి చొరబడ్డట్లు వివరించారు. అనంతరం వారిని పూర్తి, సామీ అనే ఇద్దరు భారతీయులు టాక్సీలో మేఘాలయాలోని టురాసిటీకి చేర్చారని తమకు నిఘా వర్గాల సమాచారం అందిందన్నారు. నిందితులకు సాయం చేసిన ఆ ఇద్దరు భారతీయులు గతంలో భారత పోలీసుల అదుపులో ఉండేవారని తమకు తెలిసిందన్నారు. నిందితులను అరెస్టు చేసి తమకు అప్పగించాలని భారత అధికారులతో అన్ని విధాలా సంప్రదింపులు జరుపుతున్నామని ఢాకా పోలీసులు తెలిపారు. అయితే, వీరిద్దరు ఎప్పుడు భారత్?కు పారిపోయారనే విషయాన్ని పోలీసులు దాటవేశారు. అటు భారత అధికారులు సైతం ఈ విషయంపై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు.హాదీ హత్యకు పాల్పడిన నిందితులు ఫైసల్ కరీమ్ మసూద్, అలంఘీర్ షేక్‌లు స్థానికుల సాయంతో మేఘాలయలోని హల్వాఘాట్ ద్వారా భారత్‌లోకి చొరబడ్డారు. మాకు అందిన నిఘా వర్గాల సమాచారం భారత్?లోకి ప్రవేశించిన వీరికి పూర్తి అనే వ్యక్తి సాయం చేశాడు. ఆ తర్వాత సామీ అనే వ్యక్తి టాక్సీలో



మేఘాలయాలోని టురాసిటీకి చేర్చారు. నిందితులకు సాయం చేసిన ఆ ఇద్దరు భారతీయులు గతంలో భారత పోలీసుల అదుపులో ఉండేవారు. నిందితులను అరెస్టు చేసి తమకు అప్పగించాలని భారత అధికారులతో అన్ని విధాలా సంప్రదింపులు జరుపుతున్నాం.

**– ఎస్ఎన్ నజ్రుల్ ఇస్లాం, ఢాకా అదనపు కమిషనర్**

బంగ్లాలో షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోవడంలో హాదీ కీలక పాత్ర పోషించారు. భారత వ్యతిరేకి అయిన హాదీ, ఝల్‌కాతీ జిల్లాలో 1994లో జన్మించాడు. చిన్ననాటి నుంచే ఉద్యమ భావజాలంతో ఉండే ఉస్మాన్, విద్యార్థి నాయకుడిగా ఇంక్విలాబ్ మంచ్ రాజకీయ సంస్థలో కన్వీనర్‌గా కీలక బాధ్యతలు చేపట్టాడు. వచ్చే ఏడాది బంగ్లా ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధయ్యారు. ఈ నేపథ్యంలో డిసెంబర్ 12న దుండగులు కాల్పులు జరిపారు. హాదీ ఆటోలో వెళ్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు బైక్‌పై వచ్చి అతి సమీపం నుంచి అతడిపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన హాదీని ఢాకా మెడికల్ కాలేజీ ఆసుపత్రికి, పరిస్థితి విషమించడంతో అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం సింగపూర్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ హాదీ ప్రాణాలు విడిచాడు. దీంతో బంగ్లాదేశ్?లో మరోసారి భారత వ్యతిరేక ఆందోళనలు తీవ్రమయ్యాయి. మైమన్‌సింగ్‌లో హిందూ యువకుడు దీపూ చంద్రదాస్‌ను దారుణంగా దుండగులు హత్యచేశారు. అంతకు ముందు యువనేత ఉస్మాన్ హాదీ హత్యపై అతడి సోదరుడు ప్రభుత్వంలోని కీలక వ్యక్తుల హస్తం ఉన్నట్లు తీవ్ర ఆరోపణలు చేశారు. "ఉస్మాన్ హాదీని మీరే (యూనస్ ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ) చంపేశారు. దీనిని ఉపయోగించుకొని వచ్చే ఏడాది జరగాల్సిన ఎన్నికలు రద్దు చేయాలని చూస్తున్నారు. నా సోదరుడి హత్యపై వేగంగా దర్యాప్తు జరిపి హంతకులను పట్టుకోవాలి. హాదీకి న్యాయం జరగకపోతే, మీరు కూడా ఏదో ఒకరోజు బంగ్లాదేశ్‌ను వీడి పారిపోవాల్సిన పరిస్థితి వస్తుంది జాగ్రత్త!" అని ఉస్మాన్ హాదీ సోదరుడు ఒమర్ హెచ్చరించాడు.

# 140 ఘనంగా కాంగ్రెస్ 140వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**న్యూఢిల్లీ, డిసెంబర్ 28:** భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఇవాళ (డిసెంబర్ 28)న ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ఘనంగా జరుపుకుంది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.జెండా ఆవిష్కరణ తర్వాత పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన ఖర్గే.. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో దేశంలో అనేక చరిత్రాత్మక మార్పులు వచ్చాయని, గ్రీన్ రివల్యూషన్, వైట్ రివల్యూషన్ వంటి కార్యక్రమాలతో దేశాన్ని మార్చామని చెప్పుకొచ్చారు.'కాంగ్రెస్ పని అయిపోయిందని విమర్శిస్తున్నారు. మా శక్తి తగ్గింది కావచ్చు.. కానీ పోరాటం ఆగలేదు' అంటూ ఖర్గే స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వం కాంగ్రెస్ హయాంలో స్థాపించిన సంస్థలను నిర్వీర్యం చేస్తోందని, ప్రజల అధికారాలను ఆర్ఎస్ఎస్ లాక్కోవడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు.కాంగ్రెస్ ఎప్పుడూ మతం పేరుతో ఓట్లు అడగలేదని, ప్రజలను ఐక్యం చేస్తుందని.. అయితే బీజేపీ విడదీస్తోందని విమర్శించారు. 'ఎన్నికల గురించి కాదు.. దేశం కోసమే మా పోరాటం' అంటూ ఖర్గే వెల్లడించారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు వివిధ రాష్ట్రాల్లో ఈ వేడుకలను జరుపుకుంటున్నాయి.

# 2025లో సుప్రీంకోర్టు కీలక తీర్పులు న్యాయ వ్యవస్థలో సంచలనాలు ఇవే

**న్యూఢిల్లీ:** ఒకవైపు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై చెప్పు విసిరిన ఘటన, మరోవైపు ఒక సిట్టింగ్ జడ్జి నివాసంలో నోట్ల కట్టల గుర్తింపు, ఇంకోవైపు కీలక రాజకీయ, సామాజిక తీర్పులు, వెరసి 2025వ సంవత్సరం భారత న్యాయవ్యవస్థలో ప్రత్యేకంగా నిలిచి పోయింది. గవర్నర్లు, రాష్ట్రపతి అధికారాల నుంచి వక్ఫ్ చట్టం వరకు, న్యాయమూర్తుల ఆస్తుల వెల్లడి నుంచి డిజిటల్ నేరాల కట్టడి వరకు సుప్రీంకోర్టు వెలువరించిన చరిత్రాత్మక తీర్పులు, ఈ ఏడాది జరిగిన సంచలన పరిణామాలపై 'ఈటీవీ భారత్' అందిస్తున్న 'ఇయర్ ఎండర్–2025' మీకోసం.ఈఏడాది ముగ్గురు సీజేఐలు భారత సుప్రీంకోర్టు చరిత్రలో 2025 ఒక అసాధారణమైన సంవత్సరంగా నిలిచిపోయింది. సాధారణంగా ఒక ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) కనీసం ఏడాది నుంచి రెండేళ్ల వరకు పదవిలో కొనసాగుతారు. కానీ 2025లో మాత్రం ఒకే ఏడాదిలో ముగ్గురు ప్రధాన న్యాయమూర్తులు సీజేఐగా బాధ్యతలు నిర్వహించారు.జస్టిస్ సంజీవ్ ఖన్నా సీజేఐగా 13 మే 2025న పదవీ విరమణ చేశారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా తర్వాత జస్టిస్




గవాయ్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. జస్టిస్ గవాయ్ ఈ ఏడాది 23న పదవీవిరమణ పొందారు. జస్టిస్ గవాయ్ తర్వాత జస్టిస్ సూర్యకాంత్ సీజేఐగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రస్తుతం ఆయన సీజేఐగా కొనసాగుతున్నారు. జస్టిస్ ఖన్నా, జస్టిస్ గవాయ్ తాము రిటైర్మెంట్ తర్వాత ఎటువంటి ప్రభుత్వ పదవులను తీసుకోబోమని ప్రకటించి న్యాయవ్యవస్థ స్వతంత్రతను చాటారు. అలాగే న్యాయవ్యవస్థలో పారదర్శకత కోసం తమ ఆస్తుల వివరాలను బహిరంగంగా వెబ్‌సైట్‌లో ఉంచడం మొదలు పెట్టారు.న్యాయమూర్తి నివాసంలో నగదు కలకలందిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో జరిగిన ఈ ఘటన న్యాయవ్యవస్థలో పెను సంచలనాన్ని సృష్టించింది. మార్చి 14న హోలీ రోజున ఢిల్లీలోని జస్టిస్ వర్మ బంగ్లాలో అగ్నిప్రమాదం సంభవించింది. మంటలను ఆర్పేందుకు వచ్చిన ఫైర్ సిబ్బంది, పోలీసులు అక్కడ నిల్వ ఉంచిన భారీ ఎత్తున కాలిన నోట్ల కట్టలను గుర్తించారు. అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా ఈ ఉదంతాన్ని తీవ్రంగా పరిగణించారు. న్యాయవ్యవస్థలో పారదర్శకత కోసం, ఆ నగదుకు సంబంధించిన ఫొటోలను సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయడం విశేషం.

# పార్టీ బలోపేతాన్ని నేనూ కోరుకుంటున్నా



**న్యూఢిల్లీ:** బీజేపీ–ఆరెస్సెస్ లకు ఉన్న సంస్థాగత బలాన్ని మెచ్చుకుంటూ.. కాంగ్రెస్ శక్తిమంతం కావాల్సి ఉందని అభిప్రాయపడుతూ.. సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఆయన వ్యాఖ్యలను సొంత పార్టీ నేతలైన కాంగ్రెస్ పార్టీ నేతలు తప్పుపడుతున్నారు. ఈ నేపథ్యంలో దిగ్విజయ్ వ్యాఖ్యలకు కాంగ్రెస్ పార్టీకి చెందిన మరో నేత శశిథరూర్ మద్దతు పలికారు.కాంగ్రెస్ పార్టీ 140వ వ్యవస్థాపక దినోత్సవం జరుపుకుంటున్న నేపథ్యంలో థరూర్ వ్యాఖ్యలు ఆ పార్టీ వర్గాల్లో చర్చకు దారితీశాయి. దిగ్విజయ్ వ్యాఖ్యలను విలేకరులు ప్రస్తావించగా.. కావాలని తాను కూడా కోరుకుంటున్నట్లు థరూర్ తెలిపారు. దీనిపై ఎలాంటి చర్చ అవసరం లేదన్నారు. ఏ పార్టీలో అయినా క్రమశిక్షణ అవసమన్నారు. నేడు పార్టీకి చాలా ముఖ్యమైన రోజని, మనకు 140 ఏళ్ల చరిత్ర ఉందని, పార్టీ నుంచి మనం ఎంతో నేర్చుకోవచ్చని చెప్పారు.కాగా శనివారం ప్రధాని మోదీకి చెందిన పాత ఫొటోను దిగ్విజయ్ సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఆరెస్సెస్‌లో సామాన్య కార్యకర్త నుంచి ప్రధానిగా మోదీ ఎదిగిన విధానాన్ని ఆయన కొనియాడారు. ఇది బీజేపీ–ఆరెస్సెస్‌కు ఉన్న సంస్థాగతమైన శక్తి అని అభివర్ణించారు. ఈ పోస్టుపై తర్వాత ఆయన మాట్లాడుతూ.. బీజేపీ–ఆరెస్సెస్‌కు తాను వ్యతిరేకి నన్నారు. కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు.

# ఆపరేషన్ సిందూర్ సమయంలో బంకర్‌లోకి వెళ్లి దాక్కోమన్నారు

**పాకిస్తాన్ :** ఈ ఏడాది ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌పై భారతదేశం ఆపరేషన్ సిందూర్ పేరుతో దాడికి దిగిన సంగతి తెలిసిందే. ఆపరేషన్ సిందూర్ పాక్ నాయకత్వానికి తీవ్ర ఆందోళన కలిగించిందనే విషయం తాజాగా బయటకు వచ్చింది. మే నెలలో జరిగిన ఆపరేషన్ సిందూర్ గురించి పాక్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ తాజాగా మాట్లాడారు. శనివారం జరిగిన ఒక బహిరంగ కార్యక్రమంలో జర్దారీ మాట్లాడారు.భారత్ ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన నేపథ్యంలో బంకర్‌లోకి వెళ్లి దాక్కోవాలని సైన్యం తనకు సూచించిన మాట వాస్తవమేనని జర్దారీ అంగీకరించారు. 'ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ దాడులు చేస్తోంది. యుద్ధం ప్రారంభమైంది. బంకర్‌లోకి వెళదాం అని మిలిటరీ సెక్రటరీ నా దగ్గరకు వచ్చి చెప్పారు' అని జర్దారీ బహిరంగ సభలో మాట్లాడుతూ వెల్లడించారు. అయితే మిలిటరీ సెక్రటరీ సలహాను తాను తిరస్కరించానని జర్దారీ తెలిపారు .మే 7వ తేదీ తెల్లవారుజామున పాకిస్తాన్ సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని భారతదేశం ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించింది . పాకిస్థాన్ , పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేసి వాటిని



ధ్వంసం చేసింది. ఆ తర్వాత తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. సరిహద్దులో పాక్ కాల్పులను తీవ్రతరం చేసింది. భారతదేశం నియంత్రణ రేఖ వెంబడి గట్టిగా ప్రతిస్పందించింది. ఈసారి బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు ఎలా జరగబోతున్నాయి ? అనే దానిపై ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ప్రధాన చర్చ నడుస్తోంది. అయితే, గత కొన్ని నెలల్లో జరిగిన పలు ఘటనలను నిశితంగా పరిశీలిస్తే, ఈసారి కూడా రక్తపాతం జరిగే అవకాశాల్ని తోసిపుచ్చలేం అనిపిస్తోంది. ఈ ఏడాది (2025) చివరి రెండు నెలల్లో (నవంబర్, డిసెంబర్) రాజకీయ ప్రతీకార చర్యలకు ఐదుగురి ప్రాణాలు బలయ్యాయి. దక్షిణ 24 పరగణాలలోని జాయ్‌నగర్‌లో ఉన్న మహిష్మరి ప్రాంతంలో నవంబర్ 6న రాత్రి టీఎంసీ కార్యకర్త జయంత మండల్‌ను నరికి చంపారు. ముర్షిదాబాద్‌లోని బహరంపూర్‌లో నవంబర్ 28న హయతుల్లా షేక్ అనే టీఎంసీ కార్యకర్తను హత్య చేశారు. ఇది కాంగ్రెస్ కార్యకర్తల పనే అని హయతుల్లా బావమరిది ఐజుద్దీన్ ఆరోపించాడు.డిసెంబరు 5న బీర్భూమ్ జిల్లా పాటిసర గ్రామానికి చెందిన టీఎంసీ బూత్ అధ్యక్షుడు రాజ్‌బిహారి సర్దార్ అలియాస్ దోడాన్ (50)ను హత్య చేశారు. అయితే ఈ వ్యవహారంలో నలుగురు టీఎంసీ కార్యకర్తలే నిందితులు. టీఎంసీలో జరిగిన ఆధిపత్య పోరే ఈ హత్యకు కారణమని అంటున్నారు. బీర్భూమ్ జిల్లా ధోల్తేకూరి గ్రామానికి చెందిన టీఎంసీ కార్యకర్త 50 ఏళ్ల మదన్ లోహార్ కొన్ని రోజుల పాటు కనిపించకుండా పోయాడు. అయితే ఆ ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది.

# ఎన్నికల్లో గ్యాంగ్‌స్టర్ నామినేషన్

**మహారాష్ట్ర:** ముఖం కనిపించకుండా నల్లని వస్త్రాన్ని కప్పి.. చేతులనూ తాళ్లతో కట్టేసి అతడిని పోలీసులు సినీఫక్కీలో తీసుకొచ్చారు. ఆ తరువాత అతడు దర్జాగా స్థానిక సంస్థల ఎన్నికల్లో నిలిచేందుకు నామినేషన్ దాఖలు చేశాడు. ఈ నాటకీయ ఘటన మహారాష్ట్రలోని పుణెలో చోటుచేసుకుంది. ఓ హత్య కేసులో నిందితుడిగా ఉన్న గ్యాంగ్‌స్టర్ బంధు అండేకర్ తాజాగా ఇలా నామినేషన్ దాఖలు చేశాడు ఆయుష్ కోమ్కర్ అనే వ్యక్తి హత్య కేసులో బంధు అలియాస్ సూర్యకాంత్ రాణోజీ అండేకర్ నిందితుడిగా ఉన్నారు. సెప్టెంబర్ 5న ఆయుష్ నానా పేట్ ప్రాంతంలో హత్యకు గురయ్యాడు. అతడిపై కాల్పులు జరపడంతో మృతి చెందాడు. ఆయుష్ కోమ్కర్ తండ్రి పేరు గణేశ్ కోమ్కర్. బంధు అండేకర్ తనయుడు వనరాజ్ అండేకర్ హత్య కేసులో ఆయన నిందితుడిగా ఉన్నారు. వనరాజ్ గతంలో ఎన్సీపీ తరపున కార్పొరేటర్‌గా ఉన్నారు. ప్రస్తుతం బంధు జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. ఇదే కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బంధు అండేకర్ సోదరి సోనాలీ అండేకర్, మరో బంధువు లక్ష్మీ అండేకర్ కూడా నామినేషన్లు దాఖలు చేశారు.

# ముక్కోటి ఏకాదశికి పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు

- నిఘా నేత్రాలతో నిరంతర పర్యవేక్షణ
- 200 మంది పోలీసులతో భద్రత :సీఐ రాంనరసింహారెడ్డి



**ధర్మపురి డిసెంబర్ 28**
ప్రాచీన పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ఈ నెల 30న నిర్వహించనున్న ముక్కోటి ఏకాదశి ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యం లో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు సీఐ రాం నరసింహారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, ముక్కోటి ఏకాదశి సందర్భంగా ధర్మపురి పుణ్యక్షేత్రా నికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశమున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, డీఎస్పీ రఘుచందర్ నేతృత్వంలో భద్రతా ఏర్పాట్లు చేపట్టామని చెప్పారు. సీఐ రాం నరసింహ రెడ్డి పర్య వేక్షణలో ఎస్సై మహేష్ తో పాటు సుమారు 200 మంది పోలీసు సిబ్బందిని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.ప్రధాన ఆలయం, భక్తుల క్యూలైన్లు, వాహనాల పార్కింగ్ ప్రాంతాలు, గోదావరి నది ఘాట్లు, బస్టాండ్ పరిసరాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగి స్తూ,భద్రతా పరిస్థితిని ఎప్పటి కప్పుడు సమీక్షిస్తామని పేర్కొన్నా రు.భక్తులందరూ పోలీసులకు సహకరించి, క్రమశిక్షణ పాటిస్తూ స్వామివారి దర్శనం చేసుకోవాలని సీఐ రాం నరసింహారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఐబొమ్మ కేసులో కీలక పరిణామం - అసలు రవి ఎవరో తెలియదని చెప్పిన ప్రహ్లాద్?




**హైదరాబాద్:** ఐబొమ్మ నిర్వాహకుడు ఇమంది రవి కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రహ్లాద్? అనే వ్యక్తి డాక్యుమెంట్లు ఇమంది రవి అపహరించినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రహ్లాద్ వెల్లేల పేరిట పాన్, డ్రైవింగ్ లైసెన్స్‌ను రవి తీసుకున్నాడు. ప్రహ్లాద్? తన రూమ్‌మేట్ అని గతంలో పోలీసులకు అరెస్ట్ అయినా ఐబొమ్మ నిర్వాహకుడు చెప్పాడు. బెంగళూరు నుంచి ప్రహ్లాద్‌ను పిలిపించి పోలీసులు విచారించారు. కస్టడీలో ఉన్న ఇమంది రవి ఎదుటే ప్రహ్లాద్‌ను పోలీసులు విచారించారు.'అసలు తను ఎవరో తనకు తెలియదు. తన పేరుతో రవి పాన్, లైసెన్స్ తీసుకున్నట్లు తెలిసి షాక్?కు గురయ్యాను. అని ప్రహ్లాద్ పోలీసులు విచారణలో తెలిపినట్లు సమాచారం. ప్రస్తుతం బెంగళూరులో ప్రహ్లాద్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. దీంతో ప్రహ్లాద్? డాక్యుమెంట్లు రవి అపహరించినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రేపటితో ఐబొమ్మ నిర్వాహకుడి కస్టడీ ముగియనుంది.మూడోసారి కస్టడీలో ఐబొమ్మ రవి : రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన సినిమా పైరసీ వ్యవహారం కేసులో ఐబొమ్మ నిర్వాహకుడు ఇమంది రవిని సైబర్? క్రైమ్? పోలీసులు మూడోసారి కస్టడీకి తీసుకున్న విషయం తెలిసిందే. మూడు కేసుల్లో నాలుగు రోజుల చొప్పున 12 రోజుల పాటు విచారించేందుకు నాంపల్లి కోర్టు అనుమతి ఇవ్వగా, రేపటితో విచారణ ముగియనుంది. చంచల్?గూడ జైలులో ఉన్న రవిని సైబర్ క్రైమ్ పోలీసులు తమ కస్టడీలోకి తీసుకుని విచారించారు. ఈ విచారణలో ప్రహ్లాద్‌ను కూడా ఇమంది రవి ముందు ఉంచి విచారించారు. తొలి రోజు విచారణలో ప్రసాద్, ప్రహ్లాద్ అనే ఇద్దరి పేర్లు కీలకంగా మారాయి. దీంతో బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న ప్రహ్లాద్?ను ఇక్కడి రప్పించి విచారణ చేపట్టారు.ఈ విచారణ పోలీసులను ఆయోమయంలో పడేసింది. ముందుగా ఏపీలోని విశాఖపట్నానికి చెందిన ప్రసాద్? అనే వ్యక్తి రవికి పదో తరగతి స్నేహితుడని తెలియడంతో ఇటీవల ప్రసాద్?ను పోలీసులు విచారించారు. అనంతరం అతడి వాంగ్మూలం రికార్డు చేసుకున్నారు. తొలిసారి రవిని ప్రశ్నించినప్పుడు ప్రహ్లాద్ హైదరాబాద్‌లోని అమీర్?పేటలో కోచింగ్ తీసుకునే సందర్భంలో పరిచయం అయ్యాడని చెప్పగా, రెండోసారి విచారణలో ఆయన ఎవరో తనకు తెలియదని సమాధానం దాటవేశాడు. ప్రహ్లాద్ పేరుతోనే ఐబొమ్మ రవి ఆధార్ పాన్?కార్డు, డ్రైవింగ్? లైసెన్సుతో పాటు కరీబియన్ దీవుల్లోని సెయింట్ కిట్స్ అండ్ నేవిస్ దేశ పౌరసత్వాన్ని తీసుకున్నట్లు విచారణలో తేలింది. సినిమా పైరసీ వెబ్‌సైట్ ఐబొమ్మను అతడి పేరుతోనే రిజిస్టర్? చేయించాడు.తాను అప్‌లోడ్ చేసిన సినిమాలన్నీ దాదాపు టెలిగ్రామ్ నుంచి తీసుకున్నవేనని పోలీసుల విచారణలో ఇమంది రవి స్పష్టం చేశాడు. మరికొన్ని సినిమాలు బయటి వ్యక్తుల నుంచి కొనుగోలు చేసినట్లుగా చెప్పాడు. మరో వెబ్‌సైట్‌కు బలపం పేరు పెట్టాలని అనుకున్నానని, అది డొమైన్‌లో సాంకేతిక సమస్యతో 'ఎల్' అక్షరం తీసి బప్పంగా మార్చినట్లు చెప్పాడు. కేసు తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పోలీసులు నిందితుడి నుంచి కీలక వివరాలు సేకరిస్తున్నారు.అసలేంటీ ఈ ఐబొమ్మ కేసు : కొత్తగా విడుదలైన సినిమాలు, వెబ్? సిరీస్?లను అక్రమంగా పైరసీ చేసి, ఐబొమ్మ వెబ్?సైట్?లో పెట్టారనేది ఇక్కడ ప్రధాన ఆరోపణ. దీనివల్ల సినీ రంగానికి తీవ్ర నష్టం వాటిల్లిందని చలనచిత్ర రంగ ప్రముఖులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలోనే ఏపీలోని విశాఖపట్నానికి చెందిన రవిని అరెస్టు చేశారు. అతడి నుంచి పలు హార్డ్? డిస్క్?లు సహా, ల్యాప్?టాప్?లను స్వాధీనం చేసుకున్నారు. 21 వేల సినిమాలు ఇమంది రవి హార్డ్ డిస్క్‌లో ఉన్నట్లుగా వెల్లడించారు. 1972లో విడుదలైన గాడ్?ఫాదర్? నుంచి మొన్న వచ్చిన ఓజీ సినిమా వరకు అందులో ఉన్నాయి. రూ.20 కోట్ల సంపాదించాడు.

# ధర్మపురిలో కాంగ్రెస్ శ్రేణులతో మహా ర్యాలీ

- ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ
- సర్పంచుల విజయమే కాంగ్రెస్ బలం
- కాంగ్రెస్ సర్పంచ్ లకు సన్మానం
- మంత్రి అడ్లూరి.లక్ష్మణ్












**ధర్మపురి డిసెంబర్28**
ధర్మపురి పట్టణంలోని శ్రీలక్ష్మీన రసింహ గార్డెన్స్‌లో నియోజకవర్గ పరిధిలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లకు ఘన సన్మాన కార్యక్రమం, ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ,డీసీసీ అధ్యక్షుడు నందయ్య, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా పటేల్ విగ్రహం వద్ద నుంచి భారీ ర్యాలీగా బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు నంది చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఫంక్షన్ హాల్‌కు చేరుకున్నారు.ఈ సంద ర్భంగామంత్రి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 70 శాతం పైగా సర్పంచ్ స్థానాలను గెలుచుకొని ప్రజల విశ్వాసాన్ని మరోసారి సొంతం చేసుకుందని తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బలంగా అండగా నిలిచారని పేర్కొన్నారు.స్థానిక ఎన్నికల తర్వాత రాజకీ యంగా ఉనికే కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు అసహనంతో,విచక్షణ రాహి త్యంగా మాట్లాడుతున్నారని విమర్శించారు.ముఖ్యంగా కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లా డాలని హెచ్చరిస్తూ,కాంగ్రెస్ నాయ కులు నిజాలు మాట్లాడితే తట్టుకు నే స్థితిలో బీఆర్ఎస్ లేదని ఘాటు గా వ్యాఖ్యానించారు.పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమిని ముందే అంచ నా వేసిన బీఆర్ఎస్ నాయకత్వం, పోలింగ్ రోజు బీజేపీకి పరోక్షంగా మద్దతు ఇచ్చిందని ఆరోపించారు. ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని స్పష్టం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను కాళేశ్వరం ప్రాజెక్టుకు మళ్లించడం ద్వారా దళిత, గిరిజన వర్గాలకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. ఈ నిధుల మళ్లింపుపై త్వరలోనే సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసు కుంటామని మంత్రి స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తు న్న సంక్షేమ పథకాలు గ్రామీణ అభివృద్ధికి బలంగా దోహదప డుతున్నాయని,సర్పంచ్‌లు ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సర్పంచ్‌ల విజయమే కాంగ్రెస్ పార్టీ బలానికి నిదర్శనమని, రాబోయే ఎన్నికల్లో మరింత ఘన విజయా లు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.


# ముక్కోటి ఏకాదశికి ముస్తాబైన ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ క్షేత్రం

-భారీగా తరలి రానున్న భక్తులు





శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి మహాస్వాముల వారు







**ధర్మపురి, డిసెంబర్ 28**
ప్రముఖ పుణ్యక్షేత్రం సుప్రసిద్ధ హరిహర క్షేత్రం ధర్మపురి శ్రీలక్ష్మి నరసింహా స్వామి దేవస్థానంలో ఈనెల 30 న నిర్వహించే ముక్కో టి ఏకాదశి వైకుంఠ ద్వార దర్శన ఏర్పాట్లు చేస్తున్నామని,ఈ వైకుంఠ ఏకాదశి రోజున వైకుంఠ ద్వార దర్శనం వచ్చే ఫలం గురించి పురాణాల్లో ప్రత్యేకంగా చెప్పబ డింది.రాక్షసుల హింసలు భరించలేక ఇంద్రాది దేవతలు బ్రహ్మ దగ్గరికి వెళ్లి తమ బాధలు చెప్పుకోగా బ్రహ్మ వారిని ఓదార్చి ధనుర్మాసం శుక్లపక్ష ఏకాదశి ప్రభాత కాలంలో వైకుంఠ ఉత్తర ద్వారం ద్వారా తేజోమూర్తి యైన స్వామిని దర్శించుకున్న వారికి కోటి యజ్ఞాలు చేసిన ఫలితం లభిస్తుందని ప్రతీతి. ముక్కోటి ఏకాదశి రోజున ఉదయం మూడు గంటలకు లక్ష్మీ సమేత యోగ, ఉగ్ర నరసింహ, శ్రీ వేంకటేశ్వర స్వామి మూల విరాట్ల కి అభిషేకాలు నిర్వహిస్తామ ని దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల. శ్రీనివాస్ తెలిపారు. ఈ సందరరేగా ఈఓ మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి ప్రాత కాలమున నాలుగు గంటలకు వైకుంఠ ద్వార పుష్ప వేదికపై ఆసీనులై ఉన్న ముప్పురు స్వాములకు, ప్రత్యేక పూజలు సహస్రనామార్చనలు నివేదనలు సప్తహారతుల సమ ర్పణ మంత్రపుష్పము అనంతరం వేద ఘోషమహాదాశీర్వచనములు ఘనంగా చేసిన పిమ్మట ఐదు గంటలకు మంగళ వాయిధ్యాలతో వేద మంత్రోచ్చారణలతో ధర్మపురి శ్రీ మఠాధిపతి శ్రీమత్ పరమహంస పరివ్రాజకాచార్య లు శ్రీ శ్రీ శ్రీ సచ్చిదానంద సరస్వతి మహా స్వామి వారిచే వైకుంఠ ద్వార దర్శనం పూజ జరిగిన అనంతరం భక్తులకు వైకుంఠ ద్వారం ద్వారా స్వామి దర్శనం తీర్థప్రసాద వితరణ చేస్తారని తెలిపారు. వైకుంఠ ద్వార దర్శనం అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులను ధర్మపురి పురవీధుల గుండా ఊరేగిస్తామని అన్నారు. ఈ సందరరేగా ఆలయాన్ని వివిధ రకాల పూలతో సుందరంగా తీర్చిదిద్ది,విద్యుత్ అలంకరణలతో అందంగా అలంకరించామని, ప్రత్యేక క్యూలైన్లు,రాజ గోపుర ములకు,అన్ని దేవాలయములకు విద్యుత్ దీపాలంకరణ,పూల దండలు అలంకరణ, వైకుంఠ ద్వారం ముస్తాబు, కలర్స్, షామియానాలు, డెకరేషన్ పరదాలు కట్టుట, ముక్కోటి వేదిక అలంకరణ,మంచి నీటి వసతి , లడ్డు, పులిహోర ప్రసాదం ల తయారీ,ఆలయాలు పూల దండలు, అరటి, కొబ్బరి మట్టలు, మామిడి తోరణాలతో అలంకరణ, ఇతర అవసర ఏర్పాట్లు నిర్వహి స్తున్నామని తెలిపారు.సాయంత్రం 7 గం లకు శేషప్ప కళావేదికపై భక్తి సంగీత విభావరి కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు.ఈ ఉత్సవమునకు గౌరవ శ్రీ శ్రీ శ్రీ సచ్చి దానంద సరస్వతి మహా స్వాముల వారితో పాటు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ,ఎంపీ గడ్డం.వంశీ క ృష?, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ విచ్చేస్తారని తెలిపారు.దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం కరీంనగర్, జగిత్యాల, మంచిర్యాల, నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులు కోరామని ఆలయ చైర్మన్ తెలిపారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆదేశాలు, సూచనల మేరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ధర్మపురి పురపాలక సంఘం తరపున ధర్మపురి గోదావరి నదీ తీరము లో పారిశుద్ధ్య ఏర్పాట్లు చేస్తున్నారని, దేవాలయం నందు సీఐ రాంనరసింహా రెడ్డి ఆధ్వర్యం లో బందోబస్తు ఏర్పాట్లను ఎస్సై లు మహేష్ నిర్వహిస్తారని, ఆలయ పరిసరాల్లో ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

# ఘనంగా భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**బజార్ హత్నూర్, డిసెంబర్ 28,:-** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం రోజు భారత జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిపారు. ముందుగా పార్టీ గద్దె వద్ద పూజలు చేసి, టెంకాయలు కొట్టారు. కాంగ్రెస్ పార్టీ జెండానుఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయఅధ్యక్షులుమల్లెపూ లనర్సయ్యఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ 1885 లో డిసెంబర్ 28 నాడు ఏర్పడి స్వతంత్ర సమరంలో ముఖ్య పాత్ర వహించినదనితెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు ఈ. శివుడు, ముకుంద్ రావ్, జి. సత్యనారాయణ స్వామి, ఎస్. గణేష్, కే. విట్టల్, బి. నర్సయ్య, కుంచం గంగాధర్, చట్ల నగేష్, జంగు బాపు, మ్యాకల కిషన్, కీర్తి వెంకటరమణ, సూర్యావంశీ పాండురంగ్, పలువురు కార్యకర్తలు



తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 29వ తేదీ నుంచే తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు

**- డిసెంబర్ 30, 31, జనవరి ఒకటో తేదీల్లో సమావేశాలు జరగవు. మళ్లీ జనవరి 2వ తేదీ నుంచి కొనసాగనున్న శాసనసభ సమావేశాలు.**

**మేడ్చల్ -** రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక చర్చలు ఈ సమావేశాల్లో ఎన్నికల రిజర్వేషన్లు, ఎన్ని కలు, అలాగే 42 శాతం బీసీ రిజర్వేషన్ల అంశంపై ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. సమావేశాల అజెండాఎన్నికల రిజర్వేషన్లపై చర్చస్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్ విధానంపై స్పష్టత తీసుకురావడమే లక్ష్యంగా చర్చలు జరగను న్నాయి. ఎన్నికలపై నిర్ణయంప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఎన్నికల నిర్వహణపై విధానపరమైన నిర్ణయం తీసుకునే సూచనలు. 42% బీసీ రిజర్వేషన్లుబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంపై అసెంబ్లీలో విస్తృత చర్చ జరగనుంది. కేంద్రంపై ఒత్తిడి ప్రణాళి క42% బీసీ రిజర్వేషన్లకు కేంద్ర ప్రభుత్వ అనుమతి/మద్దతు సాధించేందుకు రాజకీయ, పరిపాలనా స్థాయిలో ఒత్తిడి పెంచే వ్యూహాలపై ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సమాచారం. అవసరమైతే అసెంబ్లీ తీర్మానాలు, ఎంపీలతో సమన్వయం వంటి చర్యలు తీసుకునే అవకాశం. ఈ సమావేశాలు తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపుగా మారే అవకాశముండటంతో, ప్రభుత్వ నిర్ణయాలపై అన్ని వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

# కొండమీద కోడి

**రోజు రోజుకు పెరుగుతున్న చికెన్ మాంసం..గుడ్ల ధరలు**



**మేడ్చల్ -** తెలుగు రాష్ట్రాల్లో నిత్యావసరాల ధరలు భగ్గుమంటున్నాయి. వంటింట్లో కుపంటి పెట్టాలంటేనే దడుసుకునే పరిస్థితి నెలకొ ంది. ఉప్పు, పప్పులతోపాటు కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఇక ఇదే బాటలో చికెన్, గుడ్ల ధరలు కూడా ఆకాశానికి ఎగబాకుతున్నాయి. ప్రస్తుతం మార్కెట్లో కిలో చికెన్ 280 నుంచి రూ. 300 వరకు పలుకుతుంది. ఇక గుడ్డు ధర ఏకంగా రూ. 8..8:30 చేరింది. కేవలం వారములోనే కిలో చికెన్ పై 50 రూపాయలు పెరిగింది. కార్తీకమాసం ముగిసినప్పటి నుండి చికెన్ ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. ఇలా క్రమంగా వారం వారం కిలో చికెన్ పై 10 నుంచి 20 రూపాయల వరకు పెరుగుదల కనిపిస్తుంది. ప్రస్తుతం కేజీ స్కిన్ చికెన్ 260 కాగా.. స్కిన్ లెస్ చికెన్ కేజీ రూ. 280 నుండి 300 పలుకుతుంది. ఈ రోజు ఆదివారం కావడంతో మాంసం ప్రియులు అధిక ధరలు చెల్లించి చికెన్ ముక్క కొనలేక గుటకలు వేస్తున్నారు. వచ్చే నెలలో సంక్రాంతి ఉండటంతో ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు అంటున్నారు. మరోవైపు గుడ్ల ధరలు కూడా పెరగడంతో మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు సైతం అందించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఒక్కో గుడ్డుకు కేవలం రూ. 6 మాత్రమే చెల్లిస్తోంది. కానీ మార్కెట్లో హోల్‌సేల్ ధర రూ. 7.50 ఉంది. రిటైల్ ధర రూ. 10 పలుకుతోంది. ఈ క్రమంలో విద్యార్థులకు వారానికి మూడు సార్లు అందించవల్సిన గుడ్లను రెండు సార్లు మాత్రమే అందిస్తున్నారు. ప్రధానంగా రెండు కారణాలు..కాగా గత కొద్దిరోజులుగా కోడిగుడ్లు, చికెన్ ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. దీనికి ప్రధానంగా రెండు కారణాలు ఉన్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. కార్తీక మాసం ం, వరుస పండుగలు రావడంతో చికెన్‌కి ఒక్కసారిగా గిరాకీ పెరిగింది. డిమాండ్‌కు తగ్గట్లుగా పౌల్ట్రీ ఉత్పత్తి లేకపోవడంతో సరఫరా దెబ్బతిని ధరలు పెరిగినట్లు చెబుతున్నారు. మొత్తం వచ్చే పండగ నెలలోనూ చికెన్ రేట్లు కిలో రూ. 350 నుంచి రూ. 400 వరకు పలికే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

# గిన్నిస్ రికార్డులో నిజామాబాద్ కళాకారుల సందడి




**నిజామాబాద్ జిల్లా, డిసెంబర్ 28:** హైదరాబాద్ గచ్చిబౌలి వేదికగా భారత్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కళావైభవం-2 కార్యక్రమం సరికొత్త చరిత్రను సృష్టించింది. శనివారం జరిగిన ఈ బృహత్తర ప్రదర్శనలో ఏకకాలంలో 5,700 మంది కళాకారులు (విద్యార్థులు) పాల్గొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును సాధించారు. భారతీయ సంస్కృతి, కళల వైభవాన్ని చాటిచెప్పేలా సాగిన ఈ ప్రదర్శన వీక్షకులను మంత్రముగ్ధులను చేసింది. ఈ ప్రతిష్టాత్మక ప్రపంచ రికార్డు సాధనలో నిజామాబాద్ జిల్లాకు చెందిన 50 మంది కళాకారులు పాల్గొని తమ ప్రతిభను చాటారు. ప్రముఖ కళా గురువు శ్రీనివాస్ తిరుమల ఆధ్వర్యంలో శిక్షణ పొందిన ఈ విద్యార్థులు, గచ్చిబౌలి స్టేడియంలో అద్భుత ప్రదర్శన ఇచ్చి జిల్లా ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లారు. వేలాది మంది కళాకారులు క్రమశిక్షణతో, సమన్వయంతో ప్రదర్శన ఇచ్చి ఈ రికార్డును నెలకొల్పడం పట్ల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. గిన్నిస్ రికార్డులో భాగస్వాములైన నిజామాబాద్ విద్యార్థులను, వారికి వెన్నుదన్నుగా నిలిచిన గురువు శ్రీనివాస్ తిరుమలను నగరంలోని కళాకారులు, తల్లిదండ్రులు, పలు ప్రజా సంఘాల నేతలు అభినందించారు.

# అగ్రవర్ణ పార్టీలకు బై బై

**- తెలంగాణ రాజ్యాధికార పార్టీలో భారీ చేరికలు. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పార్టీ చీఫ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న**

రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ,వర్కింగ్ ప్రెసిడెంట్ సుదగాని హరిశంకర్ గౌడ్ సమక్షంలో ఆదివారం రోజు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగస్వామ్యం అయి, రేణుకలున్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బందారపు నర్సయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయన అశోక్ ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి భావన వెంకటేష్, యువజన విభాగం అధ్యక్షులు బొడ్డుపల్లి చంద్ర శేఖర్, మేడ్చల్ -మల్కాజ్ గిరి జిల్లా





**మేడ్చల్ -మల్కాజ్ జిల్లా** అధ్యక్షులు పానగట్ల చక్రపాణి గౌడ్ అధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం, కుషాయిగూడ డివిజన్ కి చెందిన వివిధ పార్టీలకు కి చెందిన నాయకులు తెలంగాణ బలోపేతం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు పార్టీ లో చేరిన నాయకులు సింగం అరుణ్, యం. భాను ప్రకాష్, ఎల్. సురేందర్, ఎ. కిరణ్, దేవేందర్, శ్రీకాంత్, మహిళ నాయకురాలు పి అనిత, సౌందర్య, శాలీని, వనజ, హరిత, మంజుల, ప్రధాన కార్యదర్శి లక్కా కుల సంజీవ్, టిఆర్పి నాయకులు మచ్చ పాండు గౌడ్, బయ్య వెంకటేశ్వర్లు యాదవ్, పాకాలనర్సింహ్మ, మురళీముదిరాజ్, తదితరులుపాల్గొన్నారు

# బీజేపీలోకి శ్రీనివాస్ క్యాంప్ యువత చేరిక

**బోధన్, నిజామాబాద్ జిల్లా, డిసెంబర్ 28**

బోధన్ పట్టణంలోని 18వ వార్డు శ్రీనివాస్ క్యాంప్‌కు చెందిన పలువురు యువకులు ఆదివారం భారతీయ జనతా పార్టీలో చేరారు. ప్రధాని నరేంద్ర మోడీ సిద్ధాంతాలు, ఎంపీ ధర్మపురి అరవింద్ నాయకత్వం పట్ల ఆకర్షితులై మేడపాటి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో వారు పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా బిజెవైఎం పట్టణ అధ్యక్షుడు ఎనుగంటి గౌతమ్ గౌడ్ మాట్లాడుతూ.. బోధన్ నియోజకవర్గంలో బీజేపీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ విజయానికి యువత వెన్నుదన్నుగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రకాష్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా పార్టీలో చేరిన యువకులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సాగర్ గౌడ్, బిల్లా విజయ్, శివ, శ్రీకాంత్, రోహిత్, శశాంక్, శ్రీధర్ గౌడ్, గణేష్, విజయ్, సుజిత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు




# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- సాలూర, ఎడపల్లి మండలాల్లో పార్టీ జెండా ఆవిష్కరణ**

**- అనారోగ్యంతో ఉన్న కార్యకర్తకు రూ.30 వేల ఆర్థిక సాయం**







**బోధన్, నిజామాబాద్ జిల్లా, డిసెంబర్ 28 :** భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం సాలూర, ఎడపల్లి మండల కేంద్రాల్లో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో పార్టీ పతాకాలను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. సాలూర మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంధర్నా రవి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ కోసం కష్టపడి పనిచేసే నిరుపేద కార్యకర్త అక్బర్ అనారోగ్యంతో బాధపడుతుండటంతో, ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం మండల నాయకులందరూ కలిసి సమీకరించిన రూ. 30 వేల నగదును అందజేశారు. కష్టకాలంలో కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా రవి పేర్కొన్నారు. ఎడపల్లి మండల కేంద్రంలో జరిగిన వేడుకల్లో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రత్నాకర్ రెడ్డి జెండాను ఆవిష్కరించారు. దేశ నిర్మాణంలో కాంగ్రెస్ పార్టీ పాత్రను కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ నాయుడు, ఉప సర్పంచ్ మచ్కూరి గంగాధర్, సరి దాస్, బుడ్డ పోశెట్టి, ఐదేళ్ల నవీన్, మైదమ్ ప్రతాపరెడ్డి తదితర నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మురిసిన బాల్యం.. విరిసిన స్నేహం

**- భీంగల్ ప్రభుత్వ పాఠశాల 1999-2000 బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం**
**- 25 ఏళ్ల తర్వాత ఒక్కటైన స్నేహాలు**




**నిజామాబాద్ జిల్లా, డిసెంబర్ 28 :** పాఠశాల గడప దాటి పాతికేళ్లు గడిచినా.. వారి మధ్య స్నేహం ఇసుమంతైనా తగ్గలేదు. బాధ్యతల వలయంలో బిజీగా ఉన్నా, బాల్య స్నేహితుల పిలుపుతో వారంతా ఒక్కచోట చేరారు. భీంగల్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల లో 1999%-%2000 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఎన్నో ఏళ్ల విరామం తర్వాత మళ్లీ కలుసుకున్న స్నేహితులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. తరగతి గదుల్లో జరిగిన అల్లరి, ఉపాధ్యాయుల బోధనలు, ఆటల మైదానంలో గడిపిన మధుర క్షణాలను గుర్తు చేసుకుంటూ పాత జ్ఞాపకాల్లో మునిగిపోయారు. మారుతున్న కాలంతో పాటు ఉద్యోగ, వ్యాపారాల్లో స్థిరపడినప్పటికీ, అందరూ ఒకే కుటుంబ సభ్యుల్లా కలిసి గడపడం అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విందు, ఆటపాటలు కార్యక్రమానికి మరింత సందడిని తెచ్చాయి. ప్రస్తుత యాంత్రిక జీవనంలో ఇలాంటి సమావేశాలు మానసిక ఉల్లాసాన్ని ఇవ్వడమే కాకుండా, మానవ సంబంధాల విలువను పెంచుతాయని పలువురు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకోవాలని, స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ ఆత్మీయ కలయిక తమ జీవితాల్లో ఒక మధుర జ్ఞాపకంగా మిగిలిపోతుందని పూర్వ విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

# గ్రామ పాలన అధికారుల జిల్లా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**నిజామాబాద్ జిల్లా, డిసెంబర్ 28:** నిజామాబాద్ జిల్లా గ్రామ పాలన అధికారుల సంఘం నూతన కార్యవర్గం ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. జిల్లా కేంద్రంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం, సంఘం బలోపేతం లక్ష్యంగా నూతన బాధ్యులను ఎన్నుకున్నారు. అధ్యక్షుడు బియ్య సాయినాథ్, ప్రధాన కార్యదర్శి గున్నం సంతోష్, కోశాధికారి ప్రశాంత్, ఉపాధ్యక్షులు సుధాకర్, రమేష్, గంగాధర్, సహాయ కార్యదర్శులు భూపాల్, అఫ్రోజ్, మోహన్, ముఖ్య సలహాదారులు లింబగిరి, నరేష్, గంగాధర్, క్రీడా కార్యదర్శి సందీప్, కార్యవర్గ సభ్యులు అసదుద్దీన్, అరుణ, నిఖిల్, రాజన్న, అమృతరావు, వినోద్, శివకుమార్ లు ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన బియ్య సాయినాథ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో పాలనను ప్రజలకు చేరువ చేయడంలో అధికారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రధాన కార్యదర్శి గున్నం సంతోష్ మాట్లాడుతూ సంఘం ఐక్యతను కాపాడుకుంటూ అందరి సహకారంతో ముందుకు సాగుతామని తెలిపారు.

# విద్యతోనే దేశ ప్రగతి సాధ్యం : సుంకు బాలచంద్ర స్వామి

**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 28:** బాలికల విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యమని, నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువును ఆయుధంగా మార్చుకోవాలని ప్రముఖులు సుంకు బాలచంద్ర స్వామి పేర్కొన్నారు. ఆదివారం ఎడపల్లి మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలో రూ. 30 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బాలచంద్ర స్వామి మాట్లాడుతూ.. చదువుతో పాటు మహిళల భద్రత కూడా కీలకమని నొక్కి చెప్పారు. మహిళలకు తమ హక్కులు, రక్షణపై అవగాహన కల్పించేందుకు 'అభయ-భవిత' పేరుతో ప్రత్యేక కార్యక్రమాలను ఆరు రాష్ట్రాల్లో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే సమాజంలో సమతుల్యత వస్తుందని, విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని ఆయన సూచించారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో నాణ్యమైన విద్య అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# హాస్టల్ గదిలో ఉరేసుకుని విద్యార్థి ఆత్మహత్య

**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 28 :** నవీపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం సాయంత్రం ఒక విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మృతుడు హాస్టల్ గదిలో ఉరేసుకుని ఉండటాన్ని గమనించిన తోటి విద్యార్థులు దిగ్భ్రాంతికి గురయ్యారు. నవీపేట్ ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. మోపాల్ మండలం బాడ్సి గ్రామానికి చెందిన మేడ్చల్ సూర్య (18) నవీపేట్ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్నాడు. శనివారం సాయంత్రం హాస్టల్ గదిలో ఎవరూ లేని సమయంలో సూర్య ఉరేసుకొని మృతి చెందాడు. తోటి విద్యార్థులు గదికి వచ్చి చూడగా సూర్య విగతజీవిగా కనిపించడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి, వివరాలు సేకరించారు. విద్యార్థి మృతికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. నిండు నూరేళ్ల భవిష్యత్తు ఉన్న విద్యార్థి ఇలా అర్ధాంతరంగా తనువు చాలించడంతో బాడ్సి గ్రామంలో, కళాశాలలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# చెట్టుకు ఉరేసుకుని గూపన్‌పల్లి వ్యక్తి ఆత్మహత్య

**నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 28 :** అనారోగ్య సమస్యలతో తీవ్ర మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి చెట్టుకు ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ విషాద ఘటన నిజామాబాద్ నగరంలోని గూపన్‌పల్లి శివారులో చోటుచేసుకుంది. నిజామాబాద్ రూరల్ ఎస్‌హెచ్ఓ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. గూపన్‌పల్లి గ్రామానికి చెందిన చింతల ఏడ్డి రాజన్న (50) గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. అనేక ప్రయత్నాలు చేసినా ఆరోగ్యం కుదుటపడకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురయ్యారు.

ఈ క్రమంలో శనివారం గ్రామ శివారులోని నిర్జన ప్రదేశానికి వెళ్లి అక్కడ ఉన్న ఒక చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుడు రాజన్న భార్య పదేళ్ల క్రితమే మరణించింది. ఆయనకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. తల్లిని కోల్పోయి తండ్రి నీడలో పెరుగుతున్న ఆ పిల్లలకు, ఇప్పుడు తండ్రి కూడా దూరమవ్వడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నిండింది. తండ్రి మరణంతో ముగ్గురు కుమార్తెలు అనాథలుగా మారడం స్థానికులను కలచివేసింది.

# బాధితుల పక్షపాతి.. హక్కుల యోధుడు గొర్రెపాటి మాధవ రావు

**- న్యాయాన్ని కాపాడింది హక్కుల సంఘాలే: నల్సార్ వీసీ శ్రీకృష్ణ దేవరావు**
**- రాజ్యాంగ విలువల రక్షణకు యువత గళమెత్తాలి**
**- మాధవరావు ప్రథమ వర్ధంతి సభలో వక్తల పిలుపు**






**నిజామాబాద్ జిల్లా, డిసెంబర్ 28 :** సమాజంలో అణిచివేత ఎక్కడ ఉంటే అక్కడ బాధితుల పక్షాన నిలబడి పోరాడటమే దినచర్యగా మార్చుకున్న అసాధారణ వ్యక్తిత్వం గొర్రెపాటి మాధవరావుదని నల్సార్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీకృష్ణ దేవరావు కొనియాడారు. ఆదివారం నిజామాబాద్ నగరంలోని ఎల్లమ్మగుట్టలో మానవ హక్కుల వేదిక మాజీ రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది గొర్రెపాటి మాధవరావు ప్రథమ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్మారకోపన్యాసం చేస్తూ.. దేశంలో పౌరహక్కుల పరిరక్షణకు మాధవరావు చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. 1972-73 కాలం నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పౌర, మానవ హక్కుల సంఘాలు నిరంతరం సాగించిన పోరాటాల వల్లే బాధితులకు న్యాయం చేకూరిందని కృష్ణ దేవరావు అన్నారు. చట్టాల ఉల్లంఘనపై గళమెత్తడం వల్లే ఆనాడు అనేక మరణశిక్షలు నిలిచిపోయాయని గుర్తు చేశారు. కన్నాభిరామ్, బాలగోపాల్ వంటి మహోన్నత వ్యక్తుల వరుసలో మాధవరావు చరిత్రలో నిలిచిపోతారన్నారు. రాజ్యాంగ ప్రవేశికలోని 85 పదాల వెనుక ఉన్న ఆశయాలను యువత అధ్యయనం చేయాలని, చట్టబద్ధ పాలన ఉంటే లాకప్ డెత్‌లు ఉండవని స్పష్టం చేశారు. ముందుగా గొర్రెపాటి మాధవ రావు చిత్ర పటానికి పూలతో నివాళ్లర్పించి, నిమిషం మౌనం పాటించారు.

**ప్రమాదంలో న్యాయవ్యవస్థ..**

తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు ఎం. రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత న్యాయవ్యవస్థ తీరుతెన్నులపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల వస్తున్న తీర్పులు బాధిత పక్షానికి కాకుండా శక్తులకు అనుకూలంగా ఉండటం ప్రమాదకరమన్నారు. రంజన్ గొగోయ్ వ్యవహారం, ఉన్నావ్ కేసు వంటి ఉదాహరణలను ప్రస్తావిస్తూ.. రాజకీయ నాయకుల జోక్యం వల్ల వ్యవస్థలు దెబ్బతింటున్నాయని విమర్శించారు. అరావళి హిల్స్ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కార్పొరేట్ మైనింగ్ ప్రయోజనాల కోసమేనని ధ్వజమెత్తారు.

**ప్రశ్నిస్తే 'అర్బన్ నక్సలైట్ల' ముద్ర..**

జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ మెమోరియల్ ట్రస్టీ ఆకుల పాపయ్య మాట్లాడుతూ.. మౌలిక సమస్యలపై ప్రశ్నించే వారిని కేంద్ర ప్రభుత్వం 'అర్బన్ నక్సలైట్లు'గా చిత్రీకరిస్తోందని మండిపడ్డారు. కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాల వల్ల ప్రజలు విదేశాలకు వలస పోతున్నారని, ప్రజలను బిచ్చగాళ్లుగా మార్చే విధానాలకు వ్యతిరేకంగా పోరాడటమే మాధవన్నకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. మానవ హక్కుల వేదిక ఉభయ రాష్ట్రాల సమన్వయ కమిటీ సభ్యులు ఎస్. జీవన్ కుమార్ అధ్యక్షత వహించిన ఈ సభలో నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మామిళ్ల సాయి రెడ్డి, ఏపీసీఎల్సీ నేత వి. సంఘం, హెచ్ఆర్ఎఫ్ నేతలు భుజంగరావు, తిరుపతయ్య, సల్ల్వల రమేష్ మరియు మాధవరావు కుటుంబ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ సమాజాన్ని కల్వకుంట్ల కుటుంబం వంచించింది : ఎంపీ అరవింద్

**నిజామాబాద్ జిల్లా, డిసెంబర్ 28 :** తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ అంతటి నమ్మకద్రోహి మరొకరు లేరని, రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని ఆయన పూర్తిగా వమ్ము చేశారని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ విమర్శించారు. ఆదివారం నగరంలోని అమృత గార్డెన్స్‌లో నిర్వహించిన సర్పంచ్ లు, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బీఆర్ఎస్ నాయకత్వంపై, రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబం అడ్డగోలుగా దోచుకుందని అర్వింద్ ఆరోపించారు. విద్య, వైద్యం, గ్రామ పరిపాలన.. ఇలా అన్ని వ్యవస్థలను కేసీఆర్ నాశనం చేశారు. కూలిపోయే డ్యామ్‌లు కట్టి, ఇప్పుడు పెద్దాయన బయటకు వచ్చి సూక్తులు చెబుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కల్వకుంట్ల కుటుంబంలోనే అంతర్గత కలహాలు ఉన్నాయని, హరీష్‌రావుపై కవిత చేసిన ఆరోపణలే అందుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. సొంత కుటుంబ సభ్యుల మధ్యే నమ్మకం లేనప్పుడు, కేటీఆర్ ప్రజలకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి తీరుపై ధ్వజం.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై కూడా అర్వింద్ మండిపడ్డారు. భారీ అవినీతికి పాల్పడిన కేసీఆర్ కుటుంబాన్ని జైలుకు పంపాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఉందన్నారు. అలా కాకుండా ప్యాకేజీలకు అమ్ముడుపోవద్దని హెచ్చరించారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో 96 మంది సర్పంచ్‌లు గెలవడం శుభపరిణామమని, ఇది పార్టీ బలానికి నిదర్శనమని పేర్కొన్నారు. అనంతరం నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధనపాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దడంలో ప్రజా ప్రతినిధులు ముందుండాలని ఆకాంక్షించారు. జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ.. రైతులు, గ్రామీణ ప్రజల సమస్యల పరిష్కారంలో సర్పంచ్‌ల పాత్ర ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు, జిల్లా నాయకులు పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన మాజీ సర్పంచ్‌లను, వార్డు సభ్యులను నేతలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకానికి 'గాంధీ' పేరు కొనసాగించాలి

**- ఎడపల్లి, సాలూరలో కాంగ్రెస్ శ్రేణుల నిరసన**





**బోధన్, నిజామాబాద్ జిల్లా, డిసెంబర్ 28 :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి జాతిపిత పేరును తొలగించాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని నిరసిస్తూ ఆదివారం ఎడపల్లి, సాలూర మండల కేంద్రాల్లో కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఎడపల్లిలో మండల కేంద్రంలోని గాంధీ పార్క్‌లో గల మహాత్మా గాంధీ విగ్రహం ఎదుట కాంగ్రెస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత పేదలకు అండగా ఉన్న ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరును తొలగించడం దుర్మార్గమన్నారు. కొత్త పేరుతో పథకాన్ని మార్చడం వల్ల భవిష్యత్తులో కూలీలకు పనులు దొరకకుండా చేసే కుట్ర దాగి ఉందని ఆరోపించారు. కేంద్రం వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ నాయుడు, ఉపసర్పంచ్ మచ్కరి గంగాధర్, కిసాన్ కేత్ మండల అధ్యక్షులు శివరాం ప్రసాద్, మైదం ప్రతాపరెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు. సాలూర మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద ఉన్న గాంధీ విగ్రహం ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంధర్నా రవి మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం దేశ చరిత్రను, చిహ్నాలను చెరిపివేసే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరే ఉండాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోక్కం లావణ్య, సోక్కం రవి, ఇల్తెపు శంకర్, అల్లె జనార్దన్, అల్లె రమేష్, ఖాజాపూర్ అశోక్, డిస్కో సాయిలు, బుద్దె లక్ష్మణ్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిషేధిత చైనా మాంజా విక్రేతల అరెస్ట్

**నిజామాబాద్ జిల్లా, డిసెంబర్ 28 :** నిజామాబాద్ నగరంలో నిషేధిత చైనా మాంజా విక్రయిస్తున్న ముఠాలపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. మూడవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రహస్యంగా చైనా మాంజా విక్రయిస్తు న్నారన్న విశ్వసనీయ సమాచారంతో పోలీసులు ఆదివారం మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో భారీగా నిషేధిత మాంజాను స్వాధీనం చేసుకుని, ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. నగరంలోని గౌతమ్‌నగర్, కెనాల్‌కట్ట ప్రాంతాల్లో కొందరు వ్యక్తులు చైనా మాంజాను విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీనిపై స్పందించిన మూడో టౌన్ పోలీసులు ప్రత్యేక బృందాలతో దాడులు చేపట్టారు. గౌతమ్‌నగర్‌కు చెందిన ప్రమోద్, మహమ్మద్ యూనుస్‌తో పాటు కెనాల్‌కట్టకు చెందిన సాయితేజ వద్ద నిషేధిత చైనా మాంజా లభ్యమైంది. పోలీసులు వారిని అరెస్ట్ చేసి, కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా మూడో టౌన్ ఎస్సై హరిబాబు మాట్లాడుతూ.. చైనా మాంజా మనుషులకే కాకుండా ఆకాశంలో ఎగిరే పక్షులకు సైతం ప్రాణసంకటంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. సింథటిక్ దారంతో తయారయ్యే ఈ మాంజా వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, అందుకే ప్రభుత్వం దీనిపై నిషేధం విధించిందని గుర్తు చేశారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా చైనా మాంజాను విక్రయించినా లేదా కొనుగోలు చేసినా చట్టపరంగా కఠిన శిక్షలు తప్పవని ఎస్సై హెచ్చరించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు గాలిపటాలు ఎగురవేసే సమయంలో వాడే దారం విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.




# గజ గజా వణికిస్తున్న చలి.. రానున్న రెండ్రోజులు నరకమే, హెచ్చరికలు జారీ



**హైదరాబాద్, డిసెంబర్ 28 :-** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చలి పులి పంజా విసురుతోంది. గత కొన్ని రోజులుగా ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి పడిపోతుండటంతో జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది.విముఖ్యంగా ఏజెన్సీ, అటవీ ప్రాంతాల్లో చలి తీవ్రత భీభత్సంగా ఉంది. కుమురం భీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్ వంటి జిల్లాల్లో ఉష్ణోగ్రతలు ఏకంగా 3 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. పట్టణ ప్రాంతాల్లో కూడా సగటున 7 నుంచి 13 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. శనివారం నాటి లెక్కల ప్రకారం మెదక్‌లో 7.9, సంగారెడ్డిలో 7.8 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదై ప్రజలను వణికించాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరికల ప్రకారం.. రానున్న రెండు రోజుల పాటు చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంది. ఆదివారం, సోమవారం రోజుల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మరో 2 నుంచి 3 డిగ్రీలు తగ్గే సూచనలు ఉన్నాయి. ఉత్తర భారతం నుండి వీస్తున్న పొడి గాలుల కారణంగా రాష్ట్రంలో శీతల గాలుల ప్రభావం ఎక్కువగా ఉంటుందని అధికారులు తెలిపారు. పొగమంచు కారణంగా తెల్లవారుజామున వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, దృశ్యమానత తగ్గడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరిస్తున్నారు. వాతావరణంలో హఠాత్తుగా వచ్చిన మార్పుల వల్ల ప్రజల రోగనిరోధక శక్తి క్షీణిస్తోంది. దీనివల్ల అంటువ్యాధులు వేగంగా వ్యాపిస్తున్నాయి. జలుబు, దగ్గు, గొంతు నొప్పి, ఆస్తమా వంటి సమస్యలు ఉన్నవారికి ఈ చలి కాలం అత్యంత కష్టతరంగా మారింది. గాలి ద్వారా వ్యాపించే వైరస్‌లు చల్లని వాతావరణంలో ఎక్కువ కాలం జీవించి ఉండటం వల్ల ఫ్లూ జ్వరాలు ప్రబలుతున్నాయి. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు ఈ వాతావరణ మార్పులకు త్వరగా గురవుతున్నారు. వారిలో శరీర ఉష్ణోగ్రత వేగంగా తగ్గిపోవడం వల్ల 'హైపోథెర్మియా' వంటి ప్రమాదాలు పొంచి ఉన్నాయి.అత్యవసరమైతే తప్ప తెల్లవారుజామున, రాత్రి 8 గంటల తర్వాత బయటకు రావద్దు. ఒకవేళ వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా ఉన్ని దుస్తులు, మఫ్లర్లు, గ్లౌజులు ధరించాలి. ఎల్లప్పుడూ వేడిగా ఉండే ఆహారం, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తీసుకోవాలి. రోగనిరోధక శక్తిని పెంచే అల్లం, వెల్లుల్లి, పసుపు వంటి పదార్థాలను ఆహారంలో చేర్చుకోవాలి. చలి వల్ల చర్మం పొడిబారి పగుళ్లు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి మాయిశ్చరైజర్లు లేదా కొబ్బరి నూనెను ఉపయోగించడం మంచిది. గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు చలిలో అధిక శ్రమ చేయకూడదు. ఎందుకంటే చలి కాలంలో రక్తనాళాలు కుంచించుకుపోయి రక్తపోటు పెరిగే అవకాశం ఉంటుంది.

# పొన్న మాల సంఘాన్ని మర్యాదపూర్వకంగా కలిసిన అల్లూరి. భూమన్న









**పొన్న 28 డిసెంబర్**

ఆదివారం పొన్నమాల సంక్షేమ సంఘాన్ని మర్యాదపూర్వకంగా కలిసిన అంబేద్కర్ సంఘాల ఐక్య పోరాట సమితి అధ్యక్షులు అల్లూరి. భూమన్న. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు మాల సంఘానికి ఎన్ని వచ్చాయి. వాటి పనుల తీరము అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంలో మాల సామాజిక వర్గం పై ఎవరైనా వివక్షత చూపుచున్న వాటి గురించి ఎస్సీ,ఎస్టీ, అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఆదిలాబాద్ జిల్లా కమిటీ మెంబర్ అయిం. శశికాంత్ మాల కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు అలాగే రాజ్యాంగం గురించి మరియు చట్టాలపై వారికి అవగాహన కల్పించడం జరిగినది. ఎస్సీ మాల కులస్తులను ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల విషయంలో ఎవరైనా ఇబ్బంది పెడితే మా దృష్టికి తీసుకురావాలని వారు తెలియజేశారు. ఈ సందర్భంలో అంబేద్కర్ సంఘం ఐక్య పోరాట సమితి జిల్లా అధ్యక్షులు అల్లూరి.భూమన్న, రిటైర్డ్ తహసిల్దార్ బత్తుల. విశ్వంభకర్, తలమడుగు మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు గుకుంటే. క్రాంతి కుమార్, కార్యదర్శి ఎల్పుల. భూమన్న. సిరికొండ మండలం మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు అత్తి. సంజీవ్,పొన్నమాల సంక్షేమ సంఘం అధ్యక్షులు అత్తి.సుధాకర్, దాసరి.ఏసు పాదం, కొప్పుల.మనోహర్, ధర్మన్న, భీమన్న, మరియు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి కాంగ్రెస్ ఇంచార్జ్ పరామర్శ

**నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 28 :** బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, నాగపూర్ గ్రామానికి చెందిన వెంకటేష్ గౌడ్ కుటుంబ సభ్యులను ఆదివారం కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పరామర్శించారు. వెంకటేష్ గౌడ్ వదిన గున్నాల లలిత ఇటీవల గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ముత్యాల సునీల్ కుమార్ నాగపూర్ గ్రామానికి చేరుకుని, మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ ధైర్యం చెప్పారు. కష్టకాలంలో కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల పొట్ట కొట్టొద్దు ఉపాధి హామీని కొనసాగించాలి



**నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 28:** కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడం అంటే పేద ప్రజల పొట్ట కొట్టడమేనని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ మండిపడ్డారు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు ఆదివారం బాల్కొండ మండల కేంద్రంలోని గాంధీ నగర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు కొంగుబంగారంలా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడం దుర్మార్గమన్నారు. కేంద్రం తీసుకువచ్చిన వీబీ-రామ్ జీ చట్టం వల్ల పేదల హక్కులు హరించుకుపోవడమే కాకుండా, రాష్ట్రాలపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలతో ఎలాంటి సంప్రదింపులు జరపకుండా ఏకపక్షంగా ఈ నిర్ణయం తీసుకోవడం కేంద్ర ప్రభుత్వ అహంకారానికి నిదర్శనమని విమర్శించారు. ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జనవరి 5 నుంచి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమ్మర్ పల్లి ఏఎంసీ చైర్మన్ పాలెపు నర్సయ్య, మండల అధ్యక్షులు సుంకేట రవి, నాగపూర్ సర్పంచ్ కంపదండి అశోక్, ఏఎంసీ డైరెక్టర్ జైడి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు సల్లూరి గణేష్ గౌడ్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# అర్ధ శతాబ్దపు స్నేహం ఆత్మీయ సమ్మేళనం

**- బోధన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల 1973-75 బ్యాచ్ స్వర్ణోత్సవ వేడుక**




**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 28**

అక్షరం నేర్పిన బడి.. భవిష్యత్తును తీర్చిదిద్దిన గుడిలో సరిగ్గా 50 ఏళ్ల తర్వాత ఆ మిత్రులంతా మళ్ళీ కలుసుకున్నారు. బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1973–75 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అత్యంత వేడుకగా జరిగింది. అరవై ఏళ్లు దాటిన వయసులో కూడా ఆనాటి విద్యార్థి దశలోని అల్లరిని, మధుర జ్ఞాపకాలను వారు నెమరువేసుకున్నారు. నాటి గురువుల మార్గనిర్దేశం తమను సమాజంలో ఉన్నత వ్యక్తులుగా ఎలా తీర్చిదిద్దిందో పరస్పరం పంచుకున్నారు. తమ వృత్తిగత, కుటుంబ స్థితిగతులను ఒకరికొకరు పరిచయం చేసుకుంటూ పాత స్నేహ బంధాలను మరింత బలపరుచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ నిఖత్ కైసర్ మాట్లాడుతూ.. దశాబ్దాల క్రితం ఈ కళాశాలలో చదువుకున్న విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో రాణిస్తూ కళాశాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావడం గర్వకారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, విజయ్ కుమార్, ఆంజనేయులు, సాయ గౌడ్, సాయిలు తదితర పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మేళనాన్ని విజయవంతం చేశారు. 50 ఏళ్ల తర్వాత జరిగిన ఈ స్వర్ణోత్సవం అందరి హృదయాల్లో ఒక స్మరణీయ జ్ఞాపకంగా నిలిచిపోయింది.

# పాకిస్తాన్‌కు భారీ షాక్ టీ20 ప్రపంచకప్ నుంచి డేంజరస్ బౌలర్ ఔట్



డిసెంబర్ 15న తన బిగ్ బాష్ లీగ్ కెరీర్‌ను ప్రారంభించిన రోజున షాహీన్ అఫ్రిదికి ఏదీ సరిగ్గా జరగలేదు. సిమండ్స్ స్టేడియంలో బ్రిస్బేన్ హీట్ వర్సెస్ మెల్బోర్న్ రెనెగేడ్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో చెత్త గణాంకాలతో తీవ్రంగా నిరాశపరిచాడు. ఈ ఎడమచేతి వాటం బౌలర్ చాలా అంచనాల మధ్య బీబీఎల్‌లోకి వచ్చాడు. అలాగే, తోటి పాకిస్తాన్ అంతర్జాతీయ ఆటగాడు మొహమ్మద్ రిజ్వాన్ కూడా రెనెగేడ్స్ తరపున తన టోర్నమెంట్‌లోకి అరంగేట్రం చేశాడు. వచ్చే ఏడాది జరగనున్న ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026కు సిద్ధమవుతున్న పాకిస్తాన్ జట్టుకు ఊహించని షాక్ తగిలింది. ఆ జట్టు ప్రధాన పేసర్, మాజీ కెప్టెన్ షాహీన్ షా అఫ్రిదీ ఆస్ట్రేలియాలో జరుగుతున్న బిగ్ బాష్ లీగ మ్యాచ్‌లో గాయపడ్డాడు. ఈ గాయం కారణంగా అతను మైదానం నుంచి కుంటుకుంటూ వెళ్లడం ఇప్పుడు పాక్ అభిమానులను, క్రికెట్ బోర్డును తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. అసలేం జరిగిందంటే?..ఆస్ట్రేలియా వేదికగా జరుగుతున్న బిగ్ బాష్ లీగ్‌లో బ్రిస్బేన్ హీట్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న షాహీన్ అఫ్రిదీ, శనివారం అడిలైడ్ స్ట్రైకర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గాయపడ్డాడు. గాయం తీవ్రత..స్ట్రైకర్స్ ఇన్నింగ్స్ 14వ ఓవర్‌లో జేమీ ఓవర్టన్ కొట్టిన బంతిని ఆపే క్రమంలో మిడ్-ఆన్ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న అఫ్రిదీ వేగంగా పరిగెత్తాడు. ఆ సమయంలో అతని కుడి మోకాలికి గాయమైంది. తీవ్రమైన నొప్పితో బాధపడుతూ మైదానంలోనే కూలబడిన అఫ్రిదీ, ఆ తర్వాత ఫిజియో సాయంతో కుంటుకుంటూ డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లాడు. అతను తన కోటా ఓవర్లను కూడా పూర్తి చేయలేకపోయాడు. ఈ ఏడాదిలో సిక్సర్ల వర్షం కురిపించిన తోపులు..ఇది కూడా చదవండి: లక్కీ ఛాన్స్ పట్టేసిన ఐపీఎల్ బుడ్డోడు.. టీమిండియా కెప్టెన్‌గా వైభవ్ సూర్యవంశీ.. తొలి మ్యాచ్ ఎప్పుడంటే?ప్రపంచకప్‌పై ప్రభావం. 2026 ఫిబ్రవరి-మార్చి నెలల్లో భారత్, శ్రీలంక వేదికలుగా టీ20 ప్రపంచకప్ జరగనుంది. టోర్నీ ప్రారంభానికి కేవలం కొన్ని వారాల సమయం మాత్రమే ఉండటంతో, అఫ్రిదీ గాయం పాకిస్తాన్ అవకాశాలపై ప్రభావం చూపవచ్చు. అఫ్రిదీ ఇప్పటికే గతంలోనూ మోకాలి గాయంతో చాలా కాలం ఆటకు దూరంగా ఉన్నాడు. మళ్లీ అదే చోట గాయం కావడం ఆ జట్టు బౌలింగ్ విభాగంపై ఆందోళన పెంచుతోంది. బీబీఎల్‌లో పేలవ ప్రదర్శన. ఈ సీజన్ బిగ్ బాష్ లీగ్‌లో అఫ్రిదీ ఫామ్ అంత ఆశాజనకంగా లేదు. మెల్బోర్న్ రెనెగేడ్స్‌తో జరిగిన మొదటి మ్యాచ్‌లో ప్రమాదకరమైన బౌలింగ్ (బీమర్లు) చేసినందుకు అంపైర్లు అతడిని బౌలింగ్ నుంచి తప్పించారు. తాజా మ్యాచ్‌లో కూడా అతను 3 ఓవర్లలో 26 పరుగులు ఇచ్చి వికెట్ తీయలేకపోయాడు. ఇటు ఫామ్ లేమి, అటు గాయంతో సతమతమవుతున్న అఫ్రిదీ త్వరగా కోలుకోవాలని పాక్ బోర్డు కోరుకుంటోంది. పాకిస్తాన్ క్రికెట్ బోర్డ్ ప్రస్తు తం అఫ్రిదీ ఆరోగ్య పరిస్థితిపై వైద్యుల నివేదిక కోసం వేచి చూస్తోంది. ఒకవేళ గాయం తీవ్రత ఎక్కువగా ఉంటే, ప్రపంచకప్ కోసం పాక్ జట్టు ప్రత్యామ్నాయ బౌలర్ల కోసం వెతకాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

# గంభీర్‌కు పదవీ గండం హెడ్‌కోచ్ తొలగింపుపై ఊహాగానాలు



ముంబై: ఏడాది వ్యవధిలోనే స్వదేశంలో రెండు టెస్టు సిరీస్‌ల్లోనూ వైట్‌వాష్‌నకు గురైన భారత జట్టు ప్రదర్శనపై బీసీసీఐ దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించిందా? అందరూ వేలెత్తి చూపిస్తున్నట్టుగానే హెడ్‌కోచ్ గౌతం గంభీర్‌పై వేటు తప్పదా? పరిమిత ఓవర్ల ఫార్మాట్‌లో రాణిస్తున్నా టెస్టుల్లో విఫలమవుతున్న అతడిని ఆ ఫార్మాట్ నుంచి తప్పించి 'మెన్ ఇన్ బ్లూ'కు ఇద్దరు కోచ్‌ల సంస్క ృతికి తెరతీయనుందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తున్నది. నిరుడు న్యూజిలాండ్, కొద్దిరోజుల క్రితమే దక్షిణాఫ్రికా..భారత్‌ను భారత్‌లో వైట్‌వాష్ చేసి సంచలనం స ృష్టించాయి. దీనికి తోడు టెస్టుల్లో కోచ్‌గా గంభీర్‌కు దారుణమైన రికార్డు ఉంది. అతడి హయాంలో భారత జట్టు 19 మ్యాచ్‌లు ఆడితే అందులో 7 మాత్రమే గెలిచి ఏకంగా పదింట్లో ఓడింది. రెండింటిని డ్రా చేసుకుంది. దక్షిణాఫ్రికాతో సిరీస్ ముగిసిన తర్వాత హెడ్‌కోచ్‌ను మార్చాలన్న డిమాండ్లు ఊపందుకున్న నేపథ్యంలో బీసీసీఐ.. సీవోఈ హెడ్ వీవీఎస్ లక్ష్మణ్‌ను సంప్రదించినట్టు తెలుస్తున్నది. అయితే అందుకు విముఖత వ్యక్తం చేసినట్టు బోర్డు వర్గాల సమాచారం.రెండు నెలల్లో తేలనున్న భవితవ్యంప్రస్తుతానికి హెడ్‌కోచ్ పదవికి వచ్చిన ముప్పేమి లేకపోయినా గంభీర్‌పై భారీ ఒత్తిడే ఉంది. టెస్టుల్లో భారత ప్రదర్శన నేపథ్యంలో వచ్చే ఏడాది భారత్‌లో జరుగబోయే ఐసీసీ టీ20 వరల్డ్ కప్ అతడికి అత్యంత కీలకం కానుంది. ఈ టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగనున్న భారత్.. టైటిల్‌ను నిలబెట్టుకుంటేనే గంభీర్ కెరీర్ సాఫీగా సాగే అవకాశముంటుందని, లేదంటే బీసీసీఐ కూడా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తుందని బోర్డు ప్రతినిధి ఒకరు తెలిపారు. ఇప్పటికే టీమ్‌ఇండియా డ్రెస్సింగ్‌రూమ్‌లో విభేదాలున్నాయని. . గంభీర్‌తో సీనియర్లకు పొసగడం లేదన్న ప్రచారమూ సాగుతున్న తరుణంలో టీ20 ప్రపంచకప్‌లో భారత్‌కు టైటిల్‌ను అందించడం గంభీర్ ముందున్న అతిపెద్ద సవాల్.

# టీమిండియా కెప్టెన్‌గా వైభవ్ సూర్యవంశీ



భారత క్రికెట్‌లో మరో సంచలనం నమోదైంది. కేవలం 14 ఏళ్ల వయస్సులోనే ఐపీఎల్‌లో అడుగుపెట్టి రికార్డు స ృష్టించిన బీహార్ కుర్రాడు వైభవ్ సూర్యవంశీ, ఇప్పుడు టీమ్ ఇండియా అండర్-19 జట్టు పగ్గాలను చేపట్టబోతున్నాడు. దక్షిణాఫ్రికాతో జరగనున్న కీలకమైన వన్డే సిరీస్ కోసం బీసీసీఐ జూనియర్ క్రికెట్ కమిటీ వైభవ్ సూర్యవంశీని కెప్టెన్‌గా ప్రకటించింది.వైభవ్ కెప్టెన్‌గా ఎందుకు?నిజానికి అండర్-19 ప్రపంచకప్ 2026 కోసం భారత జట్టుకు ఆయుష్ మ్హాత్రే కెప్టెన్‌గా, విహాన్ మల్హోత్రా వైస్ కెప్టెన్‌గా ఉన్నారు. అయితే, వీరిద్దరూ ప్రస్తుతం మణికట్టు గాయాలతో బాధపడుతున్నారు. ప్రపంచకప్ నాటికి వారు కోలుకోవాల్సి ఉండటంతో, ముందుగా జరిగే దక్షిణాఫ్రికా పర్యటనకు వీరిద్దరూ దూరం కావాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో, అదుతేమైన ఫామ్‌లో ఉన్న వైభవ్ సూర్యవంశీకి జట్టు నాయకత్వ బాధ్యతలను బీసీసీఐ అప్పగించింది. ఆరోన్ జార్జ్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. రికార్డుల వీరుడు సూర్యవంశీ: వైభవ్ సూర్యవంశీ పేరు ఇటీవల క్రికెట్ ప్రపంచంలో మారుమోగిపోతోంది. ఐపీఎల్ రికార్డ్: ఐపీఎల్ 2025 వేలంలో రాజస్థాన్ రాయల్స్ జట్టు వైభవ్‌ను రూ. 1.1 కోట్లకు కొనుగోలు చేసింది. దీనితో ఐపీఎల్ చరిత్రలో అత్యంత పిన్న వయస్సులో కాంట్రాక్ట్ దక్కించుకున్న ఆటగాడిగా అతను నిలిచాడు. బాల పురస్కారం: క్రికెట్ రంగంలో అతని ప్రతిభను గుర్తించిన భారత ప్రభుత్వం, ఇటీవల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా 'ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్'తో అతడిని గౌరవించింది. సచిన్‌తో పోలిక: చిన్న వయస్సులోనే అసాధారణ బ్యాటింగ్ నైపుణ్యం కనబరుస్తున్న వైభవ్‌ను చూసి విశ్లేషకులు అతడిని 'మరో సచిన్ టెండూల్కర్' అని అభివరి?స్తున్నారు. దక్షిణాఫ్రికా పర్యటనకు భారత జట్టు: వైభవ్ సూర్యవంశీ (కెప్టెన్), ఆరోన్ జార్జ్ (వైస్ కెప్టెన్), వేదాంత్ త్రివేది, అభిజ్ఞాన్ కుందు (కీపర్), హర్వంశ్ సింగ్ (కీపర్), ఆర్ఎస్ అంబరీష్, కనిష్క్ చౌహాన్, ఖిలాన్ పటేల్, మహమ్మద్ ఏనన్, హెనిల్ పటేల్, డి దీపేష్, కిషన్ కుమార్ సింగ్, ఉద్ధవ్ మోహన్, యువరాజ్ గోహిల్, రాహుల్ కుమార్. వచ్చే ఏడాది జనవరి 15 నుంచి ఫిబ్రవరి 6 వరకు జింబాబ్వే, నమీబియా వేదికలుగా అండర్-19 ప్రపంచకప్ జరగనుంది. ఈ మెగా టోర్నీకి ముందు దక్షిణాఫ్రికా సిరీస్ భారత కుర్రాళ్లకు మంచి సన్నద్ధతను ఇస్తుంది. ముఖ్యంగా వైభవ్ సూర్యవంశీ తన నాయకత్వ పటిమను నిరూపించుకోవడానికి ఇది ఒక గొప్ప అవకాశం.

# ఈ బ్యాంకుల్లో మీకు అకౌంట్ ఉందా అయితే 2026లో మార్పులు జరగొచ్చు





కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ప్రభుత్వ రంగ బ్యాంకుల ( బ్యాంకులు) ఇమేజ్, విధి రెండింటినీ మార్చడానికి సన్నాహాలు చేస్తోంది. ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా () సహకారంతో 2026 నాటికి దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకుల రూపురేఖలను పూర్తిగా మార్చే బ్లూప్రింట్ అభివ ృద్ధి చేస్తోందని సమాచారం. 2047 నాటికి అభివ ృద్ధి చెందిన భారతదేశం అనే లక్ష్యాన్ని సాధించడానికి, మన బ్యాంకులు దేశంలోనే కాకుండా ప్రపంచంలోని అతిపెద్ద బ్యాంకుల ముందు కూడా నిలబడాలని ప్రభుత్వం కోరుకుంటోంది. భారతదేశంలో ప్రస్తుతం 12 ప్రభుత్వ రంగ బ్యాంకులు ఉన్నాయి, కానీ ప్రపంచ పనితీరు విషయానికి వస్తే, మనం చాలా వెనుకబడి ఉన్నాం. ప్రస్తుతం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా () మాత్రమే ప్రపంచంలోని టాప్ 50 బ్యాంకులలో చోటు దక్కించుకుంది. ఆశ్చర్యకరంగా ప్రైవేట్ రంగ దిగ్గజం బ్యాంక్ కూడా ప్రపంచంలోని టాప్ 100 బ్యాంకుల జాబితాలో లేదు. ప్రభుత్వ దార్శనికత ఇప్పుడు స్పష్టంగా ఉంది. భారతదేశం భవిష్యత్తులో ఆర్థిక సూపర్ పవర్‌గా ఎదగాలంటే, ప్రధాన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు నిధులు సమకూర్చగల పెద్ద బ్యాంకులు మనకు ఉండాలి. పెద్ద బ్యాంకులు ఎక్కువ మూలధనాన్ని కలిగి ఉంటాయి, ప్రపంచ మార్కెట్ షాక్‌లను తట్టుకోగలవు. బ్యాంకుల ఏకీకరణ గురించి చర్చించడం ఇదే మొదటిసారి కాదు. ఇది సుదీర్ఘ ప్రక్రియలో తదుపరి దశ. 2019-20 మెగా విలీనాలు దేశ ప్రభుత్వ రంగ బ్యాంకులను ఎలా మార్చాయో మీకు గుర్తుండే ఉంటుంది. ఆ సమయంలో ప్రభుత్వ రంగ బ్యాంకుల సంఖ్య 27 నుండి కేవలం 12కి తగ్గింది. ఓరియంటల్ బ్యాంక్, యునైటెడ్ బ్యాంక్ పంజాబ్ నేషనల్ బ్యాంక్ (%ూచీదీ%)లో విలీనం అయ్యాయి. సిండికేట్ బ్యాంక్ కెనరా బ్యాంక్‌లో భాగమైంది, అలహాబాద్ బ్యాంక్ ఇండియన్ బ్యాంక్‌లో విలీనం అయ్యాయి. అదేవిధంగా ఆంధ్రా, కార్పొరేషన్ బ్యాంక్ యూనియన్ బ్యాంక్‌లో విలీనం అయ్యాయి. అంతకుముందు 2017లో %ూదీ×% దాని అనుబంధ బ్యాంకులను విలీనం చేసింది, దీని ఆస్తులు రూ.44 లక్షల కోట్లకు చేరుకున్నాయి. కేంద్ర ప్రభుత్వం బ్యాంకులను విలీనం చేస్తే మీ బ్యాంక్ ఐఎఫ్ఎస్సీ కోడ్ మారుతుంది. ఆ మార్పులకు సిద్ధంగా ఉండండి.

# బ్యాంక్ అకౌంట్ ఎక్కువ కాలం వాడకుంటే అందులో అమౌంట్ ఏం అవుతుంది? బ్యాంకింగ్ రూల్స్ ఏం చెబుతున్నాయంటే?




మీరు మీ బ్యాంకు ఖాతాను సంవత్సరాలుగా ఉపయోగించకపోతే, దానిలో డబ్బును బ్యాంకులు తీసుకుంటాయా? ఒక వేళ మీకు మీ పాత అకౌంట్‌లో డబ్బులు తీసుకోవాలని అనుకుంటే తీసుకోవచ్చా? చాలా కాలం వాడలేదు కనుక ఏమైనా అడ్డంకులు వస్తాయా? అనేది ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అటువంటి ఇన్‌యాక్టివ్ బ్యాంకు ఉపసంహరించుకోవడానికి సులభమైన మార్గాన్ని అందించింది. దీని ద్వారా మీరు ఎటువంటి ఇబ్బంది లేకుండా మీ డిపాజిట్లను తిరిగి పొందవచ్చు. ఆర్‌బిఐ నిబంధనల ప్రకారం.. ఒక బ్యాంకు ఖాతాలో వరుసగా రెండు సంవత్సరాలు లావాదేవీలు జరగకపోతే, ఆ ఖాతా నిద్రాణమైన (డోర్మాంట్) వర్గంలోకి వస్తుంది. ఇంతలో 10 సంవత్సరాలకు పైగా డిపాజిట్ల కోసం ఎటువంటి క్లెయిమ్ చేయని ఖాతాలలో, బ్యాంకులు నిధులను ఆర్‌బిఐ డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ (డిఇఎ) నిధికి బదిలీ చేస్తాయి. అయితే ఈ డబ్బు ఎక్కడికీ పోదు. ఖాతాదారుడు లేదా వారి చట్టపరమైన వారసులు అవసరమైన పత్రాలతో బ్యాంకుకు దరఖాస్తు చేసుకోవడం ద్వారా ఎప్పుడైనా ఈ మొత్తాన్ని పొందవచ్చు. ప్రకారం మీకు అక్కడ ఖాతా లేకపోయినా లేదా అది మీ సాధారణ శాఖ కాకపోయినా, మీ బ్యాంకు శాఖకు వెళ్లండి. ఆధార్, పాస్‌పోర్ట్, ఓటరు కార్డ్ లేదా డ్రైవింగ్ లైసెన్స్‌తో సహా మీ పత్రాలను సూచించిన ఫారమ్‌తో పాటు సమర్పించండి. మీ పత్రాలు ధ ృవీకరించబడిన తర్వాత, మీకు వడ్డీతో సహా మీ డబ్బు తిరిగి ఇవ్వబడుతుంది. డిసెంబర్ 2025 వరకు దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో క్లెయిమ్ చేయని ఆస్తి కోసం నిర్వహించబడే ప్రత్యేక శిబిరాలను మీరు సందర్శించవచ్చని తెలిపింది. పోర్టల్ ఉపయోగించి మీ పేరులో ఏవైనా క్లెయిమ్ చేయని డిపాజిట్లు ఉన్నాయా అని మీరు సులభంగా తనిఖీ చేయవచ్చు. దీని కోసం, మీ పేరు, బ్యాంక్ పేరు, నంబర్, పుట్టిన తేదీ వంటి అవసరమైన సమాచారాన్ని ఇవ్వాల్సి ఉంటుంది.

# కేవలం 3 గంటల్లోనే చెక్కు క్లియరెన్స్ నియమాన్ని వాయిదా వేసిన ఆర్బీఐ




మీరు బ్యాంకులో చెక్కును డిపాజిట్ చేయబోతున్నట్లయితే, కొన్ని గంటల్లో డబ్బు మీ ఖాతాకు చేరుతుందని ఆశిస్తున్నట్లయితే ఈ వార్త చాలా ముఖ్యమైనది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%=దీ×%) చెక్ క్లియరెన్స్‌లో ఒక పెద్ద మార్పును తాత్కాలికంగా వాయిదా వేసింది. నూతన సంవత్సరం జనవరి 3, 2026 నుండి ఆశించిన "సూపర్‌ఫాస్ట్" చెక్ క్లియరెన్స్ ఇప్పుడు నిలిపివేస్తోంది. బుధవారం బ్యాంకులు తమ ప్రక్రియలను మెరుగుపరచుకోవడానికి మరింత సమయం అవసరమని %=దీ×% స్పష్టం చేసింది. అందువల్ల ప్రస్తుతానికి పాత వ్యవస్థ కొనసాగుతుంది. కానీ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆర్బీఐ తెలిపింది. చెక్ డిపాజిట్, నిర్ధారణ సమయాల్లో కూడా కొన్ని ముఖ్యమైన మార్పులను చేసింది. ఇది ప్రతి బ్యాంక్ కస్టమర్ తెలుసుకోవాలి. రెండవ దశ 3-గంటల ప్రణాళిక ఏమిటి?ఆర్బీఐ మొత్తం చెక్కు క్లియరింగ్ ప్రక్రియను పూర్తిగా హైటెక్‌గా మార్చడానికి సన్నాహాలు చేస్తోంది. దీనిని చెక్ ట్రంకేషన్ సిస్టమ్ (%ఝూ%) అంటారు. ఫేజ్ 2 కింద ఈ నియమాన్ని అమలు చేయాలి. మీరు బ్యాంకు కౌంటర్‌లో చెక్కును డిపాజిట్ చేసిన తర్వాత బ్యాంకు దానిని పాస్ చేయడానికి లేదా విఫలం చేయడానికి (తిరస్కరించడానికి) కేవలం మూడు గంటలు మాత్రమే ఉంటుంది. మీ చెక్కును కేవలం మూడు గంటల్లోనే ప్రాసెస్ చేయగలిగితే ఎంత సులభమో ఊహించుకోండి. బ్యాంక్ మూడు గంటల్లోపు స్పందించకపోతే, చెక్కు స్వయంచాలకంగా ఆమోదించబడినట్లుగా పరిగణించవచ్చు. నిధులు సెటిల్ చేస్తుంది బ్యాంకు. అయితే బ్యాంకులు ఇంకా ఈ స్థాయి తయారీకి చేరుకోలేదు. అందుకే ఆర్బీఐ ఈ నియమాన్ని తదుపరి నోటీసు వచ్చే వరకు వాయిదా వేసింది. జియోలో అతి చౌకైన ప్లాన్‌తో 11 నెలల వ్యాలిడిటీ.. బెనిఫిట్స్ ఇవే!దశ 1 వ్యవస్థ కొనసాగుతుందిఫేజ్ 2 వాయిదా వేసినప్పటికీ పాత రోజుల్లోకి తిరిగి వచ్చామని కాదు. అక్టోబర్ 4, 2025న ప్రారంభమైన ఫేజ్ 1 వ్యవస్థ మునుపటిలాగే కొనసాగుతుంది. ఫేజ్ 1లో బ్యాంకులు చెక్కును ఫోటోగ్రాఫ్ చేసి, వారి డేటాను డిజిటల్‌గా క్లియరింగ్‌హౌస్‌కు పంపాలి. పాత బ్యాచ్ సిస్టమ్ లాగా ఎక్కువసేపు వేచి ఉండటానికి బదులుగా, బ్యాంకులు చెక్కును అందుకున్న వెంటనే ప్రాసెస్ చేస్తాయి. కొత్త సమయాలు ఎలా ఉంటాయి?ఆర్బీఐ విండోలో చేసిన మార్పులను మీరు తెలుసుకోవడం ముఖ్యం. ఇప్పటి నుండి చెక్కును సమర్పించడానికి, ధ ృవీకరించడానికి సమయాలు ఈ కింది విధంగా ఉంటాయి. చెక్కు సమర్పణ: చెక్కు సమర్పణ సమయం ఇప్పుడు ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు ఉంటుంది.

నిర్ధారణ/తిరస్కరణ: బ్యాంకులు ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 7:00 గంటల మధ్య లోపాల కోసం చెక్కును నిర్ధారించవచ్చు లేదా తిరస్కరించవచ్చు. దీని అర్థం మీరు మధ్యాహ్నం 3:00 గంటలకు చెక్కును డిపాజిట్ చేస్తే, బ్యాంకుకు నిర?యం తీసుకోవడానికి సాయంత్రం 7:00 గంటల వరకు సమయం ఉంటుంది. రెండవ దశ నిర?యం ఎందుకు వాయిదా పడింది?కొత్త వ్యవస్థకు అనుగుణంగా బ్యాంకులకు ఎక్కువ సమం అవసరమని ఆర్‌బిఐ చెబుతోంది. మూడు గంటల్లోపు చెక్కును ప్రాసెస్ చేయడం ఒక ముఖ్యమైన సవాలు. దీని కోసం బ్యాంకులు తమ సాఫ్ట్‌వేర్, సిబ్బంది పనితీరును గణనీయంగా పెంచుకోవాల్సి ఉంటుంది. ఎలాంటి ప్లాన్ లేకుండా అమలు చేస్తే సాంకేతిక సమస్యల కారణంగా కస్టమర్ చెక్కు ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల ఆర్‌బిఐ బ్యాంకులు తమ హెూంవర్క్‌ను పూర్తి చేయడానికి ఎక్కువ సమయం ఇచ్చింది.

## ప్రభాస్ ఇచ్చిన చీరతో 'ది రాజా సాబ్' ఈవెంట్‌కు హాజరైన హీరోయిన్



పాన్ ఇండియా సూపర్ స్టార్ ప్రభాస్ నటించిన లేటెస్ట్ సినిమా ది రాజా సాబ్. మారుతి తెరకెక్కించిన ఈ కామెడీ హారర్ థ్రిల్లర్ మూవీలో ప్రభాస్ సరసన ఏకంగా ముగ్గురు హీరోయిన్లు నటిస్తున్నారు. మాళవికా మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ లు ప్రభాస్ తో రొమాన్స్ చేయనున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన టీజర్స్, సాంగ్స్, ట్రైలర్ అభిమానులకు విపరీతంగా నచ్చేశాయి. ఇక అన్ని హంగులు పూర్తి చేసుకున్న ది రాజా సాబ్ సంక్రాంతి కానుకగా జనవరి 09న ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఈ నేపథ్యంలో సినిమా ప్రమోషన్లలో భాగంగా శనివారం (డిసెంబర్ 27) మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ ను గ్రాండ్ గా నిర్వహించారు. హీరో ప్రభాస్ తో సహా చిత్ర బృందమంతా ఈ వేడుకకు హాజరైంది. అలాగే ప్రభాస్ అభిమానులు కూడా భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముగ్గురు హీరోయిన్లు ప్రభాస్ గురించి మాట్లాడారు. డార్లింగ్ తో స్క్రీన్ షేర్ చేసుకోవడం పట్ల తమ అనుభవాలను షేర్ చేసుకున్నారు. ఈ క్రమంలో హీరోయిన్ రిద్ధి కుమార్ చేసిన కామెంట్స్ నెట్టింట వైరలవుతున్నాయి.' ప్రభాస్ గారి కోసం సినిమా చేయటం చాలా సంతోషంగా ఉంది. మూడు సంవత్సరాల క్రితం ఆయన నాకు కానుకగా ఇచ్చిన చీర కట్టుకొని ఈరోజు ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ కు వచ్చాను' అని రిద్ధి కుమార్ చెప్పగానే గ్రౌండ్ హోరెత్తిపోయింది. అభిమానులందరూ ప్రభాస్.. ప్రభాస్ అంటూ గట్టిగా కేకలు వేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫోటోలు నెట్టింట వైరలవుతున్నాయి.మరో హీరోయిన్ నిధి అగర్వాల్ మాట్లాడుతూ ప్రభాస్ తో సినిమా చేయటం తన అదృష్టమని తెలిపారు. ప్రభాస్ తో ఉంటే ప్రతిరోజు పండగే అంటూ నిధి పేర్కొంది. ఇక మాళవిక మోహన్ అని మాట్లాడుతూ.. తెలుగు సినిమా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టాలని తాను ఎప్పటినుంచో కోరుకుంటున్నాను అలాంటిది పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ తో నటించే అవకాశం రావడం నిజంగా తన అదృష్టమని పేర్కొంది.

## వెజిటేరియన్స్‌కు బెస్ట్ ప్రోటీన్

వెండితెరపై మెరిసే చర్మంతో, పర్ఫెక్ట్ బాడీ షేప్‌తో మిల్కీ బ్యూటీగా పేరు తెచ్చుకున్న స్టార్ హీరోయిన్ తమన్నా భాటియా ఫిట్‌నెస్ రహస్యాలు తెలుసుకోవాలని ఎవరికి ఉండదు? ముఖ్యంగా శాఖాహారం మాత్రమే తీసుకునే వారు ప్రోటీన్ కోసం ఎక్కువగా 'వే ప్రోటీన్' పౌడర్ల మీద ఆధారపడుతుంటారు. అయితే, తమన్నాను ఎంతో కాలంగా ట్రైన్ చేస్తున్న ఫిట్‌నెస్ ఎక్స్‌పర్ట్ తాజాగా ఒక షాకింగ్ విషయాన్ని వెల్లడించారు. మనం రోజూ వాడే ప్రోటీన్ పౌడర్ల కంటే సహజంగా దొరికే ఒక ఆహార పదార్థం వంద రెట్లు మేలని ఆయన రేటింగ్ ఇచ్చారు. అది తింటే కేవలం ప్రోటీన్ మాత్రమే కాదు, జీర్ణక్రియకు అవసరమైన ఇతర లాభాలు కూడా ఉంటాయని ఆయన విశ్లేషించారు. అసలు ఆ ఫిట్‌నెస్ ట్రైనర్ ఎవరు? ఆయన రేటింగ్ ఇచ్చిన ఆ సూపర్ ఫుడ్ ఏంటి? .తమన్నా భాటియాను ఫిట్‌గా ఉంచే బాధ్యత తీసుకున్న ప్రముఖ ట్రైనర్ దేవేష్? సింగ్ తాజాగా శాఖాహార ప్రోటీన్ వనరులను విశ్లేషించారు. సాధారణంగా జిమ్‌కు వెళ్లే వారు ప్రోటీన్ కోసం వే ప్రోటీన్ డబ్బాలను కొంటుంటారు. కానీ ఆయన మాత్రం గ్రీక్ యోగర్ట్ ను వే ప్రోటీన్ కంటే మెరుగైనదిగా రేట్ చేశారు. గ్రీక్ యోగర్ట్‌కు 10కి 9 పాయింట్లు ఇవ్వగా, వే ప్రోటీన్ పౌడర్‌కు కేవలం 8 పాయింట్లు మాత్రమే ఇచ్చారు. గ్రీక్ యోగర్ట్‌లో ప్రోటీన్‌తో పాటు ప్రోబయోటిక్స్ ఉండటం వల్ల ఇది పొట్ట ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, అదే సమయంలో కండరాల పెరుగుదలకు సహాయపడుతుందని ఆయన వివరించారు.కేవలం గ్రీక్ యోగర్ట్ మాత్రమే కాకుండా మరికొన్ని శాఖాహార వనరుల గురించి కూడా ఆయన ఆసక్తికరమైన రేటింగ్స్ ఇచ్చారు. మన ఇళ్లలో సాధారణంగా ఉండే పనీర్, సోయా చంక్స్ వంటి వాటిని కూడా ఆయన విశ్లేషించారు. సోయా చంక్స్ కు ఆయన 8 పాయింట్లు ఇచ్చారు. బరువు తగ్గాలనుకునే వారికి, ఎక్కువ ప్రోటీన్ తక్కువ ధరకు కావాలనుకునే వారికి సోయా ఉత్తమమని చెప్పారు. అయితే దీనివల్ల కొంతమందికి హార్మోన్ల ఇబ్బందులు వస్తాయని భావిస్తారు కాబట్టి మితంగా తీసుకోవడం మంచిదని సూచించారు. ఇక పనీర్‌కు కూడా ఆయన మంచి మార్కులే వేశారు, కానీ ఇందులో కొవ్వు శాతం కొంచెం ఎక్కువగా ఉంటుందని గుర్తు చేశారు.ఈ ఫిట్‌నెస్ నిపుణుడు ఇచ్చిన రేటింగ్స్ చూస్తే మన ఆహారపు అలవాట్లలో ఎలాంటి మార్పులు చేసుకోవాలో అర్థమవుతుంది. పప్పు ధాన్యాలకు ఆయన 6 మార్కులు ఇచ్చారు. ఇవి ఆరోగ్యకరమే అయినా, కేవలం ప్రోటీన్ కోసం వీటిపైనే ఆధారపడటం సరికాదని, వీటిలో కార్బోహైడ్రేట్లు కూడా ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. అలాగే గుడ్ల విషయానికి వస్తే, తెల్లసొనకు 9 మార్కులు ఇచ్చారు. ఇలా సహజమైన వనరుల నుంచి ప్రోటీన్ పొందడం వల్ల శరీరంపై ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని ఆయన అభిప్రాయపడ్డారు. తమన్నా భాటియా కూడా ఇలాంటి సహజమైన డైట్‌నే అనుసరిస్తూ తన ఫిట్‌నెస్‌ను కాపాడుకుంటోంది.



## 'సీనియర్ల తర్వాతే మేము' సంక్రాంతి బాక్సాఫీస్ క్లాష్‌పై ప్రభాస్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన లేటెస్ట్ సినిమా ది రాజా సాబ్. ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 9వ తేదీ విడుదల చేయనున్నారు. సినిమా ప్రమోషన్లలో భాగంగా శనివారం (డిసెంబర్ 27) హైదరాబాద్ లో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ సందరరేగా ప్రభాస్ అభిమానులను ఉత్తేజపరిచేలా మాట్లాడారు. ' ముందుగా సుమ గారు అంటే నాకు చాలా ఇష్టమని. ఆవిడ ఉంటే ఈవెంట్ చాలా హ్యాపీగా ఉంటుంది. అందరికీ జోష్ ఇస్తుంది' అని ప్రశంసలు కురిపించారు. అనంతరం సీనియర్ నటి జరీనా వాహబ్ గురించి మాట్లాడుతూ..' ఈ సినిమాలో ఈమె మా నాన్నమ్మ. తన సీన్స్ చూసి నేను కూడా నా సీన్స్ మర్చిపోయాను. ఈ సినిమా ద్వారా నేను మా నానమ్మ ఫ్యాన్ అయిపోయాను. ది రాజా సాబ్ సినిమా నానమ్మ మనవడి కథ"ఈ సినిమాకు ముందు నేను మారుతిని కలిశాను. అన్ని సీరియస్ యాక్షన్ సినిమాలు చేస్తున్నాను ఒక ఎంటర్టైన్మెంట్ సినిమా అభిమానుల కోసం ఇవ్వాలి అని అడిగాను. ఫైనల్లీ మారుతి నాకోసం ఒక హర్రర్ కామెడీ థ్రిల్లర్ తీసుకువచ్చారు. మారుతి గారి రైటింగ్ కు నేను ఫ్యాన్ అయిపోయాను. ప్రభాస్ ది రాజాసాబ్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ అట్టహాసంగా జరుగుతోంది. హైదరాబాద్ లోని కూకట్ పల్లిలోని కైతల పూర్ గ్రౌండ్ లో జరుగుతోన్న ఈ వేడుకకు చిత్ర బ ృందమంతా తరలివచ్చింది. ఇక ప్రభాస్ చాన్నాళ్ల తర్వాత జనాల ముందుకు వస్తుండటంతో అభిమానులు భారీగా హాజరయ్యారు. అందుకు తగ్గట్టుగానే ఈ ఈవెంట్లో ప్రభాస్ ఎంట్రీ అదిరిపోయింది. గుబురు గడ్డం, పిలక జుట్టుతో సరికొత్త లుక్ లో అదరగొట్టాడు డార్లింగ్. ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. కాగా మారుతి దర్శకత్వంలో రూపొందిన కామెడీ హారర్ థ్రిల్లర్ 'ది రాజాసాబ్' సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయ్యింది.. సంక్రాంతి కానుకగా ఈ సినిమాను జనవరి 9 ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో తెరకెక్కుతున్న రాజాసాబ్ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ కథానాయికలుగా నటించారు. అలాగే బాలీవుడ్ స్టార్ నటుడు సంజయ్‌దత్ కీలక పాత్రలో కనిపించనున్నారు. కాగా ప్రభాస్ తన తర్వాతి సినిమా స్పిరిట్ కోసమే ఇలా పిలక జుట్టును పెంచుకుంటున్నారని అభిమానులు అభిప్రాయపడుతున్నారు.ఈ సినిమా క్లైమాక్స్ చాలా కొత్తగా ఉంటుంది. దాదాపు 15 ఏళ్ల తర్వాత మంచి ఎంటర్టైన్మెంట్ సినిమాతో మీ ముందుకు వస్తున్నాను. ఈ సినిమాని బ్లాక్ బస్టర్ చేయాల్సిన బాధ్యత మీదే. సంక్రాంతి పండుగ సందరరేగా నా మూవీతో పాటు పెద్ద ఎత్తున సినిమాలు రిలీజవుతున్నాయి. ఆ సినిమాలన్నీ కూడా బ్లాక్ బస్టర్ అవ్వాలి. సంక్రాంతి బరిలో అయినా, ఎప్పుడైనా తర్వాతనే మేము. సంక్రాంతికి వస్తున్న అన్ని సినిమాలతో పాటు మా సినిమాని కూడా సక్సెస్ చేయండి' అని ప్రభాస్ పవర్ ఫుల్ స్పీచ్ ఇచ్చారు.

## పాన్ ఇండియా ప్రేక్షకులు ప్రభాస్ మరో కోణాన్ని చూస్తారు డైరెక్టర్ మారుతి



వచ్చే ఏడాది సంక్రాంతికి వరుసగా భారీ బడ్జెట్ చిత్రాలు విడుదల కానున్నాయి. అందులో రాజాసాబ్ ఒకటి. పాన్ ఇండియా హీరో ప్రభాస్ హీరోగా డైరెక్టర్ మారుతి దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాజెక్ట్ పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. హార్రర్ కామెడీ డ్రామాగా వస్తున్న ఈ చిత్రంలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఈ సినిమా ఇప్పుడు సంక్రాంతి కానుకగా అడియన్స్ ముందుకు రాబోతుంది. ఈ చిత్రాన్ని జనవరి 9న పాన్ ఇండియా లెవల్లో విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన టీజర్, సాంగ్స్ ఆకట్టుకోగా.. డిసెంబర్ 27న హైదరాబాద్ లో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు మేకర్స్. ఈ క్రమంలోనే డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ.. ఈ సినిమాతో ప్రభాస్ మరో కోణాన్ని చూస్తారని అన్నారు."ప్రభాస్ గారిలోని ఎంటర్టైన్మెంట్ యాంగిల్ తెలుగు ప్రేక్షకులకు బాగా తెలుసు. కానీ పాన్ ఇండియా ప్రేక్షకులు ఇప్పటివరకు ఆ కోణాన్ని చూడలేదు. థియేటర్ నుంచి బయటకు వచ్చాకా.. ప్రభాస్ గారిని చూసి ఈ సినిమాతో చాలా సంవత్సరాలు ఆయనను గుర్తుపెట్టుకుంటారు. ఆయన గెటప్ ఒక గ్రేట్ ఎపిసోడ్. ఇండియన్ స్క్రీన్ పై మునుపెన్నడు చూడని విధంగా ఉంటుంది" అని అన్నారు. హెయిర్ స్టైల్, మాట్లాడే తీరు.. ప్రతిదీ కొత్తగా ఉంటుందని అన్నారు.ప్రభాస్ ఇన్నర్ స్వాగ్ ఉంటుందని.. ఆయన నిలబడే తీరు, కుర్చీలో కూర్చునే విధానంలో కూడా ఆ స్వా కనిపిస్తుందని.. ప్రేక్షకులు కచ్చితంగా ఎంజాయ్ చేస్తారని అన్నారు మారుతి. ఈ చిత్రాన్ని జనవరి 9న విడుదల చేయనున్నారు. హారర్ కామెడీ డ్రామాకు తమన్ సంగీతం అందించగా.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించింది.

## ఒకే ఇమేజ్‌కు పరిమితం కావొద్దంటూ స్టార్ హీరోయిన్!

తెలుగు, తమిళ, కన్నడ, హిందీ పరిశ్రమల్లో తనదైన గుర్తింపు సాధించిన ఈ కథానాయిక 'కిరిక్ పార్టీ'తో మొదలైన ప్రయాణం అతి తక్కువ కాలంలోనే పాన్ ఇండియా స్టార్‌డమ్‌కు తీసుకెళ్లింది. కమర్షియల్ ఎంటర్‌టైనర్ల నుంచి కంటెంట్ ఆధారిత చిత్రాల వరకు విభిన్న కథలు ఎంచుకుంటూ ముందుకు సాగుతోంది. 2025లో వరుస హిట్లతో జోరుమీదున్న ఆమెకు ఈ ఏడాది చాలా ప్రత్యేకమని అనిపించింది.ఇక రష్మిక మందానా తన గురించి ఆసక్తికరంగా మాట్లాడింది. "ప్రతి సంవత్సరం ఇలానే ఉంటుందని చెప్పలేను. కానీ 2025 నాకు ఎంతో సంతృప్తి ఇచ్చింది. కుటుంబం, స్నేహితుల సంతోషమే నాకు నిజమైన విజయం. ప్రేక్షకుల ప్రేమే అసలైన బహుమతి" అని చెప్పింది.నటిగా ఒకే ఇమేజ్‌కు పరిమితం కాకుండా భిన్న పాత్రలు పోషించాలని కోరుకుంటున్నానని రష్మిక స్పష్టం చేసింది. "మంచి అమ్మాయి, అమాయకురాలు అనే టైప్‌కాస్టింగ్ వద్దు. నాలోని విభిన్న కోణాలు తెరపై కనిపించాలి. నిజ జీవితంలో నేను ఎలా ఉంటానో, పాత్రల మధ్య తేడా ఉండాలి. అదే నాకు బలం" అని వివరించింది. దర్శకులు, రచయితలపై పూర్తి నమ్మకంతో కథ నచ్చితే వందశాతం అంకితమవుతానని చెప్పింది."నేను ఒక ఎంటర్‌టైనర్‌ని. ప్రేక్షకులను అలరించడమే నా ప్రధాన లక్ష్యం. దర్శకులు ఊహించిన దిశలో నన్ను మలుచుకుంటాను" అంటూ రష్మిక తన ఆలోచన విధానాన్ని వెల్లడించింది. భాషలకు అతీతంగా ప్రతి పరిశ్రమను సమానంగా గౌరవిస్తానని, పూర్తి బాధ్యతతో పనిచేస్తానని పేర్కొంది.తన వ్యక్తిగత ప్రయాణంలో అనుభవాలే బలమని, చిన్ననాటి ఆందోళనలు, భయాలను అధిగమించి ముందుకు వచ్చానని రష్మిక గుర్తుచేసుకుంది. "నాలో వచ్చిన ప్రతి చిన్న మార్పు గొప్ప విజయం. అప్పుడప్పుడు నన్ను నేను మెచ్చుకుంటాను" అని చెప్పిన ఆమె వ్యాఖ్యలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.మొత్తంగా, నిరంతరం ఎదుగుతూ, కొత్త సవాళ్లు స్వీకరిస్తున్న రష్మిక మందానా ప్రయాణం యువతకు ప్రేరణగా నిలుస్తోంది. 'మైసా'తో మరింత శక్తివంతంగా కనిపించనున్న ఆమెను అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



## 11 మందితో డేటింగ్

బాలీవుడ్ బ్యూటీ సుష్మితా సేన్ క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. హిందీలో అనేక హిట్ చిత్రాల్లో నటించి తనదైన ముద్ర వేసింది. సుష్మిత తెలుగు చిత్రం రక్షకుడులో నాగార్జున సరసన నటించి దక్షిణాది సినీ ప్రేమికుల హ ృదయాలను గెలుచుకుంది. అయితే కెరీర్ మంచి ఫాంలో ఉన్నప్పుడు ఆమె పేరు నిత్యం వార్తలలో నిలిచేది. అప్పట్లో ఆమె స్టార్ హీరోలతో ప్రేమాయణం కొనసాగించిందని ప్రచారం నడిచింది. సుష్మిత లలిత్ మోడీ, సంజయ్ నారంగ్, రణదీప్ హుడా, ఇంతియాజ్ ఖత్రి, వసీం అక్రమ్ మరియు ముదస్సర్ అజీజ్ సహా 11 మందితో ప్రేమలో పడిందని అప్పట్లో జోరుగా ప్రచారం సాగింది. ఆమె ఇటీవల రోహ్మన్ షాల్ తో కలిసి కనిపించింది.'మిస్ యూనివర్స్' టైటిల్ గెలుచుకున్న నటి సుష్మితా సేన్, 'తాలి' , 'ఆర్య 3' వెబ్ సిరీస్‌లతో మరోసారి నటిగా ప్రశంసలు అందుకుంది. సుష్మిత ఇప్పటివరకు వివాహం చేసుకోలేదు. కానీ ఆమె ఇద్దరు పిల్లలకు తల్లి. 24 సంవత్సరాల వయసులో, సుష్మితా సేన్ ఒక చిన్న అమ్మాయిని దత్తత తీసుకుంది. రీనా అనే 6 నెలల పాపను దత్తత తీసుకుంది. 2001లో, సుష్మితా సేన్ అక్షయ్ కుమార్, కరీనా కపూర్ నటించిన 'అజ్ఞాబి' , 'ఇత్రాజ్' (2004) చిత్రాలకు సంతకం చేసింది. కానీ సుష్మితా సేన్ తన కుమార్తె అనారోగ్యం కారణంగా సినిమాలను విడిచిపెట్టింది. రిని తర్వాత సుష్మితా సేన్ మరో అమ్మాయిని దత్తత తీసుకుంది. 48 ఏళ్ల సుష్మితా సేన్ పెళ్లి చేసుకోకుండానే దత్తత ద్వారా ఇద్దరు పిల్లలకు తల్లి అయ్యింది.




Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com